PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజా సినీవార్తలతో వెలువడుచున్నది. | తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
3 మాసములకు	19-50	21-45
6 మాసములకు	39-00	42-90
1 సంవత్సరం	78-00	85-80

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 — Licenced to post Without prepayment — హైదరాబాదు — మంగళవారం — 15-11-83 — సంపుటం: 70 — సంచిక: 221 — పుటలు: 8 — వెల: 50 పైసలు: — ★ HYDERABAD EDITION

పెద్దపల్లిలో కాంగ్రెస్ (ఐ) విజయం: మార్టూరులో తెలుగుదేశం గెలుపు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి] హైదరాబాదు, నవంబరు 14:

రాష్ట్ర శాసనసభకు ఆదివారంనాడు జరిగిన రెండు ఉప ఎన్నికల్లో పెద్దపల్లి స్థానాన్ని ఇందిరా కాంగ్రెస్, మార్టూరు స్థానాన్ని తెలుగుదేశం గెలుచుకున్నాయి.

ప్రకాశంజిల్లా మార్టూరు ఉప ఎన్నికలో తెలుగుదేశం అభ్యర్థి డా. దగ్గుపాటి వెంకటేశ్వరరావు తమ సమీప ఇం. కాం. ప్రత్యర్థి శ్రీ ఎస్. చౌదరయ్యను 4352 ఓట్ల తేడాతో ఓడించారు. డా. రావుకు 49399 ఓట్లురాగా, శ్రీ చౌదరయ్యకు 44847 ఓట్లు వచ్చాయి.

పెద్దపల్లి ఉప ఎన్నికలో కాంగ్రెస్ [ఐ] అభ్యర్థి శ్రీ ముకుంద రెడ్డి 8254 వోట్ల తేడాతో తెలుగుదేశం అభ్యర్థి శ్రీ వేముల రమణయ్యపై విజయాన్ని సాధించారు.

శ్రీ ముకుందరెడ్డికి 28,175 ఓట్లురాగా, శ్రీ రమణయ్యకు 19,921 ఓట్లు వచ్చాయి. సి. పి. ఐ. అభ్యర్థి శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావుకు 9999 ఓట్లు పడ్డాయి.

ఈ నియోజకవర్గంలో మొత్తం 1,07,475 ఓటర్లు ఉండగా, 59 వేల ఓట్లు పోలయ్యాయి.

పెద్దపల్లిలో ఇండిపెండెంట్లు శ్రీ నంది కొండ అనంతవెంకటరెడ్డికి 1999, శ్రీ అరబాటి ఉమామహేశ్వరరావుకు 738, శ్రీ ఏలేటి రాజాప్రభాకరరెడ్డికి 836, శ్రీ గుమ్మడి రాజాలింగుకు 323 వోట్లు, శ్రీ పోడంకి వెంకటరాజుకు 602 వోట్లు, డాక్టర్ స్వామీదేవానంద్‌కు శేషలం 15 వోట్లు పడ్డాయి. అభ్యుదయ తెలుగు దేశం అభ్యర్థి శ్రీ లీకటి విఠపతిగౌడ్‌కు 602 వోట్లు వచ్చాయి.

ఇండిపెండెంట్లంతా ధరావతు కోల్పోయారు.

శ్రీ ముకుందరెడ్డి

మార్టూరు నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 1,14,930 ఉండగా, 1,00,350 ఓట్లు పోలయ్యాయి. ఈ స్థానానికి పోటీ చేసిన పదిమంది ఇండిపెండెంట్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు.

ఓట్లవివరాలు

శ్రీ యు. వెంకటేశ్వరరావు: 165 శ్రీ కె. నుద్దారావు: 2373. శ్రీ కె. రంగయ్య: 426. శ్రీ ఎస్. చౌదరయ్య (ఇం. కాం.): 44,847, శ్రీ ఎం. ఎం. జహంగీర్‌అలీ: 292, శ్రీ డి. వి. డి. నాగేశ్వరరావు: 114. శ్రీ డి. రవీంద్రబాబు: 172. శ్రీ ఎస్. విద్యాసాగర్‌బాబు, 278. శ్రీ కె. పి. అదినారాయణరావు, 106 శ్రీ పి. రంగారావు: 257, శ్రీ డి. వెంకటేశ్వరరావు (కె దే): 49,399, శ్రీ పేర్ బాబావలి: 296.

మొత్తం పోలైన ఓట్లలో 1664 ఓట్లు చెల్లలేదు.

పెద్దపల్లిలో ఉపఎన్నిక పరిణామం ప్రకటించిన తర్వాత కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు విజయోత్సాహంతో శ్రీ గీట ముకుందరెడ్డిని పెద్ద ఊరేగింపులో తీసుకెళ్లారు. ఊరేగింపు తర్వాత శాసనమండలి సభ్యుడు శ్రీ వి. జగపతిరావు మాట్లాడారు.

డా॥ వెంకటేశ్వరరావు

పెద్దపల్లిలో పోలైన వోట్లలో 32,374 పురుషులవి కాగా, 27,133 స్త్రీలవి. పోలింగ్‌ను, వోట్ల లెక్కింపును ఎన్నికల పరిశీలకులు శ్రీ పి. పి. విలియమ్స్, జిల్లా కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్, ఎస్. పి. శ్రీ బిర్విందర్‌సింగ్, రిటర్నింగ్ అధికారి శ్రీ సూర నారాయణ పరిశీలించారు.

నాలుగునెలక్రితమే గత బార్లమెంటు ఉపఎన్నికలలో పెద్దపల్లిలో 15 వేల మెజారిటీపొందిన తెలుగుదేశం తన ఎన్నికలలో ఓడిపోవడాన్నిబట్టి శ్రీ రామారావు ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినట్లు క్రమేణ తెల్లమవుతున్నదని శ్రీ వి. జగపతిరావు అన్నారు. ప్రభుత్వ విధానాల పైపలు ఇది బహిర్గతం చేసిందని అవినీతికి కులతత్వానికి వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పుఅని ఆయన చెప్పారు.

ఈ ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి, మంత్రులు అధికారాన్ని దుర్వినియోగం చేసి, డబ్బులు, సారా గుమ్మరించారనీ ఆయన ఆరోపించారు. ప్రజాబిప్రాయాన్నీ మన్నించి తెలుగుదేశం ప్రభుత్వం అధికారం నుంచి వైదొలగాలని ఆయన డిమాండు చేశారు.

పెద్దపల్లిలో కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి హర్షం ప్రకటిస్తూ, ఇది తెలుగు దేశం ప్రభుత్వానికి కనువిప్పు కాగలదనే ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్దపల్లి వోటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంపట్ల, ఇం. కాం. విధానాలపట్ల ప్రజలు తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారని ఆయన అన్నారు. శ్రీ రామారావు వాగ్దానాలు మిథ్యఅని, వాటివల్ల తమకేమీ ఒరగలేదని, పైగా అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు గుర్తించారని ఆయన చెప్పారు.

అమ్మకంపన్ను పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, ప్రజలు నిలకడమీద నిజం తెలుసుకుంటున్నారని ఆయన అన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థికస్థితి, అభివృద్ధి పనులు, శాంతి భద్రతల పరిస్థితి దెబ్బతిన్నాయని ప్రజలు గ్రహించారని మాజీముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య అన్నారు.

ప్రజలలో శ్రీ ఎన్. టి. రామారావు మోజు తగ్గిపోతున్నదనడానికి ఈ పరిణామం నిదర్శనమని రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ పి. బాబుల్‌రెడ్డి అన్నారు. జాతీయ ప్రతిపక్షాల సహకారం లేకుండా ఒంటరిగా పోటీ చేయగలననే శ్రీ రామారావు నమ్మకం పరీక్షకు నిలవలేదని, కష్టపడి కాకుండా ప్రభంజనంలో అధికారానికి కొట్టుకువచ్చినట్లు తేలిందని ఆయన అన్నారు.

రాత్రికిరాత్రే వచ్చింది అంత తొందరగానే పోతుందనే గణపాలన్ని శ్రీ రామారావు ఎంత తొందరగా నేర్చుకుంటే అంత మంచిదనీ ఆయన హితవు చెప్పారు.

పెద్దపల్లి వోటర్లకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ జి. చిన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



స్వర్గీయ జవాహర్‌లాల్ నెహ్రూకు తెలుగుదేశం, కాంగ్రెస్ [ఐ] నాయకులు జోహార్లు అర్పిస్తున్న దృశ్యం. మొదటి చిత్రంలో నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసిన పురపాలకశాఖా మంత్రి శ్రీ రామకృష్ణుడు, మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి శ్రీ వినాయక్ ప్రభృతులు రెండవ చిత్రం: నెహ్రూ విగ్రహానికి పూలదండవేస్తున్న పి. సి. సి. [ఐ] అధ్యక్షుడు డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి.

నెహ్రూ గొప్పవారే కాని...మురార్జీ

సూరత్, నవంబరు 14:

కీర్తి కాంక్ష, కుటుంబ సభ్యులపట్ల మమత అన్నది పండిట్ నెహ్రూలోని అతి పెద్ద బలహీనత అనీ, ఇవి రెండూ తప్పితే ఆయన వ్యక్తిత్వం మహోన్నతమైనదనీ మాజీ ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ అన్నారు.

గాంధీ-నెహ్రూ-పటేల్ అన్న అంశంపై నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా సూరత్ మున్సిపాలిటీవారు ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ దేశాయ్ ఇంకా యిలా అన్నారు:

"నాకు ఎంతమాత్రం యిష్టంలేకపోయినా కేంద్ర మంత్రి వర్గంలోకి నన్ను తీసుకున్నది శ్రీనెహ్రూ. అయితే అతడువాత ఆయన నాలో తనకు సహజమైన వారసుణ్ణి గమనించారు. ఆ పేంటనే కామరాజ్ పథకాన్ని అమలు జరిపి నన్ను బయటికి పంపించారు.

"అయితే శ్రీ నెహ్రూ నిజమైన ప్రజాస్వామ్యవాది. పోషలిస్టు ప్రజలందరికీ సమానావకాశాలు వుండాలన్నది ఆయన విశ్వాసం. జాతీయ ఆర్థిక వ్యవస్థ ఎలా వుండాలో నిర్ణయించి దానిని పాటించటానికి పథకం ప్రకారం మార్గం నిర్దేశించిన వ్యక్తి శ్రీ నెహ్రూ. దేశానికి ఆయన యిచ్చిన గొప్ప బహుమతి అదే."

★ మానవావయవాల విక్రయానికి దళారీలు

మానవఅవయవాల విక్రయానికి దళారీలుగా పనిచేయాలని అమెరికాలో కొన్ని ప్రైవేట్ కంపెనీలు ఆలోచిస్తున్నాయి. డబ్బుకు తమ అవయవాలను (మరణానంతరం) అమ్ముకునే వారి పేర్లను నమోదు చేసుకోవలని రెండు కంపెనీలు ఆలోచిస్తున్నాయని "సైన్సు జర్నల్" వెల్లడించింది.

మానవ అవయవాల అవసరం అమెరికాలోను, యితర దేశాలలోను పెరుగుతోంది.

అమెరికన్‌లు దానంగా యిచ్చిన అవయవాలు విదేశీరోగులకు పోతున్నాయట అందుకుగాను అరోగులు అమెరికన్ ఆస్పత్రులకు బాగానే డబ్బు చెల్లిస్తున్నారట.

అందుచేత ఇప్పుడు అమెరికాలో దానంగా లభించే మానవ అవయవాలకు అమ్ముకోకుండా చూచేందుకు లక్షియరింగ్ హౌస్‌లు" ఏర్పాటు చేయాలని" ఆలోచిస్తున్నారు.

పార్లమెంటు శీతాకాలపు సమావేశాలు: ప్రభుత్వంతో సగపట్లకు ప్రతిపక్షం సన్నాహం

న్యూఢిల్లీ, నవంబరు 14:

పార్లమెంటు శీతాకాలపు సమావేశం మంగళవారం ప్రారంభమవుతున్నది. అనేక ఇతర అంశాలతోపాటు ప్రతిపక్ష పార్టీలు అధికారంలో వున్న కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టడానికి కాంగ్రెస్ (ఐ) చేస్తున్న ప్రయత్నాలను కూడా ప్రతిపక్ష పార్టీలు ఈ సమావేశంలో ప్రస్తావించి ప్రభుత్వాన్ని నిగ్గదీయవచ్చు.

ప్రస్తుత లోక్‌సభ కాలం 1985 జనవరి వరకూ వున్నా ఈలోగానే ఎన్నికలు జరగవచ్చుననే సందేహంతో ఎన్నికలకు సిద్ధమయేందుకు వివిధ ప్రతిపక్ష పార్టీలు కూటములుగా ఏర్పడాయి. ఇందువల్ల ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో వర్షాలు వాడిగా వుండవచ్చునని భావిస్తున్నారు.

బి.జె.పి, లోకదళ్ ఒక కూటమిగా, జనతా, డి.యస్.పి, రాష్ట్రీయ కాంగ్రెస్, కాంగ్రెస్ (యస్), రిపబ్లికన్, జనతా పార్టీలు మరొక కూటమిగా అవతరించాయి. మొదటి కూటమికి శ్రీ వాజపేయి, రెండవ కూటమికి శ్రీ హెచ్. వి. బహుగుణ పార్శ్వ మెంటరీ నాయకులుగా వుంటారు.

సోమవారం నాడు 12 ప్రతిపక్ష పార్టీలు సమావేశమై, ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో తాము ఏయే అంశంపై కలసి పనిచేయవలసిందీ నిర్ణయించుకున్నాయి. ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను పడగొట్టే ప్రయత్నాలు, వనస్పతిలో గొడ్డు కొవ్వు కల్తీ, అధిక ధరలు, అస్సాం, పంజాబ్‌లో పరిస్థితి తదితర అంశాలపై ప్రతిపక్షాలు కలసికట్టుగా ప్రభుత్వాన్ని ఎదుర్కొంటాయి.

కలైడోస్కోప్

మనకేం ఫర్వాలేదు .. ఎన్నికల్లో అంతిమ విజయం మన వాగ్దానాలదే?

రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల శాంతివనం సందర్శన

న్యూఢిల్లీ, నవంబర్ 14:

శ్రీ నెహ్రూ 94వ జన్మదిన సందర్భంగా రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ ఢిల్లీ లెఫ్టి, గవర్నర్ శ్రీ జగ్‌మోహన్ వెంటరాగా నెహ్రూ సమాధిపై పూలగుచ్చాల నుంచారు, అంతకు ముందు శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ రాజీవ్‌గాంధి కేంద్రమంత్రులు వెంటరాగా శాంతివనం వద్ద పుష్పాంజలి సమర్పించారు. జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ అబ్దుల్లా, హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భజన్ లాల్ కూడా సమాధిపై పూలమాలనుంచారు.

తీన్‌మూర్తి భవన్‌లో జరిగిన ఒక సమావేశంలో నెహ్రూ జన్మదినంతోపాటు పాటించబడుతున్న బాలల దినోత్సవంపై ప్రధాని శ్రీమతి గాంధీ ఒక ప్రత్యేక స్టాంపును విడుదల చేశారు. సముద్ర వనరులపై ఒక ఎగ్జిబిషన్‌నుకూడా ఆమె ప్రారంభించారు.

ఈసందర్భంగా ప్రసంగిస్తూ ప్రధాని దాంతకు మరింత విస్తృతం సమగ్రంగా విదంగా ప్రస్తుత విద్యావ్యవస్థను మార్చవలసిన అవసరం వుందని అన్నారు.

నెహ్రూ జీవితంపై ఒక ఛాయాచిత్ర ప్రదర్శనను కూడా ప్రధాని ప్రారంభించారు.

నెహ్రూ స్టేడియంలో జరిగిన సామూహిక బృందగానాల కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు.

11 మంది రచయితలకూ, [6వ కాలం చూడుడు]

నెహ్రూ ఆశయాల అమలుకు కాంగ్రెస్‌దీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 14:

ఎన్నికలలో ఓడినా, గెలిచినా నెహ్రూ ఆశయాల అమలు కృషిని, ప్రజాసేవను కాంగ్రెస్(ఐ) విడిచి పెట్టబోదని మాజీ ముఖ్య మంత్రి శ్రీ టి. అంజయ్య అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు గాంధీ భవన్‌లో నెహ్రూ జయంతి సభలో మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమే నని, గెలిస్తే పొంగేది కాని, ఓడితే కర్తవ్య విమూఢులమయేదీ కాని కాంగ్రెస్ (ఐ) ఎరుగదని ఆయన అన్నారు. ఓడిపోయినా విడుపాహ వడకుండా, పార్టీ సిద్ధాంతాలను, ప్రజాసేవను కొనసాగించాలని ఆయన పార్టీ కార్యకర్తలను ఉద్బోధించారు.

"అధికారంలో లేనప్పుడే నిదానంగా ఆలోచించి, వివేకంతో కూడిన పనులు చేయవచ్చు. అధికారం వున్నప్పుడు అలా పనుకు తీరికదొరకదు. నేనూ మానవుణ్ణే. ముఖ్యమంత్రిగా కొన్ని తప్పులు చేసి వుండవచ్చు" అని శ్రీ అంజయ్య చెప్పారు.

అధికారంకన్నా పార్టీ సిద్ధాంతాలు ముఖ్యం. సిద్ధాంతాల అమలుకోసమే అధికారం అవసరమనిఅంటాం, కాని అధికారం సంపాదించడానికి మనం సిద్ధాంతాలను సృష్టించుకోబోమని ఆయనఅన్నారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాలవల్ల దేశ సమైక్యతదెబ్బతినవచ్చని పండిత నెహ్రూ అందోళన చెందారు. అందుకే రాష్ట్రాల పునర్విభజనను మొదట ఆయన వ్యతిరేకించారు. అయన భయపడినట్లుగానే ఇప్పుడు రాష్ట్రాలలో శివసేన అని, తెలుగుదేశం అని, కర్ణాటక దేశమని, మరేదోదేశమని ప్రాంతీయతత్వాలు పుట్టుకొస్తున్నాయి. కులతత్వమూ పెచ్చరిల్లుతున్నది. ఇది మత దురహంకారాన్ని మించిన ప్రమాదమని ఆయన హెచ్చరించారు.

దక్షిణాది రాష్ట్రాలు, ఉత్తరాది రాష్ట్రాలనే భేదభావం సృష్టించబడడం మంచిది కాదు. దక్షిణాదిరాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం పెట్టాలని ఒకప్పుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రయత్నిస్తే దాన్ని దేశసమగ్ర ప్రయోజనం దృష్ట్యా వ్యతిరేకించాం, ఆ తర్వాత కామరాజ్ ప్రయత్నిస్తే దాన్ని "సిండికేట్" అంటూ విమర్శించ వచ్చాయని అయన అన్నారు.

గతంలో అన్యాయం జరిగితే ప్రశ్నించడానికి నోరెత్తేవి వారు ఇప్పుడేదో అన్యాయం జరుగుతున్నదని "లొల్లి" పెడుతున్నారు. వరద సహాయ కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం వద్దకు 50 కోట్లు వున్నా రు. 25 కోట్లు కూడా ఖర్చు చేయలేదు." అని ఆయన విమర్శించారు.

పండిత నెహ్రూ దూరదృష్టితో నిర్మించిన ఇరిగేషన్ విద్యుత్శక్తి ప్రాజెక్టులు, పరిశ్రమలు, క్షేత్ర సాంకేతిక సంస్థల మూలంగా ఒకప్పుడు "అన్నమో రామచంద్రా అని అంగలార్చిన దేశం" ప్రపంచంలో అగ్రగామి దేశంగా ఎదగగలిగిందని ఆయన అన్నారు. నెహ్రూ విధానాలను మర్చిపోతే దేశానికి భవిష్యత్తు లేదని ఆయన అన్నారు.

పి. సి. సి. అధ్యక్షుడు డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ, పండిత నెహ్రూ సాధించిన ప్రజాస్వామ్యం, సామ్యవాదం, సెక్యులరిజం సిద్ధాంతాలు చీలుకలయిక ఆచరణలో విజయవంతమయిందని అన్నారు. అధికారంలో లేనప్పుడే పార్టీ కార్యకర్తలు ఇలాంటి ఉత్సాహంతో నిస్వార్థ ప్రజాసేవలో నిమగ్నం కావాలని ఆయన కోరారు.

పి. సి. సి. సంయుక్త కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు, నగర కాంగ్రెస్(ఐ) కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. కాంరావు, కాంగ్రెస్ మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి ఎం. లక్ష్మీదేవి, శ్రీ ఉప్పులూరి మల్లికార్జునశర్మ ప్రభృతులు ప్రసంగించారు. పి. సి. సి. హరిజన గిరిజన విభాగం అధ్యక్షుడు శ్రీ వి. ఎం. రాజ్ అధ్యక్షత వహించారు.

లోకాయుక్తగా ఆవుల సాంబశివరావు నియామకంపై హైకోర్టులో రిట్

(లీగల్ కరస్పాండెంట్)

హైదరాబాదు, నవంబరు 14:

లోకాయుక్త, ఉపలోకాయుక్త చట్టం క్రింద లోకాయుక్తగా శ్రీ ఆవుల సాంబశివరావును నియమించడాన్ని సవాల్ చేసే ఒకరిట్ దరఖాస్తు సోమవారంనాడు హైకోర్టులో దాఖలైంది.

అభ్యుదయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కె. కోదండరాం ఈ అర్జీ దాఖలు చేశారు.

లోకాయుక్తగా నియామకానికిముందు శ్రీ ఆవుల సాంబశివరావు ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌గా పనిచేసినందువల్ల ఆయన ఈ పదవికి పనికిరారని ఈ అర్జీలో వాదించారు.

లోకాయుక్త, ఉపలోకాయుక్త చట్టంలో వైస్ ఛాన్సెలర్ ప్రభుత్వోద్యోగేనని వున్నదని, అంటేగాక వైస్ ఛాన్సెలర్‌పై వచ్చిన ఆరోపణలు అవి చేయబడిన నాటినుంచి ఆరేళ్ళలోపు కాలానికి సంబంధించినవి అయిన పక్షంలో వాటి గురించి లోకాయుక్త విచారణ కూడా చేయవచ్చునని చట్టంలో వున్నదని, ఈ కారణాలవల్ల లోకాయుక్త నియామకానికి ఆరేళ్ళకుందు కాలంలో వైస్ ఛాన్సలర్‌గా పని చేసిన వ్యక్తి ఈ పదవికి పనికి రాదని అర్జీదారు వాదించారు.

నేడే ప్రమాణ స్వీకారం

లోకాయుక్తగా నియమితులైన శ్రీ ఆవుల సాంబశివరావు సోమవారం సాయంత్రం రాష్ట్ర గవర్నర్ శ్రీ రామ్‌లాల్‌ను కలుసుకున్నారు.

శ్రీ సాంబశివరావు మంగళవారం ఉదయం పది గంటలకు రాజభవన్‌లో పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారు.

విడాకుల చట్టంపై హైకోర్టులో రిట్

విడాకుల చట్టంలోని 10వ సెక్షన్ వివక్షణతో కూడినది కాబట్టి అది చెల్లదని ప్రకటించవలసిందిగా కోరుతూ దాఖలు చేయబడిన ఒక రిట్ పిటీషన్‌ను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సీతారామారెడ్డి దాఖలు చేసుకున్నారు.

దారత విడాకుల చట్టంలో భారతీయ క్రైస్తవుల వివాహ ధర్మాలు నిర్వచించబడినాయి. ఇందులోని 10 వ సెక్షన్ క్రింద విడాకులు మంజూరు చేయటానికి అందుకు దరఖాస్తు చేసిన భార్య, లేక భర్త రెండవ వ్యక్తి వ్యభిచరిస్తున్నట్లు నిరూపణ చేయవలసి వుంది.

హిందూ లేక మహమ్మదీయ వివాహ చట్టాలక్రింద విడాకులు పొందడానికి ఇలా వ్యభిచారాన్ని నిరూపణ చేయవలసిన అవసరంలేదనీ, క్రైస్తవుల విషయంలో మాత్రం యిలాంటి నిరూపణ అవసరమనటం వివక్షణ క్రిందికే రాగలదనీ హైదరాబాద్ యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్‌వారు తమ రిట్ పిటిషన్‌లో పేర్కొన్నారు.

బాలల దినోత్సవ సందర్భంగా లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన విన్యాసాలలో పందన స్వీకారం చేస్తున్న విద్యామంత్రి శ్రీ ఆనందగజపతిరాజు.

కలలపంట : గోపతి



Andhra Pradesh State Electricity Board

టెండరు నోటీసు నం. CEGT/60/83 నకు

సవరణ

కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ "ఏ" మొక్క కోర్ నిర్మాణము అవసరమైన దమర్ హెచికాల్ పిపియస్ సరఫరాకు గల టెండరు నోటీసు నెం. CEGT 160/83నకు సంబంధించిన టెండర్లు అందుకోవుట ఆఖరు తేదీని 23-11-1983 నాడు మ. 3 గం.ల వరకు పొడిగించబడింది. టెండర్లు 24-11-1983 నాడు మ. 3 గం.లకు తెరవబడును. షార్ట్ టెండరు నోటీసు CEGT/160/83 నందు గల ఇతర నియమ నిబంధనలన్నీ యథాతథంగా వుండును.

సూపరింటెండింగు ఇంజనీర్,
గ్రిడ్ (ఆపరేషన్)

DIPR No. 588/C3/Advt.I/83

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి)
ఎస్, హెచ్, సర్కిల్, హైదరాబాద్.

లిమిటెడ్ టెండర్ నోటీసు నం. 4/83-84 తేది : 22-11-83 నకు

సవరణ నెం. 3

లిమిటెడ్ టెండరు నోటీసు నం. 4 ఆర్ 83-84 ను పాక్షికంగా సవరించు నిమిత్తము ఈ క్రింది సవరణ జారీ చేయడమైనది.

దరఖాస్తులు అందుకోవుట ఆఖరు తేది - 17-11-1983.
టెండరు పెద్దూలు అమ్మకం - 23-11-83 మరియు 24-11-83.
టెండర్లు అందుకోవుట తేది - 28-11-83.

లిమిటెడ్ టెండర్ నోటీసులోని ఇతర నియమ నిబంధనలు మార్పు లేక యథాతథంగా వుండును.

సూపరింటెండింగు ఇంజనీర్ [ఆర్ అండ్ బి].

DIPR No.2001/Advt.I/C2/83 ఎస్, హెచ్, సర్కిల్, హైదరాబాద్,

కావలెను

కర్నూలు లేక నెల్లూరు బోర్డింగు హౌస్ కు వి. రు 1తే. నుండి 600 రా., వి. వ్యాడి. లేక రెండు గ్రాడ్యుయేట్ బోర్డులు కావలెను రు. 450 రా. లువ్వబడును. బాక్సు నెం. 77 ఆంధ్రపత్రిక — విజయవాడ—3.

వేలం ప్రకటన

మద్రాసు —51, కోయంబేడు మార్కెట్ నందలి పాలమార్కెట్ స్థిలు 6 బి (31 తూర్పు రహదారులు) స్థిలు 11 (28 తూర్పు రహదారులు) మరియు పిల్లాగార్ (గడ్డి) కొనుగోలుకు ఒక సంవత్సరం కాలపరిమితికు వేలమును నిర్వహించు ఇంజనీర్ I, 807, అన్నాసాలై, మద్రాసు —2 నందు 22-11-83 న 10.30 గంటలకు నిర్వహింపబడును.

MURRAYS, Madras-600001

అప్పులు

తనఖాలు / జాకట్టులు/పూచీకత్తులతోనూ లేకుండగనే వివిధ వర్గముల క్రింద అప్పులు ఇవ్వబడును. ఇతర వివరములకు స్వంత అడ్రసు గల స్టాంప్డ్ కవరును జతపరచి ఇంగ్లీషులో వ్రాయండి.

Satna Syndicate Banker
Satna-485001 (M. P.)

ఆంధ్ర నేస్తం
జాతీయ పత్రిక చదవండి

జనగామ తాలూకాలో రు. $5\frac{1}{2}$ కోట్లు నష్టం

జనగామ, నవంబర్ 14:

ఇటీవల సంభవించిన అతివృష్టివలన జనగామ తాలూకాలో గృహాలు కూలడం, పంట పొలాలలోని పంట ధ్వంసం కావడం మున్నగు నష్టాలవలన అయిదు కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని జనగామ తహసిల్దార్ శ్రీ కె. శ్రీనివాసరావు తెలిపారు.

తాలూకాలోని 55 గ్రామాలలో నష్టం ఇలా ఉంటే కేవలం కందనపల్లిలో 97వేల రూపాయలు, గబ్బెట గ్రామంలో 18 వేల రూపాయల నష్టం వాటిల్లిందని, కోటి రూపాయల నష్టం ఈ రెండు గ్రామాలలోనే వాటిల్లిందని ఆయన వివరించారు.

అద్దెకున్న వరద బాధితుల రోదన అరణ్యరోదనే

జనగామ తాలూకా కందనపల్లి గ్రామంలో ఇళ్ళలో అద్దెకుండి ఇటీవల వరద ముంపుకు గురి అయి సర్వస్వం కోల్పోయిన వారిపట్ల అధికారులు, ఇతర సేవా సంస్థలు అవలంబిస్తున్న వైఖరి వలన వారు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.

ఇళ్ళు కూలి సర్వస్వం కోల్పోయినా వారికి సహాయం అందడంలేదని అనేకమంది వాపోయారు.

ప్రభుత్వ అధికారులు, సేవాసంస్థలు తాము అందిచ్చే తోడ్పాటును గృహాలయజమానులకే ఇస్తున్నారని, తాము కూలీలు నిలబడినా తమకు ఏమీ ఇవ్వడము లేదని, వరద వీభత్సం వంద వించిన తరుణంలో ఎక్కడెక్కడో ఉన్న ఇళ్ళ యజమానులు ఇప్పుడువచ్చి అన్ని సహాయాలను వారే పొందుతుండడం వలన తమకు ఇబ్బంది, నగదు వంటి కనీస సహాయం కూడ అందడంలేదని, ఇళ్ళు కూలి సర్వస్వం కోల్పోయిన తమ దుస్థితి గురించి ఎవరికి చెప్పినా అది అరణ్యరోదనే అవుతున్నదని వారు విమర్శిస్తున్నారు.

వరద బాధితులకై నిర్మించే గృహాలలో ఇంతవరకు ఇల్లు లేకుండా ఉన్న తమలాంటి వారికి ప్రాధాన్యత నివ్వాలని వారు కోరుతున్నారు.

చేర్యాలలో కల్తీనూనె బెడద

వరంగల్ జిల్లాలోని చేర్యాలలో వ్యాపారస్తులు వంట నూనెలలో కల్తీ చేస్తుండడం వలన ప్రజలు ఇబ్బందికి గురి అవుతున్నారు.

వంట నూనెలలోనే కాకుండా వనిక రాని మొబైల్ అయిలులో కిరసనాయిలు కలిపి అ మిశ్రమాన్ని డీజిల్ అయిలుగా జారీఅకు, ఇతర వాహనాలకు విక్రయిస్తున్నారని, దాని వలన వాహనాలు తరచు మరమ్మతులకు గురి అవుతున్నాయని తెలిసింది.

నూనెలను కల్తీ చేస్తున్న వారిపై తగిన చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మున్సిపల్ సిబ్బంది ఆందోళన

జనగామ పురపాలక సంఘంలో మూడు సంవత్సరాల క్రితం యు.డి.సి.గా పనిచేస్తూ వరంగల్ బదిలీ అయిన వ్యక్తి తిరిగి జనగామకు బదిలీ కావడం. ఆయనను చేర్చుకోవలసిందిగా మున్సిపల్ పరిపాలనా శాఖ సంచాలకుని కార్యాలయం వారు పత్రికి లేఖరంతో ప్రస్తుతం పురపాలక సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

ఈ యనను జనగామ పురపాలక సంఘంలో చేర్చుకోవడం వలన ఈయన బదిలీ అయినప్పుడు ఈయన స్థానాన్ని భర్తీ చేయడం ద్వారా ప్రమోషన్ పొందిన ముగ్గురు ఉద్యోగులు పూర్వ స్థానానికి చేరుకోగా కొత్తగా ఉద్యోగం పొందిన ఒక క్లోరోపెల్ ఆంబెండరు ఉద్యోగంకోల్పోవలసి వస్తుంది.

ఈయనను తిరిగి జనగామలో చేర్చుకోవడానికి వ తిరేకిస్తూ కౌన్సిల్ ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించి మున్సిపల్ డైరెక్టరుకు పంపారు.

జనగామ మండి బదిలీ అయిన తరువాత వరంగల్ పురపాలక సంఘంలో పని చేస్తుండగా ఈయనకు కొత్తగూడెం బదిలీ అయిందని, తనకు వరంగల్‌లో 3 సంవత్సరాలు పూర్తి కాకుండా బదిలీ చేయడం నిబంధనలకు వ తిరేకం అని, తనను బదిలీ రద్దుచేస్తే జనగామకే చెయా అని ఆయన అప్పట్లో కోర్టుకు పోతే దాని మీద ఆయనను జనగామకే బదిలీ చేయాలన్న కోర్టు ఆదేశంపై అదికారులు ఆయనను జనగామకు బదిలీ చేశారని తెలిసింది. ఈయనను జనగామ పురపాలక సంఘంలో తిరిగి చేర్చుకొనరాదని కౌన్సిలర్లంతా కృతనిశ్చయంతో ఉన్నారు.

అయితే విధిలేక గెలుపు పురపాలక సంఘం డైరెక్టరును వదిస్తుందా, కౌన్సిలర్లను వదిస్తుందా అన్నది ప్రజలలో వర్చనియాశం అయింది. (కం)

జనగామ పురపాలక సంఘం ఉద్యోగుల కార్యవర్గం

జనగామ పురపాలక సంఘం ఉద్యోగుల సంఘానికి అధ్యక్షులుగా శ్రీ వి. వెంకటేశం, కార్యదర్శిగా శ్రీ ఆర్. సోమయ్య, కార్యవర్గ సభ్యులుగా శ్రీ వి. హెచ్. ముకుందరెడ్డి, శ్రీ ఎ. సిద్దయ్య, శ్రీ జి. సత్తయ్య, శ్రీ యు. రామయ్య, శ్రీ పి. మల్లయ్య ఎన్నికైనారు. (కం)

హరిబాబు, మాగంటి మధ్య వాగ్యుద్ధం

పంగాలు, నవంబరు 14: మీకు నీతి లేదు, దేశభక్తిలేదు, ఆ నీవంగతి నాకూ తెలుసు, నీవంగతి నాకూ తెలుసు అంటూ రాష్ట్రమంత్రుల శాఖామంత్రి శ్రీ బెజవాడ పార్థసారథి తోగయ్య, పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమాగంటి వీరభద్రరావు పరస్పరం వాగ్యుద్ధానికి తలపడ్డారు. నిన్న ఉదయం ఇక్కడ జిల్లా పరిషత్ కార్యక్రమం కిమిటీ సమావేశంలో ఈ వాయిదాలు ఇద్దరూ అక్రమ్యంగా అసభ్యాలు వాడుకోవటంతో తల పడడంతో సభికులందరూ అవాక్కయినారు.

మంత్రి శ్రీ హరిబాబు ఎమ్. ఎల్. ఎలా సూచించిన పనులకు మాత్రమే ఎంపిక్కుత్తులు తెలియజేయని గిజారాత్రి జిల్లా పరిషత్ స్కూల్ హౌస్‌లో వంతాయతీలాన్ని సూపరింటెండెంటు ఇంజనీరుకు ఆదేశించినట్లు తెలిసింది నిజానికి ఆ పనులు నిర్వహించిన పలు సంస్థ సమితుల అధ్యక్షులుగా వారుమొదట ఇచ్చిన సిఫారిస్సులు పనుల జాబితాను రద్దు చేయటం న్యాయమా అని పశ్చిమ ప్రశ్నిస్తున్నారని చైర్మన్ శ్రీ తోట అనడంతో ఈ వివాదం ప్రారంభమైంది.

పరిషత్, సమితులకు సంబంధించిన అభివృద్ధి పనులు ఎంతకాలం మరమ్మత్తులు పనులను ఎమ్. ఎల్. ఎ. లతో సంప్రదించి చేయమని మాత్రమే మాత్రమే మంత్రులు ఇంజనీర్లకు చెప్పారని మంత్రి అనడంతో చైర్మన్ ఉగ్రులై సమితుల అధ్యక్షులతో సంప్రదించ కుండా ఈ పనులు ఎలాజేస్తారు అని నిలదీశారు. అప్పుడు మంత్రి మేము మీ సమితి అధ్యక్షులు కలిసి మా నియోజకవర్గాలకు పంపించిన పనులను గురించి మాత్రమే మాట్లాడుతున్నారు అని చెప్పారు. అప్పుడు చైర్మన్ మీ పనులు ఈ పనులు అని ఎవరు చెప్పారు అని ప్రశ్నించారు. ఈ పనులు గురించి మాత్రమే మాట్లాడుతుంటే ఇంజనీర్లు ఇతర పనుల గురించి తాము చెప్పలేదని అనడంతో చైర్మన్ ఏ పనా ఇవ్వడం అడగడం లేదు అని నిమరుగా అనడం నీకు సమాధానం ఎలా చెప్పాలో నాకు తెలుసు అని మంత్రి బదులు చెప్పడంతో ఇద్దరి మధ్య కొంతసేపు వాగ్యుద్ధం జరిగింది.

అయితే సభలోని ఎక్కువ మంది ఇందిరా కాంగ్రెసుకు చెందిన సమితుల అధ్యక్షులు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్. ఎల్. ఎలు చైర్మన్ వాదాన్ని బలపరచటమే కాక బలపరిచారు.

ఈ తతంగం జరిగి సుమారు పదిహేను నిమిషాల తరువాత ఇంకా ఇద్దరు ఇంజనీర్లు ఎమ్. ఎల్. ఎ. శ్రీ తుమ్మలపల్లి కల్యాణరావు తులసి లకు పద్ధతి చెప్పడం తో అసమ్మతిగా వచ్చినవి ఈ పనులే గాని వాటి అంచనాలు కాదు అని తెలిపారు.

అంతకుముందు కలువపురు ఎమ్. ఎల్. ఎ. శ్రీ వంతాయతీ సమితుల అధ్యక్షులు తాము ఇచ్చిన జాబితాలో పనులు ఇలాచేరక తొలగించి వేయడం పట్ల ఆగ్రహం వెలిబుచ్చి మంత్రులకు అధికారులకు అభ్యంతరాలు తెలిపారు.

వంతాయతీ రాజ్ సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ కొండలరావు ఇంతకు ముందు పనిచేసిన జిల్లాలో చెల్లుబాటు అయ్యే లోక్ సమస్యలకు 20 శాతం రూపాయలు కాలాని ప్రతిపాదనలు పంపగా రాష్ట్ర ప్రభుత్వం 1.60 శాతం మాత్రమే ఇచ్చింది. ఎక్కువ పనులు చేపట్టవలసివచ్చిన పనుల మాత్రమే తీసుకొని మరమ్మత్తులు పనులు చేయాలనుకుంటే ప్రభుత్వం మంత్రి ఆదేశించడంతో ఎక్జిక్యూటివ్ ఇంజనీర్లు పూర్తిచేసిన పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెసు (ఎ) పార్టీ పెంటులు సభ్యులు కూడా ఎందుకు సహకరించాలని శ్రీ పనుల వెంకటయ్య ప్రశ్నించారు.

రాష్ట్ర ప్రభుత్వము తమపై రెండు నిమిషాలలో నియమించి తాము కాంగ్రెసు (ఎ) పార్టీ పెంటు సభ్యుణ్ణని తెలుసుకొని పెంటుపై కక్ష్య పెంచుకుందని ఇది రాష్ట్ర ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనం అని శ్రీ వెంకటయ్య విమర్శించారు. ఈ దోపిడి గతంలో ఏ ప్రభుత్వాలూ ఇంత దిగజారుడు పద్ధతిని అవలంబించలేదని శ్రీ వెంకటయ్య విమర్శించారు.

తుపాను బీభత్సం వల్ల వేలాది చేపల కార్మికులు జీవనోపాధి కోల్పోయి వ్యవసాయ పన్నులకి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వము ఇంతవరకు తెలియజేయలేదని ఈ విషయం తాను రెండు రోజుల క్రితం ఢిల్లీలో చేసిన పత్రికల కేంద్ర ప్రభుత్వ డిప్లమెంట్ కమిషనర్‌తో చర్చించినట్లు మంత్రి శ్రీ పనుల వెంకటయ్య అన్నారు. (కం)

గుంటూరు చౌకడిపోలలో అవకతవకలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 14: చౌక ధర దుకాణాల ద్వారా నిత్యావసర వస్తువులను పరపరా చేయడంలో పలు అవకతవకలు జరుగుతున్నట్లు, ప్రజలకు అనేక ఇబ్బందులు కల్గిస్తున్నట్లు, ఒక పరిశీలనలో తెలుస్తున్నది. చౌక ధర దుకాణాలపై రెవిన్యూ అధికారులు పర్యవేక్షణ లోపించటంతో రూపొందిందని, పలు పనిచేస్తున్న తీరు తెన్నులపై అధికారులు పరిశీలించి మార్పులు తీసుకురావలసిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

గుంటూరు పట్టణంలో చౌక ధర దుకాణాల తీరుతెన్నులపై ఇటీవల పురపాలక సంఘ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు విమర్శలు పరంపరగా కురిపించారు. ఒకదాన్నొకటి ఉండుల పినవి పరిక్కడో ఉంటూ, ప్రజలకు సూదరమవుతున్నప్పుడుంటాలేకం తెలుస్తున్నవి. ప్రభుత్వ నిర్ణయించిన ధరల కన్నా ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు గూడా తెలుస్తున్నది.

చౌకధర దుకాణాలు తెరవి ఉండులసిన నిర్ణీత సమయాలను ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, వీసమయంలో తెరవిఉంటాయా చెప్పడం కష్టమవుతున్నది. బియ్యం,సామాలిస్ ఆయిల్, కిరోసిన్ చౌక ధర దుకాణాలు మంచి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయవలసి ఉండగా, ఇవి పనిచేస్తున్న తీరు తెన్నులపై అధికారులు పరిశీలించి మార్పులు తీసుకురావలసిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

ఇవి పనిచేస్తున్న తీరు తెన్నులపై అధికారులు పరిశీలించి మార్పులు తీసుకురావలసిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

ఇవి పనిచేస్తున్న తీరు తెన్నులపై అధికారులు పరిశీలించి మార్పులు తీసుకురావలసిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

త్వరలో మరో 8 చోట్ల చమురుబావుల త్రవ్వకం

రాజమండ్రి, నవంబరు 14: కృష్ణా గోదావరి బేసిన్‌లోని సముద్రగర్భంలో చమురు నిక్షేపాలున్నట్లు కొలత జరుగుతున్నదని, ఇప్పటికే ఆ ప్రదేశాలలో డ్రిల్లింగ్ పనులకు నిధులు కేటాయించినట్లు ఇక్కడ తెలిసింది.

ప్రస్తుతం సముద్ర గర్భంలో మూడు బోడాలు డ్రిల్లింగుపనులు జరుపుతున్నాయి. వీటిలో రెండు విదేశీ నౌకలు. వీటికి కాకినాడ పోర్టు సౌకర్యాలు మొదలగు ఇతర సదుపాయములు ఇంతవరకు ఏర్పాటు చేయవలసి ఉన్నది. డ్రిల్లింగ్ ప్రదేశానికిసమీపంలో కాకినాడ, బందరు రేవులలో తగు సౌకర్యాలు లేని కారణంగా వచ్చే డిసెంబరు నుంచి విశాఖ రేవును కేంద్రస్థానంగాచేసు కోవాలని ఓ.ఎన్.జి.సి. నిర్ణయించినట్లు తెలిసింది.

ప్రస్తుతం సముద్ర గర్భంలో డ్రిల్లింగ్ కార్యక్రమాలు మమ్మరంగా జరుగుతున్నాయని, ఇందులకు సూచి నిక్షేపాల గురించి ఎటువంటి సమాచారం తెలియలేదని ఓ.ఎన్.జి.సి. వర్గాలు పేర్కొన్నాయి.

అనుకూలమైన సమయంలో కూడా సరుగు అనగా ఇంతకు ఇక్కడ త్వరలోనే 4వేల మీటర్లలోతుకి 2440 మీటర్లలోతు త్రవ్వకం జరిగినట్లు అదే విధంగా బావులు సమీపంలో తీరంపల్లి గ్రామం వద్ద 3000 లోతుకు 951 మీటర్లలోతుకి త్రవ్వకం జరిగినట్లు తెలిసింది.

త్వరలో కృష్ణా, గోదావరి బేసిన్‌లో మరి తొలుత ఎనిమిది ప్రదేశాలలో బావులను త్రవ్వకం త్వరలోచేయబోతున్నట్లు అధికారవర్గాలు తెలియ జేశాయి. కృష్ణా జిల్లాలోని కైకలూరు వద్ద వచ్చే ఫిబ్రవరి నుంచి త్రవ్వకం ప్రారంభించబోతున్నట్లు అధికార వర్గాలు భోగట్టా.

తిరగబోయిన పర్లవద గితంలకీసహజ వాయువు పెల్లుబికగా మంటలు చేయబడిన బావిలోని చమురు నిక్షేపాలు అంచనా చేయుటం నిపుణులు వచ్చి పరిశీలించిన తరువాతమాత్రమే తెలియగలదని, దీనికి విదేశీ సాంకేతిక సహాయం అవసరం కాగలదని అధికారులు భావిస్తున్నారు. (కం)

టీవీలో ఈరోజు

ఉదయం 9 గం.నుండి పాఠశాల కార్యక్రమం. సాయంత్రం — జానపద గీతాలు, "ఆఖరి అడుగు"— నాటిక, తెలుగులో వార్తలు, "మన్మధుడు మళ్లీ పుట్టాడు"— నాటిక, సమాచార, యామినీ కృష్ణమూర్తి భరత నాట్యం.

సారస్వత సంఘ ప్రారంభోత్సవం

తుగ్గలి, నవంబరు 14: కర్నూలుజిల్లా తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల "ఆంధ్ర సారస్వతసంఘం ప్రారంభోత్సవం జరిగింది. నవకవి పత్తికొండ మండల సాహిత్యవర్గ కార్యదర్శి శ్రీ యం. తమ్మారెడ్డి అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యన్. నీలారామయ్య ఆహూతులను స్వాగతం పలికారు. "ఆంధ్ర సాహిత్యంలో సామాజిక దృక్పథం" అను అంశం మీద శతావధాని శ్రీగంధూరి దత్తాత్రేయశర్మ ఉపన్యసించారు. అవధానిని సారస్వత సంఘం తరపున శ్రీ యం. తమ్మారెడ్డి అర్థరూపాయి పదహారణాలతోను దుశ్శాలువతోను సత్కరించారు. శ్రీ యన్. మహమ్మద్ ఆజం వందన సమర్పణ చేశారు.

సమితి సిబ్బంది విరాళం

దేవరకొండ, నవంబర్ 13

దేవరకొండ పంచాయతి సమితి సిబ్బంది తమ ఒకరోజు వేతనం 1116 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధికి పంపినట్టు బి. డి. ఓ. శ్రీ జి. ఎం. సావయ్యశాస్త్రి తెలిపారు.

కార్తీక పక్షోత్సవములు

దేవరకొండ తాలూకా ముదిగొండ గ్రామ శ్రీ వీరభద్ర దేవాలయంలో ఈనెల 19 నుండి డిసెంబరు 3 వరకు కార్తీక పక్షోత్సవములు జరుగుతాయని శ్రీ వీరభద్ర దేవస్థాన కమిటీ అధ్యక్షుడు శ్రీ గార్లపాటి యల్లయ్యగారి వెంకయ్య తెలిపారు. (కం)

వివాహాలు

బొంబాయి వాస్తవ్యులు శ్రీ ఎర్రమిల్లి విద్యాసాగర్ ద్వితీయ కుమార్తె చి. సౌ. శైలజాలకు, పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు గ్రామస్థులు లేట్ అలంరాజు నరసింహంగారి తనిష్ట పుత్రుడు చి. చంద్రశేఖరరావుకు సోమవారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాదులో వివాహం జరిగింది. వివాహానికి పలువురు మిత్రులు హాజరై నూతన వధూవరులను బంధు ఆశీర్వదించారు.

★ ★ ★

విజయవాడ వాస్తవ్యులు రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ జె. సూర్యనారాయణ కుమార్తె చి. సౌ. శశికళకరీనగర్ వాస్తవ్యులు, డివ్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ జ్యేష్ఠపుత్రుడు చి. విరంజన్‌కు శుక్రవారం రాత్రి 10.28 గంటలకు విజయవాడలోని శివరామకృష్ణ క్షేత్ర కల్యాణ మంటపంలో వైభవంగా వివాహం జరిగింది. పలువురు బంధుమిత్రులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

★ ★ ★

ప్రసిద్ధ వంశీతులు శ్రీయామినాల పద్మనాభస్వామి తిరుమలలో కుమార్తె చిరంజీవులు జగదీశ్‌కి, గణపతికి 11వ తేదీ ఉదయము 9 గంటలకు ఉపనయనం రాత్రి 10.30 గం.కి చి॥ జగదీశ్‌కి, ప్రముఖ పత్రికా రచయితలు జి. కృష్ణ కుమార్తె చి॥సౌ॥ రేణుకతో వివాహం జరిగింది.

రాష్ట్రప్రభుత్వంపై ఇం. కాం. ఎం. పి. అరోపణ

తిరుపతి, నవంబరు 14: కేంద్రప్రభుత్వం గ్రామీణ నిరుద్యోగ స్వయం ఉపాధి పథకం విద్యావంతులైన వారికి స్వయం ఉపాధి పథకం క్రింద రుణాలు మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్లు రాష్ట్ర ప్రభుత్వం దాన్ని యోగపరచి సామ్యవాదపరిధి — సోషలిస్టుగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పెంచుకొని విధంగా కేవలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతోనూ పార్టీమెంటు సభ్యులతోనూ పథకాలు అమలు పరచి కమిటీలను నియమించుటగ్రహించినయిమని పార్టీమెంటుసభ్యులు శ్రీ పనస వెంకటయ్య ఒక ప్రకటనలో విమర్శించారు. ఇప్పటికే చేసిన కమిటీలలో ఒక్క కాంగ్రెసు పార్టీమెంటు సభ్యులు కూడా చేయలేదని తెలుగుదేశం పార్టీలో ఉన్నవారు పార్టీమెంటు సభ్యులూ అన్ని కమిటీలలోనూ చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెసు (ఎ) పార్టీమెంటుసభ్యులు ఎందుకు సహకరించాలని శ్రీ పనస వెంకటయ్య ప్రశ్నించారు.

రాష్ట్ర ప్రభుత్వము తమపై రెండు నిమిషాలలో నియమించి తాము కాంగ్రెసు (ఎ) పార్టీమెంటు సభ్యుణ్ణని తెలుసుకొని పెంటుపై కక్ష పెంచుకుందని ఇది రాష్ట్ర ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనం అని శ్రీ వెంకటయ్య విమర్శించారు. ఈ దోపిడి గతంలో ఏ ప్రభుత్వాలూ ఇంత దిగజారుడు పద్ధతిని అవలంబించలేదని శ్రీ వెంకటయ్య విమర్శించారు.

తుపాను బీభత్సం వల్ల వేలాది చేపల కార్మికులు జీవనోపాధి కోల్పోయి వ్యవసాయ పన్నులకి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వము ఇంతవరకు తెలియజేయలేదని ఈ విషయం తాను రెండు రోజుల క్రితం ఢిల్లీలో చేసిన పత్రికల కేంద్ర ప్రభుత్వ డిప్లమెంట్ కమిషనర్‌తో చర్చించినట్లు శ్రీ వెంకటయ్య అన్నారు. (కం)

శ్రీమతి షీలాకౌల్‌కు జాతీయ అవార్డు

లక్నో, నవంబరు 14: కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి శ్రీమతి షీలా కౌల్‌కు కువాయిస్ ఎక్సలెన్సీ అవార్డు (జాతీయ అవార్డు) ను రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ ప్రదానం చేశారు.

జాతీయ సమైక్యత కు చేసిన కృషికి గాను ఆమెకు ఈఅవార్డు యివ్వబడింది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాద్

షార్టు టెండరు నోటీసు

No. SwC/CONST/580/83—84 తేదీ : 5-11-83

ఈ క్రింది పనులు చేయుటకుగాను ఆర్ అండ్ బి, జిల్లా పరిషత్, ప్రజారోగ్య, ఎం. ఇ. ఎస్. రైల్వేలకు చెందిన నమోదైన తరగతి లోని రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు స్వభావం	సుమారు అంచనా విలువ	టెండరు షెడ్యూల్ ఖరీదు (తిరిగివ్వబడదు)	టెండర్ షెడ్యూల్‌తోపాటు డిపాజిట్ రూపేణా చెల్లించవలసిన మొత్తం	పని పూర్తి గడువు	టెండర్ షెడ్యూల్‌కొరకు అందుకోవలసిన ఆఖరు తేదీ	టెండర్ షెడ్యూల్ అందుకోవలసిన ఆఖరు తేదీ	టెండర్ తెరవబడు తేదీ మరియు సమయం	టెండర్ షెడ్యూల్ తెరవవలసిన ఆఖరు తేదీ మరియు సమయం	టెండర్ పెట్టుటకు అనుమతించిన కాంట్రాక్టర్ల తరగతి
1	2	3	4	5	6	7	8	9	10	11	12
	సివిల్ పనులు										
1.	శ్రీకాకుళంజిల్లా కుద్దిరం పట్ట 4000 మె. టన్నుల కేపాసిటీగల గోదాము నిర్మాణం(సివిల్‌పనులు)	ఎల్.ఎస్.	రూ. 6,92,000	రూ. 100.00	రూ. 17,300	7 నెలలు	26-11-83	30-11-83	5-12-83 నాడు మ. 3 గం.	5-12-83 మ. 3.30 గం.	II & అపై తరగతి
2.A)	మహబూబ్‌నగర్ జిల్లా షాదీనగర్ పట్ట 1000 మె. టన్నుల కెపాసిటీ గల గోదాము నిర్మాణం (సివిల్ పనులు)	డిటో	2,08000	డిటో	5,200	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	III & అపై తరగతి
B)	రోడ్ పార్శ్వపట్	డిటో	40,000	50.00	1,000	2 నెలలు	డిటో	డిటో	డిటో	డిటో	V & అపైతరగతి
C)	ఫెన్సింగ్ ఏర్పాటు చేయుట.	డిటో	18,000	50.00	450	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో

నిబంధనలు

1. టెండర్ షెడ్యూళ్ళకై పంపు దరఖాస్తులతోపాటు టెండర్ షెడ్యూళ్ళ ఖరీదు సొమ్ము క్రింద మానేజింగ్ డైరెక్టర్, ఏ. పి. స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాద్ - 500004 వారి పేర్న పొందిన డిమాండ్ డ్రాఫ్టును & రిజిస్ట్రేషన్ కాపీ సర్టిఫికేట్, ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటులను జతపర్చి, మానేజింగ్ డైరెక్టర్, ఏ. పి. స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, హెచ్, నం. 6-2-28, కైరతాబాద్, హైదరాబాద్ - 500004 వారికి పంపవలెను. డిమాండు డ్రాఫ్టులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు, మరియు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు జతపర్చకుండా అందుకోబడిన దరఖాస్తులు తిరస్కరించబడును.
2. అభ్యర్థన పెట్టుగొన్న పక్షంలో టెండర్ షెడ్యూళ్ళు పోస్టు ద్వారా పంపబడును, పోస్టు ద్వారా షెడ్యూళ్ళు పంపుటకుగాను దరఖాస్తుదారులు అదనంగా రూ. 5/- లను చెల్లించవలెను.
3. టెండర్ షెడ్యూళ్ళ ఖరీదు మరియు దరావతు సొమ్మును డిమాండు డ్రాఫ్టు ద్వారా గాని, లేదా ఈ కార్యాలయంలో నగదుగా గాని చెల్లించవచ్చును, ఇతర పద్ధతిలో చెల్లింపు అంగీకరించబడదు.
4. టెండర్లు సీలువేసిన కవర్లలో స్వయంగా గాని, లేదా పోస్టు ద్వారా గాని, మానేజింగ్ డైరెక్టర్ వారిచే 10 వ కాలం నందు తెల్పిన తేదీ నాడు మ. 3 గం.ల వరకు అందుకోబడి, అదే రోజున మ. 3.30 గం.లకు తెరువబడును. టెండర్లు తెరుచు సమయంలో టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడుదురు.
5. ఏ కారణం తెలియజేయకనే టెండర్ షెడ్యూళ్ళ సరఫరా కోసం పంపు ఏదైన దరఖాస్తును, లేదా అన్ని దరఖాస్తులను మరియు సీలువేసిన టెండర్లను తిరస్కరించు అధికారం మానేజింగ్ డైరెక్టర్ వారు కల్గియున్నారు.
6. టెండర్ అందుకోబడు తేదీ ఒకవేళ అసాధారణ సెలవుదినమైన పక్షంలో, టెండర్లు మరుసటి పని రోజున పైన చెప్పిన సమయంలో అందుకోబడి మరియు తెరువబడును.
7. టెండర్లు అందుకొనుటలో తపాలా ఆలస్యములు వగైరాలకు యీ కార్పొరేషన్ బాధ్యత వహించదు.
8. టెండర్లను సీలువేసిన కవర్లలో వుంచి, కవరుమీద ఏ పనికిగాను టెండరు పంపినది స్పష్టంగా వ్రాసి, మానేజింగ్ డైరెక్టర్ (పేరునకు గాదు) చిరునామాకు మాత్రమే పంపవలెను.

(సం) ఎన్, ఎస్. హరిహరన్,
మానేజింగ్ డైరెక్టర్.

DIPR No. 591/Adl/C3/83

రామకంబిక (16)

కథ: సూర్యదేవర * బొమ్మలు: సుంకరపల్లి

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :

లంకె బిందెలు - దీపక్, రాజేశ్వర్, శ్రీరమణ, జ్యోతి, పాపి, కోనార్క్, సత్యం.
కుంతీరాణి - సుదర్శన్ 35
మనోహర్, మీరా, గోకుల్, తిరుమల 70, ప్రకాష్, లక్ష్మీ టాకీస్, రాజ్యలక్ష్మి
మహారాణి - తారకరామ, శేష్‌మహల్, త్రివేణి సంగమం - సంధ్య 35, పారడైజ్, మీరా డిలక్స్, శ్రీదేవి, రాధిక, శోభన
బహదూరపు బాటసారి - విజయలక్ష్మి
సింహపురి సింహం - సుధా 35
ధర్మాత్ముడు - మేనక
సర్దార్ పాపారాయుడు - సంధ్య70, రామ్ థియేటర్, యశోదరటాకీస్, డ్రైవర్ రాముడు - మినీ పాలెస్
మగమహారాజు - సత్య
కాలయముడు - బాలాజీ
ముక్కు పుడక - శారద. అలంకార్
మంత్రిగారి వియ్యంకుడు - సుభాష్ అంజలి,
శుభముహూర్తం - దేవి
బయిది - శాంతి, ప్రకాంత్
నేటి భారతం - వెంకటేశ, చిత్రాణి
దేవిశ్రీదేవి - బసంత్
ప్రకారాజ్యం - సంగం
శ్రీరంగనీతులు - సుదర్శన్ 70

హిందీ:

టిల్-ఎ-నాదాన్ - రీగల్
రోమాన్స్ - పరమేశ్వరి, మంజు, విమల్, సమా, అంబ, కమల్
కల్కి - ప్రభాత్ 35, అశా. నవ్‌రంగ్, స్కైలైన్
బ్రహ్మచారి - లత
మొగల్-ఎ-ఆజమ్ - రాజా డీలక్స్
ఏక్ దుజేకేలియే - రాయల్
పీల్ కమల్ - జమ్మూ
గుస్‌హోంకా దేవతా - అశోక్

ఇంగ్లీషు:

కోమా - పద్మావతి
ది వాడీ - డ్రీంలాండ్
మోలీ అండ్ లారెన్ జాన్ - పైర్లింగ్
అవుట్ లాండ్ - శ్రీనివాస35
ఐ విట్‌నెస్ టు మర్డర్ - టివోలి
ది బిగ్ బాస్ - కిశోర్
ది గాడ్‌ఫస్ట్ టి క్రేజ్ - పరహీన్
సోఫైన్ - అమరావతి
ట్రూలైఫ్ ఎడ్వెంచర్స్ - సంగీత్
ది అదర్ సైడ్ అఫ్ ది మిడ్‌నైట్ - సంగీత్ [రాత్రి 9-30]
యువోన్లీ లివ్ ట్వయిస్ - ప్రభాత్70
రోలర్ మనియా - లిబర్టీ

ఉర్దూ సినిమాలు

తెలుగు:

మంచిమిత్రులు - తిరుమల 70
మా వాళ్ళే - విక్రాంతి, ఆనంద్, సుధా డీలక్స్
మడ్‌దుర్ - సంతోష్, సూరజ్, వెంకటేశ్వర (పటాన్ చెరు), లండా.
మండి - పద్మ, నటరాజ్
బే-ఆబ్రూ - రామకృష్ణ 35
రతియా-సుల్తాన్ - వెంకటరమణ70
బెకాబ్ - మహేశ్వరి
హమ్ సే హై జమాన - పరమేశ్వరి,
కయామత్ - రామకృష్ణ 70
బేనామ్ - దిల్‌షాద్
జస్టిస్ చౌదరి - జగత్ టాకీస్
జైల్ యాత్రా - పాలా
ప్రొఫెసర్ - అల్కా
ఎక్‌జాన్ హై హమ్-షహీన్, ప్రకాష్

ఇంగ్లీషు:

కోమా - పద్మావతి
ది వాడీ - డ్రీంలాండ్
మోలీ అండ్ లారెన్ జాన్ - పైర్లింగ్
అవుట్ లాండ్ - శ్రీనివాస35
ఐ విట్‌నెస్ టు మర్డర్ - టివోలి
ది బిగ్ బాస్ - కిశోర్
ది గాడ్‌ఫస్ట్ టి క్రేజ్ - పరహీన్
సోఫైన్ - అమరావతి
ట్రూలైఫ్ ఎడ్వెంచర్స్ - సంగీత్
ది అదర్ సైడ్ అఫ్ ది మిడ్‌నైట్ - సంగీత్ [రాత్రి 9-30]
యువోన్లీ లివ్ ట్వయిస్ - ప్రభాత్70
రోలర్ మనియా - లిబర్టీ

ఉర్దూ సినిమాలు

తెలుగు:

మంచిమిత్రులు - తిరుమల 70
శ్రీకృష్ణావతారం - బాలాజీ
చిరంజీవులు - శ్రీదేవి
రాధమ్మ పెళ్ళి - సత్యం70
అమెరికా అమ్మాయి - శాంతి
కార్తీకదీపం - మీరా
అక్కమొగుడు
చెన్నైకామాక్షి - శ్రీలక్ష్మీటాకీస్
సవాలుదిస్తా - పద్మావతి
దీపారాధన - గోకుల్
కిలాడి బుల్లోడు - అప్సర
ఎదుటలేని రాముడు - కల్పన
పట్టం కట్టిన పసిపాప - దీపక్
ప్రేమనగర్ - నవరంగ్
రాముడు-భీముడు - వెంకటేశ
మాంగల్య బలం - శ్రీనివాస
శివరంజని - సుదర్శన్-35
చట్టం - రాజేశ్వర్, సంధ్య-70
అంతం చూసిన అడది - శ్రీరమణ
చండీరాణి - బసంత్. చిత్రాణి
మహారాణి - సుదర్శన్70, అంజలి
త్రివేణి సంగమం - పద్మ 35
భార్యా భర్తల సవాల్ - ప్రకాష్
శుభముహూర్తం - ప్రకాంత్
బయిదీ - విక్రాంతి, పారడైజ్
సింహపురి సింహం-వెంకటరమణ70
మూడుముళ్ల - సంగం,
నేటి భారతం - అమరావతి 70
సాగర సంగమం - దేవి, మంజు
దీపావళి - కిశోర్
మంత్రిగారి వియ్యంకుడు - లత

హిందీ:

భయానక్ - ప్రభాత్70
నమక్‌హరామ్ - మీరాడీలక్స్
దిఎ.నాదాన్ - ప్రభాత్-35
ఎక్-బార్-మూస్‌కురాదో - అనంద్
కల్కి - సంగీత్70
హంజోలి - జమ్మూ
బే ఆబ్రూ - నటరాజ్
డిస్కో డాన్సర్ - పరమేశ్వరి
సన్‌మేరి లైలా - దిల్‌షాద్
అర్జీ - రాజా డీలక్స్
బె-కాబ్ - లండా 70
రూంసే హై జమాన - సంతోష్ 70

ఇంగ్లీషు:

దెల్‌హంట్ - ప్రభాత్70 (1-45)
ప్రైవేట్ బెన్‌జామిన్ - సంగీత్ (1-45)
గాంధీ - మహేశ్వరి

కన్నడ:

గెలవున్నదే - పద్మావతి (1-30)

మలయాళం

అలింగనం - అశోక్

అనంతపురంలో నేరాలు శిక్షలు

అనంతపురం, నవంబర్ 14:

ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. ఎస్. రామమూర్తి తమ సిబ్బందితో వెంకటేశ్వర విడియోపై దాడి జరిపి అశ్లీల చిత్రమును ప్రదర్శిస్తున్న అవరేటరు శ్రీ రాములు అనువతనిని అరెస్టు చేసి విడియోక్యాసిట్‌ను టేకేట్సు, డబ్బు, కుర్చీలను స్వాధీనము చేసుకొని కేసు నమోదు చేశారు. కోర్టునందు హాజరు పరచగా మేజిస్ట్రేటు శ్రీ దాసు రూ 500 జరిమాన విధించారు.

శ్రీ రామమూర్తి కైమ్ ఎస్. ఐ. శ్రీ నరసింహులు, ఇటీవల మొండి పెద్ద పోలన్న అనువతనిని అరెస్టుచేసి 3తులాల బంగారు దండ సుమారు రూ 6000 విలువ చేయునది స్వాధీన పరచుకొని, కేసు నాబలు చేశారు. ముద్దాయిని కోర్టులో హాజరు పరచగ మేజిస్ట్రేటు శ్రీ దాసు శిక్ష విధించారు.

మహబూబ్‌నగర్‌లో ఆటల పోటీలు

మహబూబ్‌నగర్, నవంబరు 14:

కళాశాల ఆటల మైదానంలో అర్బన్ మున్సిపల్ టోర్నమెంట్స్ 5 రోజులు మున్సిపల్ చైర్మన్ నేతృత్వంలో జరిగాయి.

ముగింపు సమావేశానికి అధ్యక్షులుగా శాసనసభ్యులు శ్రీ చంద్రశేఖర్ ప్రసంగిస్తూ 5 రోజులుగా నడచిన ఆటల పోటీలు ప్రశాంతంగా నడిపినందుకు విద్యార్థులను యువజన సంఘాలను అభినందించారు. మున్సిపల్ చైర్మన్ కమీషనర్ కృషిని ప్రశంసించారు. జిల్లా,రాష్ట్ర స్థాయి క్రీడలందు గెలుపు సాధించాలన్నారు. సీనియర్ బాలికల పోటీలు జిల్లాలవారితో కలిసి సవంబరు 24న మొదలౌతాయని ఇందులో కూడా అందరూ పాల్గొనాలని యువజన సంఘాలని అభినందిస్తూ గెలిచిన విద్యార్థులకు యువజన సంఘాలకు చైర్మన్ శ్రీ సహదేవ్ బహుమతులు పంచిపెట్టారు.

ముఖ్య అతిథులుగా పాల్గొన్న పరిషత్ చైర్మన్ ప్రసంగిస్తూ అన్ని జిల్లాల వారితో కలిసి సాగు ఆటల పోటీ కార్యక్రమాలకు నటరాజు టాకీస్ యజమాని విశ్వ హిందూపరిషత్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి అధ్వర్యం వహించ గలరని సూచించారు. ఈ ఆటలపోటీల వలన ఆరోగ్యం క్రమశీవనం అలవడగలదని పాల్గొన్నారు.

నాలుగువందల మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ మోహన్ (మున్సిపల్ కౌన్సిలర్) వందనసమర్పణ చేశారు. (కం)

రైల్వేకోడూరు సహకారవ్యవసాయ అభివృద్ధి బాంకు అవకతవకలు

రాజంపేట, నవంబరు 14:

రైల్వే కోడూరులోని సహకార వ్యవసాయాభివృద్ధి బాంకు డైరెక్టు శ్రీ ఎస్, అహ్మద్ బాంకు ఖాతాకు జమ చేయవలసిన డబ్బును స్వాహా చేసినట్లు తెలిసింది. కోడూరు బాలుకా రైతులవద్ద నుండి రుణాల వాయిదాలు వసూలు చేసి వారికి రసీదులు ఇచ్చి డబ్బును మాత్రం బాంకులో జమ చేయలేదు. అది సుమారు రూ. 20 వేలు ఉంటుందని అంచనా. శ్రీ అహ్మద్ సస్పెండు అయ్యారు. ప్రాథమిక దర్యాప్తు జరిపారు.

డూప్లికేటు రసీదులు తయారు చేసి ఖాతాదార్లకు ఇచ్చాడని తెలిసింది. కాలూకా రైతులు తమ రుణాలు తీర్చడానికి గురి అయ్యారు. గతంలో కూడా ఇటువంటి సందర్భంలో ఒక ఉద్యోగి సస్పెండు అయినట్లు వారు చెప్పారు. ఆ దర్యాప్తు పరిణామాలు తెలియకుండానే ఇప్పుడు జరిగిన సంఘటన వల్ల ఈ బాంకులో అవకతవకలు జరుగుతున్నట్లు తెలిసింది. ఈ బాంకు అధికారులపై దర్యాప్తు జరపాలని ప్రజలు కోరుతున్నారు.

లైసెన్స్ లేకుండా డైనమైట్లు వుంచుకున్న కారణాన జైలుశిక్ష

దేవరకొండ, నవంబరు 14:

లైసెన్సు లేకుండా డైనమైట్లు, డిటోనేటర్లు, అల్యూమినియం ఫ్యూజ్‌వైర్లు తమవద్ద వుంచుకున్నందుకు దాబులాల్, సలాం దస్తగీర్, నారాయణరావు, నాగయ్యలకు దేవరకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ ఎస్. నారాయణరావు ఒక సంవత్సరం కఠిన జైలుశిక్ష, అయిదువందల రూపాయలు జుల్మానా విధించారు. జుల్మానా చెల్లించని పక్షంలో మరో ఆరు మాసముల కఠినజైలుశిక్షవిధిస్తూ తీర్పునిచ్చారు.

కలుగోడులో ట్రాన్స్‌ఫార్మర్ అవస్యకత

రాయదుర్గం, నవంబరు 14:

కలుగోడు గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు అవసరి చర్యలుతీసుకోవాలని రాయదుర్గం మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ పి. రామాంజనేయులు అనంతపురం ఎలక్ట్రిసిటీ సూపరింటెండింగ్ ఇంజనీర్‌కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు,

అందులో ఆయన యింకా యిలా తెలియజేశారు. కలుగోడుగ్రామం మజరాలోని 18 వ్యవసాయ బావులకు విద్యుత్ కనెక్షన్లు యివ్వడం సంవత్సరం క్రితం పూర్తయింది. ఆ బావుల రైతులు కరెంట్‌మోటార్లు కొని బావులకు వేసుకున్నారు. అయితే ట్రాన్స్‌ఫార్మర్ వేయనందున ఆ బావులకు విద్యుత్ సరఫరా కావడం లేదు. ఫలితంగా రైతులు ఎన్నో యిబ్బందులకు, నష్టాలకు గురవుతున్నారు."

ఆంధ్రచిత్రవారపత్రిక

25-11-83 సంచిక

నటి స్వప్న

★ కథలు : తోటమాలి
మీరూ వదినలవుతారు
కొరిక
శక్తి

★ సీరియల్స్ : యక్షగానం
అనురాగతరంగాలు
దేవన మురళి

వ్యాసాలు, శీర్షికలు : న్యూఢిల్లీ లేఖ, వ్యక్తిగతం, సినిమా, ధర్మపథం, ప్రశ్నావళి, ఇ.వేమన పద్యాలు,మొ.

త్వరలో ప్రారంభం:
వైవిధ్యం కలకత్త సీరియల్
గోరంతదీపం
రచన: శ్రీమతి వింధ్యవాసిని

సుస్వాగతము

ది కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు

గౌ॥ శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు (చిట్టిబాబు) గారు

విదేశీ పర్యటనను విజయవంతముగా ముగించుకొని స్వదేశమునకు తిరిగి వచ్చుచున్న సందర్భమున మా హృదయపూర్వక సుస్వాగతము

ది కృష్ణా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్ మచిలీపట్నమునకు మార్చి 1982 లో జరిగిన ఎన్నికలలో బ్యాంకు అధ్యక్షులుగా ఎన్నికై మీ సారధ్యంలో బ్యాంకు పాలకవర్గము సకాలములో రైతులకు ఆర్థిక సహాయమును రసాయనిక ఎరువులను అందించుట, వెనుకబడిన తరగతుల ఆర్థికాభ్యున్నతికి స్వయం ఉపాధి కల్పన పథకములు లాంటివి ఎన్నో వినూతన పథకములు చేపట్టి బ్యాంకు ప్రగతికి నిస్వార్థకృషి సల్పుచున్న తరుణములో లండన్, పారిస్, న్యూయార్కు, వాషింగ్‌టన్, హోనులులూ, లాస్ ఎంజిల్సు, జపాన్, హాంకాంగ్, బ్యాంకాక్ మొదలగు విదేశములలో సహకార రంగ పురోగతి పని తీరులను అధ్యయనమును గావించుకొను అవకాశము వచ్చి సదరు విదేశీపర్యటన అవకాశమును విజయవంతముగా పూర్తిచేసుకొని 15-11-1983 వతేదీన స్వదేశము తిరిగివచ్చు సందర్భములో తమకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు. హార్థిక స్వాగతాంజలులు.

విదేశాలలో సహకార సంస్థలు పురోగతికి వారు సల్పినకృషిని దృష్టిలో వుంచుకొని మీ ఆధ్వర్యములో నిర్వహించుచున్న సహకార సంస్థల కన్వయింప చేసి సర్వతోముఖాభివృద్ధి గావించగలరని ఆశిస్తున్నాము.

మీ కివే మా నమోవాకములు

యలపర్తి కృష్ణమూర్తి
డైరెక్టరు
కె. సి. సి. బ్యాంకు, మచిలీపట్నం.

ఇట్లు,
ఇ. వెంకట్రావు
కె. సి. సి. బ్యాంకు మానేజరు, కైకలూరు
ఎ. బాష్యకార్లు
కె. సి. సి. బ్యాంకు మేనేజరు, కలిదిండి.

సిబ్బంది మరియు సహకార సంఘముల కార్యదర్శులు

కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, కలిదిండి బ్రాంచి

శ్రీ యలపర్తి కృష్ణమూర్తిగారు
ప్రెసిడెంటు.
పి. వి. గంగాధరరావు,
బ్యాంకు మానేజరు/శెక్రటరి.
కలిదిండి విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్,
నెం. H 1000, కలిదిండి.

శ్రీవల్లభనేని పూర్ణచంద్రరావుగారు
ప్రెసిడెంటు.
పి. సీతారామయ్య,
బ్యాంకు మానేజరు/శెక్రటరి.
వెంకటాపురం విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్,
వెంకటాపురం.

శ్రీ చెన్నంశెట్టి రంగారావు, ప్రెసిడెంటు.
వి. మామిళ్ళరావు,
బ్యాంకు మానేజరు/శెక్రటరి.
కోరుకొల్లు విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్, కోరుకొల్లు.

శ్రీ నండూరి సత్యనారాయణగారు,
ప్రెసిడెంటు.
Ch. వీరాస్వామి, శెక్రటరి.
కొచ్చెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, కొచ్చెర్ల.

శ్రీ దామెర వెంకటరాయనం
ప్రెసిడెంటు
బొమ్మినంపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం,
బొమ్మినంపాడు

శ్రీ అయినాల బాలగంగాధరరావు
ప్రెసిడెంటు
ది. ఆదినారాయణ, శెక్రటరి.
శ్రీ నాగేశ్వరస్వామి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం, పెదలంక.

శ్రీ పెనుమత్స కోదండరామరాజు
శ్రీ బాపూజీ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం,
మూలఉప్పరగూడెం.

శ్రీ సంబూరి పరశురామరాజు
ప్రెసిడెంటు
ఎస్. నుతుబుద్దీన్, శెక్రటరి.
గాంధి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, కొండంగి.

కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, కైకలూరు బ్రాంచి

శ్రీ కామినేని వెంకయ్య,
ప్రెసిడెంటు.
కైకలూరు కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ, కైకలూరు.

శ్రీ పంజా సత్యనారాయణ,
ప్రెసిడెంటు.
కైకలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, కైకలూరు.

శ్రీ మలిశెట్టి సత్యనారాయణ,
ప్రెసిడెంటు.
వింజరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, వింజరం.

శ్రీ గురజాడ బోగేశ్వరరావు,
ప్రెసిడెంటు.
తామరకొల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, తామరకొల్లు.

శ్రీ నున్న వెంకటేశ్వరరావు,
ప్రెసిడెంటు.
A. వెంకటేశ్వరరావు, శెక్రటరి.
వేమవరప్పాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, వేమవరప్పాడు.

శ్రీ చింతపల్లి కృష్ణమోహనరావు,
ప్రెసిడెంటు.
వి. గంగనారాయణ, శెక్రటరి.
గోపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, గోపవరం.

శ్రీ పోలవరపు వెంకటేశ్వరరావు,
ప్రెసిడెంటు.
వరాహపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం,
వరాహపట్నం

శ్రీ కామినేని వివేకానంద్,
ప్రెసిడెంటు.
పి. నాగేశ్వరరావు, శెక్రటరి.
శీతనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, శీతనపల్లి.

శ్రీ పొట్లూరి మల్లఖార్జునుడు
ప్రెసిడెంట్
నరసాయిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం,
నరసాయపాలెం

శ్రీ గూడూరు రామారావు, ప్రెసిడెంట్
పల్లెవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, పల్లెవాడ

శ్రీ ముంగర రామరాజు, ప్రెసిడెంట్
బి. వెంకటేశ్వరరావు, బి.ఎ, శెక్రటరి
భుజబలపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, భుజబలపట్నం

శ్రీ పంచకర్ల వెంకట గంగారావు
ప్రెసిడెంట్
మండవల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, మండవల్లి

శ్రీ పిండి రామారావు రెడ్డి
ప్రెసిడెంటు
పెరికిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం
పెరికిగూడెం

శ్రీ సూరపనేని సూర్యరామలక్ష్మయ్య, ప్రెసిడెంటు
మొఖాసాతలవపూడి ప్రాథమిక వ్యవసాయ సహకారి పరపతి సంఘం.
మొఖాసాతలవపూడి

శ్రీ నాగటి వెంకటరత్నం
ప్రెసిడెంటు
ప్రత్తిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం
ప్రత్తిపాడు

శ్రీజయమంగళ రామారావు, ప్రెసిడెంట్
జి సుధాకరరావు, సెక్రటరి
పులపర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, పులపర్రు

శ్రీ పర్వతనేని రామారావు
ప్రెసిడెంట్
భైరవపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, భైరవపట్నం

శ్రీ దొప్పలపూడి పాండురంగారావు
ప్రెసిడెంట్
చిగురుకోట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, చిగురుకోట

శ్రీ గంగుల వెంకటరమణయ్య
ప్రెసిడెంటు
అయ్యవారి రుద్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, అయ్యవారి రుద్రవరం

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radhakrishna. Phones: 36992, 35867.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారినామ సం. కార్తీక శు. దశమి : మంగళవారం

1983వ సం నవంబరు 15 మంగళవారం, శు. దశమి : వ. 3.12, పూ. భా : రా. 12 07, శేషవర్జ్యం: 6.28 వరకు.

1983వ సం. నవంబరు 16 బుధవారం, శు. ఏకాదశి -సా. 4.55, ఉ.భా : రా. 2.09, వర్జ్యం : వ. 10 32 మొదలు 12.16 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.

[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారినామ సం. కార్తీక శు. దశమి : మంగళవారం

శ్రీ జ్యోతిబసు వైఖరి

ఇటీవలే కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ తివారీ కలకత్తావద్ద ఒక విద్యుచ్ఛక్తి కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. అప్పుడు పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు చేసిన ప్రసంగం కొందరికి కొంత ఆశ్చర్యం కలిగించింది. ఆయన కేంద్రం-రాష్ట్రాల మధ్య సహకారం పెరగాలన్నారు. పెరిగితేనే తమ రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందగలదన్నారు. పశ్చిమ బెంగాలు ఆర్థిక మంత్రి శ్రీ అశోక్ మిత్ర కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకించే రాజకీయ వాదులలో ప్రముఖులు ఈమధ్య కేంద్రాన్ని విమర్శించడం మొదలుపెట్టినవారికి ఎందరికో ఆయన గురుతుల్యులని కూడా కొందరు చమత్కరిస్తూ ఉంటారు. కేంద్రానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాలు ప్రభుత్వం ఒక బంధ్ ఏర్పాటుచేసి ఎంతోకాలం కూడా కాలేదు. ఇటువంటి పరిస్థితులలో శ్రీ బసు అవలంబించిన వైఖరి ఆశ్చర్యం కలిగించటంలో వింతలేదు. శ్రీ బసు గమనించతగిన మరొక ప్రకటనని కూడా చేశారు. కార్మికుల హక్కులకీ వారి ఉత్పత్తికీ సంబంధం ఉండాలని ఆయన అన్నారు. పాతకాలపు కార్మిక సంఘ మనస్తత్వాన్ని తాము బలపరచమని శ్రీ బసు అన్నారు. ఒకప్పుడు కలకత్తా భారతదేశానికి పారిశ్రామికకేంద్రంగా పరిగణింపబడేది. ఇప్పుడు ఆ రాష్ట్రం (తమిళనాడులాగే) బాగా వెనుకబడిపోయింది. తలసరి ఆదాయం విషయంలో పంజాబు, మహారాష్ట్ర, హర్యానా, గుజరాత్ ల తరవాత ఆంధ్రప్రదేశ్ ఉన్నత స్థానంలో ఉంది. కార్మికుల ప్రతినిధులుగా పిలువబడేవారే అధికారంలో ఉంటున్న పశ్చిమ బెంగాలు ఎందుకు వెనకబడిపోయిందో ఆలోచించి చూడటం అవసరం. కమ్యూనిస్టుపార్టీలు అధికారంలో ఉన్న ఏ దేశంలోనూ ప్రభుత్వాలు సర్వాధికారాలు లేకుండా ఉండవు. సోవియెట్ యూనియన్‌లో కాని, చీనాలో కాని అక్కడి కేంద్ర ప్రభుత్వం వికేంద్రీకరణాన్ని బలపరుస్తుందని అనుకోవటం సరికాదు. శ్రీనగర్‌లో జరిగిన ప్రతిపక్షాల సమావేశంలో శ్రీ నంబూద్రిపాద్ తమ పార్టీ బలహీనమయిన కేంద్ర ప్రభుత్వాన్ని కోరటంలేదని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ పడటం తమకి ఇష్టంలేదని కూడా ఆయన అన్నారు. ఈమధ్యనే బొంబాయిలో జరిగిన కాంగ్రెసు (ఇందిర) సభలలో శ్రీ రాజీవ్ గాంధీ పశ్చిమ బెంగాలుకి చెందిన తమ పార్టీవారికి చేసిన హితబోధలో సవ్యంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాలని పడగొట్టరాదన్న మాట ఉంది. ఈ రెండు పరిణామాలకీ అన్వయం కుదర్చటానికి కొందరు రాజకీయ వ్యాఖ్యాతలు ప్రయత్నిస్తున్నారు. పశ్చిమ బెంగాలుమార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీప్రభుత్వానికీ, కాంగ్రెసు(ఇందిర) పార్టీ కేంద్ర ప్రభుత్వానికీ మధ్య కొత్త అవగాహన మొదలయిందని వీరి ఊహ. పేరుకి కమ్యూనిస్టుపార్టీ అయినప్పటికీ పశ్చిమ బెంగాలు మార్కిస్టు కమ్యూనిస్టుపార్టీ కేవలం ఒక ప్రాంతీయ రాజకీయ పక్షం అని కొందరు అంటూ ఉంటారు. యుగోస్లావియా, చీనా, పోలాండు మొదలయిన దేశాలలోని కమ్యూనిస్టు పార్టీల చరిత్రని గుర్తుకు తెచ్చుకుంటే జాతీయాభిమానాలు ఎంత బలమయినవో అర్థం అవుతుంది. శ్రీమతి గాంధీ ఇప్పటికి కనీసం రెండు ప్రాంతీయ రాజకీయపక్షాలతో స్నేహంగా ఉంటున్నారు. త్వరలోనే ఈ అంకె పెరుగుతుందేమో తెలీదు. భారతదేశంలో వైవిధ్యానికి కొరత ఏమాత్రంలేదు. ఇంత వైవిధ్యంకల దేశంలో కేంద్రంయొక్క అధికారానికి ఎంతో కొంత వ్యతిరేకత ఉండటం సహజం, దేశంలో వైవిధ్యం ఉంటే రాష్ట్రాలలోనూ కావలసినంత వైవిధ్యం ఉంటుంది. రాష్ట్రాలలో అధికారం కేంద్రీకరించబడి ఉండరాదన్న వాదానికి మాత్రం అంత మద్దతు లభించదు. రాజకీయాలలో ఎవరు ఎవరితోనయినా చేతులు కలపవచ్చునన్న వెటకారపు విమర్శలో ఎంతో యదార్థం ఉండటం శోచనీయం. అనతి కాలంలోనే దేశం అంతటా ఎన్నికలు జరగాలి. అపుడు ఎవరు ఎవరితో చేతులు కలుపుతారో చూడాలి.

ఆదర్శప్రాయమైన మహారాష్ట్ర ప్రత్తి సేకరణ పద్ధతి

మొట్ట మొదట్లో మన రాష్ట్రంలో పొట్టి పింజ ప్రత్తి రకాలు ఎక్కువగా పొగులో వుండేవి. సుమారుగా పదిసంవత్సరాలుగా పొడుగుపింజ ప్రత్తిరకాలను వ్యవసాయశాఖ ప్రోత్సహించింది. అంతేకాక మొదట్లో యీ ప్రత్తిరకాలకు లభించిన ధరలుకూడా ప్రోత్సాహకరంగా వుండటం వలన తెలుగు రైతులు ప్రత్యేకశ్రద్ధ తీసికొని అధిక వ్యయప్రయాసలతో విశేషమైన కృషిచేసి యం. సి. యు 5. వరలక్ష్మి. సుపర్‌కాల ప్రత్తిని అత్యధికంగా పండిస్తున్నారు. అయితే దురదృష్టకరమైన విషయం ఏమంటే పదిసంవత్సరాల నాడు ప్రత్తికి లభించినధర యీనాడు లేదు. ఉదాహరణకు 1970 — 76 లో క్వింటాల్‌కు యం. సి. యు నకు రూ. 470/— నుండి 600/— వరలక్ష్మికి రూ. 670/— నుండి 700/— సుపర్‌కు రూ. 800/—నుండి 1000/— ల ధర వుండగా 1982 — 83 లో యం.సి.యు నకు రూ. 600/— వరలక్ష్మికి రూ. 600/—. సుపర్‌కు రూ. 1070 నుండి 630/—లు ధరలు వున్నాయి. కాని ఎరువుల ధరలు, పీడ మందులకు వ్యయం, కూలిఖర్చులు ఎన్నో రెట్లు పెరిగిపోయి రైతుకు ప్రత్తిసంటగిట్టుబాటుకాని పరిస్థితి ఏర్పడుతుంది. దానికితోడు తుపానులు, అధిక వర్షాల వలన అప్పుడప్పుడు పైరు మొత్తం ధ్వంసమై రైతును కృంగదీస్తుంది. కాటన్ కార్పొరేషనువారు సరైన మద్దతు ధరలు ప్రకటించకపోవడం, ప్రైవేటువ్యాపారుల దోపిడి విధానములవలన ప్రత్తిరైతు చాలా నష్టపోతున్నాడు. రైతులవద్ద ప్రత్తివుండగా తక్కువధరేటు కాని వ్యాపారుల చేతుల్లోకి సరుకు చేరిపోగానే అత్యధికమైన రేటు మహారాష్ట్రలో వండిన ప్రత్తి మొత్తాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం మహారాష్ట్ర స్టేట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషనుద్వారా కొనుగోలు చేయించుతుంది. ప్రైవేటు వ్యాపారులెవరూ ప్రత్తి కొనడానికి వీలు లేదు. ఈ విధానంలో ప్రత్తి రైతుకు కేంద్రప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకన్నా అధికంగావుండి గ్యారంటీ ధర లభించడమేకాక అంతిమ ధరవలన వచ్చే ఆదనపులాభంలో 3/4 వంతు నాటా ద్వారా అదనపుధర పొందుతాడు. అంతే కాక ప్రైజ్‌స్టక్సుసేచన్ వండు సువయోగించి గ్రామీణ ప్రాంతాలలో జిన్నింగు, స్పిన్నింగు, సహకారమిల్లుల స్థాపించుట ద్వారా పారిశ్రామికీకరణ తర్వాత ఉపాధి అవకాశాల కల్పన. రైతుల, కూలీల ఆర్థికాభివృద్ధికి అవకాశాలు మెరుగుపడుతున్నాయి. ప్రత్తిసాగులో మహారాష్ట్ర తర్వాత స్థానమును ఆక్రమిస్తున్న మన రాష్ట్రంలోకూడా యిదే తరహాలో ప్రత్తి సేకరణ పద్ధతిని ప్రవేశపెడ్తే ప్రత్తి రైతుల ప్రయోజనాలు కాపాడబడతాయి. కావున యీ పద్ధతం స్వరూప, స్వభావాలను, నిర్వహణ మరియు ఫలితాలను రాష్ట్రప్రభుత్వం మరియు ప్రత్తి ఉత్పత్తిదారులు పరిశీలించడం అవసరం.

పూర్వరంగం :

భారతదేశంలో ప్రత్తి వండించు విస్తీర్ణములో 30 శాతం మహారాష్ట్రలో వున్నది. మహారాష్ట్రలో సాగుకు అనువైన పైదుపేయబడిన మొత్తంభూమిలో 14శాతం ప్రత్తి వినియోగింపబడుతుంది. సాలుకు 16 లక్షల బేళ్ళు ఉత్పత్తిఅవుతూ దేశంలో వండే మొత్తంప్రత్తిలో యిది 20 శాతంగా వుంది. అరవ వంచవర్ష ప్రణాళికాంతానికి 20 లక్షల బేళ్ళు వండించాలనే లక్ష్యాన్ని చేరుకుంటూంది. అనాదినుండి ప్రత్తివ్యాపారం పెద్ద పెద్ద వ్యాపారస్తుల, దళారీల వృత్తిగా మనదేశంలోనూ, మహారాష్ట్రలోనూ అనువంశికంగా వుంటూ వచ్చింది. వండిన కాలంలో తక్కువ ధరకు ప్రత్తినికొంటూ రైతాంగాన్ని దోచుకుంటున్న ఈ వ్యాపారస్తులు మాలు మిల్లులవారికి తమ వద్దనున్న ప్రత్తిని హెచ్చుధరకు అమ్ముతూ అధికలాభాన్ని గడించుతున్నారు. ఈ దళారీల కబంధ హస్తాలనుండి ప్రత్తి రైతాంగానికి విముక్తి కలిగించేదానికి 1971 మహారాష్ట్ర ముడిప్రత్తిసేకరణ, వినియోగం మరియు మార్కెటింగ్ చట్టాన్ని ఆధారంగా చేసుకొని 1972 ఆగస్టులో మహారాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ప్రత్తిసేకరణ పద్ధతాన్ని ప్రవేశపెట్టటానికి నిర్ణయించింది. అందుకోసమే ఈ క్రింది లక్ష్యాల సాధన కొరకు ప్రభుత్వపరమైన మహారాష్ట్ర స్టేట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ అను సంస్థను ఏర్పాటు చేసారు.

(ఇంకావుంది)

— వడ్డే శోభనాద్రీశ్వరరావు

(మాజీ శాసనసభ్యుడు. అధ్యక్షుడు. ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్)

వరద వైరాగ్యంచాలదు : శాశ్వత పథకాలు కావాలి

(గతసంచిక తరువాయి)

3

(11) కృష్ణా — గోదావరి పిన్నమువెంటనే పట్టిసం చెయ్యకపోతే రైతులగోడు కడతేరదు. కృష్ణాజిల్లా పీటిపరుచుల పిన్నమును ఆధునికీకరణ చేయడానికై చేసిన పథకాలు పదేళ్లుగా నామమాత్రంగానిలిపోయాయి. ఎంతధార నదిపై ఆనకట్ట కట్టాలని ఎందసంవత్సరాలకు పైగా ప్రతిపాదన ఉంది. ఎట్ట కేలకు ఏదో జగన్నాథ రథం కదిలింది. కాని సమయం పూర్తి కాలేదు. నాలుగేళ్ల వెనుక వంతధార పొంగి రెండు ప్రక్కల నున్న గ్రామాలు నుతుడిపి వేసింది. మనదేశస్వాతంత్ర్యంవచ్చిన వెంటనేతల పెట్టిన నాగార్జునసాగరు ప్రాజెక్టు పనులు ఇంకా తుది మెరుగులు దిద్దుకుంటూనే వున్నవి. ఎణ్ణాళికలు అనుకొనిన కాల పరిమితిలో పూర్తి చేయకపోతే ప్రకృతి వైపరీత్యం ఎగ్గి కొత్త సమస్యలను సమకూర్చుడము చూస్తున్నాము. ఇటువంటి బృహత్పణాళికలను కొన్ని ప్రారంభించి పూర్తి చేయలేక ప్రారంభించాం అనిపిస్తాం అంటే, ఎముపరి ఏళ్లయి చెప్పుకుంటూ ఉన్నాము. మనకు శక్తిసామర్థ్యాలు తక్కువా? సాంకేతిక ప్రజ్ఞాపాటవములోనమా? అయినా పనులు కాక పోవడం ఆశ్చర్యంగా ఉంటుంది.

(12) ఉన్న నీటి వనరులలో ప్రతిచుక్కా కూడ గరిష్ట సద్వినియోగానికి వచ్చేటట్లు నీటి పారుదలకు సంబంధించిన వారందరు కృషి చెయవలసి ఉంటుంది. ఇటు పాలములోని రైతు, పుటములోని ప్రజల మొదలుకొని ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్నతాధికారి వరకూ ఈ బృహతమ గుర్తించాలి. ఈ నీటి పారుదల శాఖలో గుర్తింపు కావాలి. నిష్ణాతులకు ఉద్యోగరీత్యా ప్రాధాన్యము కావాలి. ఎవి చేసేవాడు చెయ్యనివాడు ఒకటే అయితే ఎవి పట్టి చివరి ఫలితములో ప్రగతికిబదులు పతనమవుతుంది. ఆహారోత్పత్తికి ఎంతగానో గనుక ఈ వంగతి విక్కడ చెప్పవలసి వచ్చింది.

ఈ సందర్భంలో ఎవ పొరుగు రాష్ట్రమయిన తమిళనాడులో జరిగిన సంగతికించెయి చెప్పడం వుంచిది. ముఖ్యమంత్రులుగా ఉండిన కామరాజ నాడార్ భక్తవత్సలంగారలు కావేరి నదీ జలాలను నిలువైనవిగా గుర్తించి వాటి పొదుపునకు సద్వినియోగానికి అవసరమయిన ప్రాముఖ్యతతో విధలను వారి రాష్ట్ర బడ్జెటులో పొందుపరచి నీటి పారుదలశాఖకి వని చెయించారు. తత్ఫలితంగా ఆంధ్రప్రజలకు నీటి బధ లేకుండా పోయింది. కానిగత ఇదారునవత్సరాలలో అటువంటి గుర్తింపును రద్దు చేసినందున ఈ రోజు వేసవికిమంచి నీ ఎక్కడకు కుటకపడ్డారు. మన రాష్ట్రం నుండి రైతులో మంచినీటిని పంపించవలసి వచ్చింది.

కనుక రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా నీవనిముఖ్యమైనవనుల మనిర్వహించే ప్రభుత్వ శాఖలు ఏవో వాటికి తగిన గుర్తింపు తగినవి. వారికి ఇళ్లుకట్టి యివ్వడం గురించి ఆలోచించాలి.

చివరకు చెప్పేది ఏమంటే

(ఎ) ఎవలో ఎవరవుతా ధర్మాచరణ మనసరా రావాలి. వరద బధ శాశ్వతంగా రాకుండా చేసే కార్యక్రమం చెబట్టాలి.

(బి) ప్రభుత్వము ఎవరిన ఉద్యోగి వారిగా ప్రజా సమస్యలు ఒకటే గనుక ఆసమస్యా నివారణకు చేపట్టిన పథకాలు దృఢ సంకల్పంతో సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసి ఫలితాన్ని ప్రజల కందివ్వాలి.

(సి) అందరు కొదేది ప్రజాక్షేమమే గనుక రాజకీయాలకు అతీతంగాఒక పథకమును పూర్తి చేసి అది ఫలించేటట్లు చేసి అతర్వాత రెండవ పథకాన్ని చేపట్టాలి. లేకపోతేఎన్నో పథకాలు సగంపనిలో నీరు చేసినట్లే ప్రమాదం ఉన్నది.

(డి) కలవ గట్ల పరిరక్షణయే మనకు వరదల నుండి రక్ష.

(ఇ) వరద నివారణకు బృహత్పణాళికతో కూడిన కార్యక్రమాన్నిచ్చి చాలినంతగా సిబ్బంది బడ్జెటు ఇచ్చి ప్రతి లేటా ఏడిపిస్తే వరద బధ నుండి ప్రజలకు విముక్తి కలుగుతూనే ఉండగలదు. లేకపోతే అంత ఎరకు జరిగిన తాత్కాలిక ఉపశమనాలన్నీ వరద వైరాగ్యములోనే నీరుచేరిపోతాయి.

(అయిపోయింది)

(ఎన్. బి. బి పి. కె. సత్యనారాయణరావు)

యుద్ధకాండ

మూలజోల సద్భావభాష్యము

60 వ సర్గ

తస్య టాజ్యంభజాణస్య
వక్త్రం పాతాళ సన్నిభం
దదృశే మేరు శృంగాగ్రే
దివాకర ఇలోదితః 58

అంతేకాదు. పాతాళబిలం అంటే ఎక్కడో లేదు ఇదే అన్నట్టున్న-మేరుగిరి శిఖరాన ఉదయించిన సూర్యుడులాగాను ఉన్నదా తెరచిన నోరు.

[లోతుకి పాతాళాన్ని, ఎరుపుకి ఉదయసూర్యుణ్ణి పోలిఉన్నది]

సజ్వంభమాణోఽతిబలః
ప్రబుద్ధస్తు నిశాచారః
నిశ్శ్వాసశ్చాస్య సంజజ్ఞే
పర్వతా దివ మారుతః 59

లేచాడు ఎలాగైతే నేమి? ఆవులించాడు. ఇటూ అటూ కదిలినప్పుడే ఆవులింత ఆరంభమయింది. ఒక్క నిట్టూర్పు విడిచాడు. అది కొండ గాలిలాగా విసురుగా వచ్చింది.

రూప ముత్తిష్ఠత స్యస్య
కుంభకర్ణస్య తద్బభౌ
తపాంతే సబలాకస్య
మేఘస్యేవ వివర్షతః 60

లేచి కూర్చున్న ఆ కుంభకర్ణుని రూపం ఆ సమయములో గ్రీష్మాంత మందు కొంగల బారుతో ఒప్పుతూ వర్షిస్తూన్న మేఘాకారంలాగా ఉంది.

దీప్తాగ్ని సదృశే తస్య
విద్యుత్సద్భళ వర్చసీ
దదృశాతే మహానేత్రే
దీప్తా వివ మహాగ్రహౌ 61

నిద్రనుంచిలేచినవ్యక్తికళ్ళుఎర్రగా ఉండడం సహజమే. ఇక్కడ విశేషం ఏమిటంటే సగం నిద్రలో లేచాడు. కుంభకర్ణుడు. అందుచేత అతని కళ్ళు మండుతూన్న అగ్నిలాగా మెరుస్తూ మెరుపుల్లాగు వింతవెలుగుతో మహాగ్రహాల్లాగా ఉన్నాయి.

తత స్త్వదర్శయన్ సర్వాన్
భక్ష్యాంశ్చ వివిధాన్ బహూన్
వరాహాన్ మహిషాం శ్చైవ
స బిభక్ష మహాబలః 62

వెంటనే రాక్షసులు ఆహార పదార్థాలనూ పానీయాలనూ ముందుంచాడు. చూశాడు మహానుభావుడు. వివిధములైన భక్ష్యాలనూ అడవి పందులనూ కారుదున్నలనూ ఈ చేతా ఆ చేతా అందుకుంటూ ఆనందంగా అరగించాడు.

[పందుల్నీ కారుదున్నల్నీ కాల్చి భుజించడానికి అనువుగా తయారుచేసి ఉంచారని అర్థం]

[పశేషం]

దినఫలం

15-11-1983 మంగళవారం

శక సం. 1905—కార్తీకం—24

★ మేషం : ఎదుటి వారి అభిప్రాయానుసారం పని చేయవలసిన దినం. ఆరోగ్య లోపం కూడా కనిపిస్తుంది. వ్యాపారంలో స్వల్పంగా అడ్డంకులుంటాయి.

★ వృషభం : పరాయి వారి చేత చిక్కిన డబ్బు సమయానికి మీకు ఉపకరింపదు. పైగా అధిక వ్యయం చేయవలసిన దినం.

★ మిదునం : ఆరోగ్య లోపం కనిపిస్తుంది. అయినాజు కూడా లేకపోవటంతో చికాకు ఏర్పడుతుంది. సభా గౌరవానికి కూడా కొందరకు అవకాశమున్నది.

★ కర్కాటకం : బొరుగూరికిప్రయాణించటం సంభవం. ఉద్యోగంలో చేసిన ప్రయత్నాలు ఫలవంతం కాగలవు. వ్యాపారంలో అదాయం పెరుగుతుంది.

★ సింహం : చెడిపోయిన వస్తువులను, యిండ్లను బాగు చేసుకొనుటయందు నిమగ్నులు కాగలరు. ప్రభుత్వం నుండి ఆశించిన సహాయం అందుతుంది.

★ కన్య : చాల మందికి ఆరోగ్యం మెరుగు అవుతుంది. మీకు గల వ్యవహార జ్ఞానం పెంపుచెందుట చేత ఒకానొక విషయంలో మేలుచేకూరుతుంది.

★ తుల : దూర ప్రాంతాలకు చాల మంది ప్రయాణించుట చెప్పదగిన అంశం. శ్రమతో ఒకానొక కార్యం సానుకూలం కాగలదు, గమనించండి.

★ వృశ్చికం : సాటి వారి పోటీ హెచ్చుతుంది. నూతన వాహనం కొనుగోలు చేయుటకు చేసిన ప్రయత్నాలు సానుకూలం కాగలవు. కించిత్తు అదాయమున్నది.

★ ధనుస్సు : విద్యా వైజ్ఞానిక రంగాలలో కొందరకు సదవకాశాలు లభిస్తాయి. వ్యాపార రంగాన మీరు గావించిన ప్రయత్నాలు సానుకూలం అవుతాయి.

★ మకరం : "ఉత్తరాషాఢ" నక్షత్ర జాతకులకు అదాయం, అభివృద్ధి, ఉద్యోగమందు అనుకూలం, శుభ వార్తా శ్రవణం, యిత్యాది అనుకూలతలు ఏర్పడుతాయి.

★ కుంభం : బంధు వర్గీయులో, మిత్రులో యింటికి రానున్నారు. ఉపకారం చేసిన వారే మీకు అపకారం చేయనున్నారు, గమనించి మెలగండి.

★ మీనం : వ్యాపారంలో మెరుగు కనిపిస్తుంది. కొందరు గృహావిస్తరణ కార్యక్రమమందు నిమగ్నులవుతారు. ఇటీవల పడ్డ శ్రమ ఈ దినం మెరుగు అవుతుంది, గ్రహించండి.

విద్వాన్‌కోటసత్యరంగయ్యశాస్త్రి

టి. వి. శ్రీనివాసుకు లియో బహుమతి

వీరవాసరం నవంబరు 14 లియో క్లబ్ ఆఫ్ సెంట్రల్ కలకత్తా వారు నిర్వహించిన ఆల్ ఇండియా ఇంటర్ లియో వ్యాసరచన పోటీలో ద్వితీయ స్థానాన్ని వీరవాసరం ఎస్. ఎం. బి. టి. వి. వి. అండ్ ఎన్. ఎస్. డిగ్రీ కళాశాల ద్వితీయ బి. వి. విద్యార్థి లియో టి. వి. శ్రీనివాసు గెలుపొందారు.

శ్రీ శ్రీనివాసు జాతీయ సమైక్య తరణాలు నివారణ చర్యలు అనే అంశంపై ఇంగ్లీషులో నిర్వహించిన వ్యాసరచన పోటీలో ఈ బహుమతి రావడం జరిగింది. డిసెంబరు 30, 31, జనవరి 1 తేదీలలో కలకత్తాలో జరుగు ఆల్ ఇండియా లియో అండ్ యూత్ కాన్ఫరెన్సుకు అహ్వానించబడ్డారు.

తెలియ

కృతజ్ఞతలు

అయ్యా, వరద బాధితులను ఆదుకోవడానికి చలన చిత్ర ప్రముఖులందరూ తమ వంతు విరాళాలను అందజేయడమే కాక ప్రజల కోసం జోలె పట్టి లక్ష రూపాయల సొమ్ము సహాయంగా అందజేసినందుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు. సంగీత, నృత్య నాటకాదులను 1-11-83 వ తేదీన రవీంద్రభారతిలో ప్రదర్శించి 10 లక్షల రూపాయలు సంపాదించి సహాయంగా అందజేయడం ఎంతో ముదావహం. 25 లక్షల రూపాయలు తమ పరిశ్రమ వంతు సహాయంగా ఇస్తానని ప్రకటించిఅంతకంటే 15 లక్షలు ఎక్కువ సహాయం చేసిన చలన చిత్ర పరిశ్రమకి ఆంధ్ర ప్రజలు ఎల్లప్పుడుఋణపడిఉంటారు.

మొలుగు కమలాకాంత్, పద్మలక్ష్మి కేర్ యం. జి. కె. ఆచార్యులు, విస్సన్న పేట 521215.

వీడియోలలో సెక్స్ చిత్రాలు

అయ్యా, కర్నూలు జిల్లాఆత్మకూరు పట్టణంలో వీడియోల మోజు రోజు రోజుకూ పెరుగుతున్నది. దీనికి కారణం వీటిలో సెక్స్ చిత్రాలు ప్రదర్శించడం. ఎటువంటి అనుమతి పొందకుండా ఇటువంటి అసభ్యకర చిత్రాలు ప్రదర్శిస్తున్నారు. దీని వలన ప్రజలు, ముఖ్యంగా యువకులు చెడిపోవడానికి అవకాశం ఉన్నది.

వీడియోలలో చిత్రాలు చూడటం వలన నేత్రాలు దెబ్బ తినే అవకాశం చాలా ఉన్నది. ఎక్కువగా రోజూ చూడటం వలన నేత్రాలు పూర్తిగా దెబ్బ తిని అందులుగా మారే అవకాశం లేకపోలేదు. ఈ విధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వము ఎటువంటి చర్య తీసుకోవడం లేదు.

డాక్టర్ బి. నిజామొద్దీన్, శ్రీశైల ఆత్మకూరు, (కర్నూలు)

బియ్యం గతి

అయ్యా, ఇటీవల కొద్ది నెలల క్రితం నుండి మొగిసిన మధ్యాహ్న భోజన పథకంలోఅనేక పాఠశాలలలో నిల్వ యుండి కుళ్ళి పురుగులు పట్టి పాడై పోతున్న ఆహార పదార్థముల గురించి ఎవ్వరూపట్టించుకొనకపోవుట చాలా విచారకరము. ఆంధ్రప్రదేశ్ అని గొప్పలు చెప్పుకొంటున్న మనం ఆహార పదార్థములు పెద్ద మొత్తములో పాడు చేయుట అంత మంచిది కాదు. ఈ విధముగా నిల్వ యున్న బియ్యము, కందిపప్పు, నూనె మున్నగునవి ఇటీవల సంభవించిన తుఫాను ప్రాంతములకు తరలించి అచ్చట గల పేద వారికి పంచిపెట్టినట్లయితే మంచిదని మనవి చేస్తూ యున్నాను.

పి. బాబోజి, అంబేద్కర్ నగర్, పన్నెంచింతలపూడి (తూ॥గో॥)

బాధాకరం

అయ్యా, మన ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి గౌ॥ శ్రీ రామారావు గారికి జంతు ప్రదర్శనశాలలో వున్న ఆడ ఏనుగు రత్నమాల రెండుసార్లు పూలమాలవేయడానికి నిరాకరించింది. ఈ సంఘటన నాకు చాలాబాధకరముగా నున్నది. మన ముఖ్యమంత్రి "అవతార పురుషుడు". నేను పూలమాల ముఖ్యమంత్రికి వేస్తే భస్మము అవుతానని భయపడి ఏనుగు పూలమాల వేయలేదని నేను అభిప్రాయపడుతున్నాను.

మల్కాపురం గుర్రప్ప, జుమ్మామసీదు వద్ద, నంద్యాల్.

సంతోషం

అయ్యా, ఆంధ్రపత్రికలో ప్రతి రోజు మీరు ప్రచురిస్తున్న 'కరైడో స్కోప్' చాలా బావుంటోంది. ప్రతి రోజు సరికొత్త టాపిక్‌పై ఒక కాప్షన్ రాయడం, అదీ నేటి వెధవ రాజకీయాలకి(నాయకులకి) చెంపపెట్టులా ఉండటం చాలా సంతోషాన్ని కల్గిస్తోంది.

జైన శ్రీనివాస్, ముదిమాణిక్యం, 505530.

తోగుమ్మిలో....

అయ్యా, మా వూరు నందు 7వ తరగతి మాత్రమే స్కూలు కలదు. 8 నుండి చదువు విద్యార్థినీ, విద్యార్థులు మాకుదగ్గరైన 5 కి.మీ దూరముగల కొవ్వూరు పట్టణమునకు వెళ్ళవలెను. తగిన రవాణా సదుపాయం లేదు.

టి. ఎస్. ఆచారి. శ్రీనాగభూషణం కుమారుడు, తోగుమ్మి, (ప. గో.)



ఆయుర్వేద వైద్యాన్ని ప్రోత్సహించాలని విజ్ఞప్తి

పరంగల్, నవంబరు 14 ఆయుర్వేద వైద్యాన్ని ప్రభుత్వం అభివృద్ధిపరచటమే కాదు, ప్రజలు కూడ ఆదరించాలి. అప్పుడే అది తిరిగి ప్రాచీన వైభవ స్థితికి చేరుకుంటుందని భారతీయ వైద్య కేంద్రమండలి సభ్యుడు డా. ప్రతివాది భయంకర శఠకోపాచార్య అన్నారు.

ఇటీవలఇక్కడ జరిగిన ధన్వంతరీ మహోత్సవ సభలో శ్రీ శఠకోపాచార్యులు మాట్లాడుతూ జాతి జీవనానికి పట్టుకొమ్మ అయిన ఆయుర్వేదాన్ని విస్తృతం చేయటం తగదని పేర్కొంటూ ఆయుర్వేద వైద్య కళాశాలలోని బోధనా సిబ్బంది సక్రమంగా, కృషిమంగా ఆయుర్వేద శాస్త్రాన్ని విద్యార్థులకు బోధించాలని, ప్రాచీన ఆయుర్వేద గ్రంథాలను ప్రముఖ వ్యక్తుల చేత పరిష్కరించేటట్లు ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి వుందని, ఇతర వైద్య కళాశాలల్లోని విద్యార్థులకు కల్పిస్తున్నట్టు సౌకర్యాలు ఆయుర్వేద వైద్య విద్యార్థులకు కూడ కల్పించాలని కోరారు.

పేదలకు కూడ అందుబాటులో వుండే విధంగా ఫార్మాసిస్టులు మందులను తయారు చేసినప్పుడే, వైద్యానాన్యాలు కుటుంబ వైద్యంపై విశ్వాసమున్నప్పుడే ప్రజల నుండి ఆయుర్వేదానికి ఆదరణ లభిస్తుందని శ్రీ శఠకోపాచార్య చెప్పారు.

భారతీయ వైద్య కేంద్రమండలికి చెందిన సభ్యుడు డా. దూలగుంట రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ కొండల్లో మారుమూలకు సేకరించే కుంచలను ప్రభుత్వం ప్రోత్సహించాలని, తద్వారా లోగుళేకాక వైద్యులు, ఫార్మాసిస్టులు లాభపడతారని అన్నారు. మారుతున్న కాలాన్ని, బట్టి మనం కూడ ఆయుర్వేదాన్ని అభివృద్ధి చేసికోవలసిన అవసరమైనత్తైనా వుందని రాధాకృష్ణమూర్తి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ఒక చట్టం రూపొందించి ఆయుర్వేద ఇంజక్షన్లను ఆసలు ఆయుర్వేద ఇంజెక్షన్లు కావుపొమ్మని ప్రకటించినా మన రాష్ట్ర ప్రభుత్వం దాన్ని ఎలా అంగీకరించగలిగిందో ఆలోచిస్తే విస్మయం కలుగుతుంది అని కూడ ఆయన చెప్పారు.

లోగాం వివారణే కాదు, లోగాలు రాకుండా ఎలా నిరోధించాలో ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో ఆయుర్వేదం వివరిస్తుందని హైదరాబాద్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ శఠభయ్యశర్మ, చెప్పారు.

ఆయుర్వేద వైద్యంపై నవీన పద్ధతులన్ని అవలంభించకపోవటమే ఆయుర్వేద వైద్యులో వున్న లోపమని డా. రాధాకృష్ణశర్మ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

సభలో డా, ఎం. ఎ. చారి, డా. శ్రీపతి రావు డా. కృష్ణమూర్తిగారలతో పాటు స్థానిక శాసనసభ్యుడు శ్రీ భండారు నాగభూషణరావు కూడా ప్రసంగించారు. భారతీయ వైద్య కేంద్ర మండలి సభ్యులుగా ఎన్నిక అయిన సర్వశ్రీ డా. ప్రతివాది భయంకర శఠకోపాచార్య, డా. దూలగుంట రాధాకృష్ణమూర్తిలను ప్రముఖ ఆయుర్వేద మండల విశ్రేత శ్రీ దేవరకొండ చంద్రమౌళి సన్మానించారు. డా. శ్రీ కృష్ణమూర్తి సభకు అధ్యక్షత వహించారు. (వి)

ఉయ్యూరు కె.సి.పి. సిబ్బందిచే రు.1లక్ష విరాళం

మచిలీపట్నం, నవంబరు 14 కృష్ణాజిల్లా ఉయ్యూరులోని ది. కె. సి. పి. లిమిటెడ్ వారు నూతనంగా నిర్మించిన నర్సరీ గృహ సముదాయమునకు ప్రారంభోత్సవం చేయుటకు

తృతీయ ప్రపంచ హిందీ మహాసభలు: ఒక సమీక్ష

[గత సంచిక తరువాయి]
3

ఈ మహాసభల సందర్భంగా ఎన్నో పత్రికలు ఎందులో స్వయంగా సంస్థలవారు లేదా పత్రికల ప్రత్యేక సంచికలు ప్రచురించగా దక్షిణ భాషలపైనా హిందీ ప్రచారంలో అగ్రగామినా విశ్వవిద్యాలయం దక్షిణ భారత హిందీ ప్రచారసభ (మద్రాసు)గాని దక్షిణ భారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర)గాని దగ్గిఉన్నా మొట్టమొదట పోటీలు తమ పత్రికలలో హిందీ ప్రచార సమాచార్ దక్షిణ ప్రపంచ పూర్ణకుంభ్ పేరిటోనూ ఈ సభలను గురించిన ప్రత్యేక ప్రచారం చెయ్యకపోటం గమనార్హం. సన్నాహక సభలలో సభ్యులుగా వున్నశ్రీ వేమూరి ఆంజనేయులుగారు కూడా ప్రధానమంత్రి నిధి ప్రభుత్వ తమ బాధ్యతలు మూడోదేని తమ బరువు అక్కడ్నించటకు ప్రయత్నం చేయుటంటక్కు చారాయంది ప్రతినిధులు తమ నిరసనను వ్యక్తం చేశారు. అంతేకాక ఒకదశలో సమ్రపిద్ధ హిందీ రచయిత్త సయోధ్యపడ్డలయిన శ్రీ డనేంద్రనాథ్ అశ్క్ అధ్యక్షతతో పేరిక పైకిదిల్లి సమ్మేళన నిర్వాహకులు గనచయిత లను కుక్కలను మూసిపెట్టు మూసారని హిందీ సాహిత్యానికి అధార స్థంభాలయిన సాహిత్యకారులను సక్రమంగా గౌరవించాల్సిన బదిన ఇంగితజ్ఞానం లేకపోటం వివాదకరమని ప్రకటించినప్పుడు సభాప్రాంగణం యాటత్తు ఆయనకు మద్దతుగా కుతూల ధ్వనులతో హోర్మోగి పోయింది.

నిర్ణయాలు

ఈ మహాసభల సందర్భంగా కొన్ని తీర్మానాలు చేయబడ్డాయి. ఐక్యరాజ్య సమితి లోపల అంతర్జాతీయ సదస్సులలోనూ ఉపయోగించే భాషలలో హిందీని కూడా చేర్చాలని ఈ సభలో తీర్మానించారు. ప్రపంచ హిందీ విశ్వవిద్యాలయం వార్ధాలో ఏర్పాటు చేయుటకు నిర్ణయించబడింది. నాలుగవ ప్రపంచ హిందీ మహాసభల స్థల నిర్ణయం చేయుటకు 25 మందితో ఒక కమిటీఏర్పాటు చేయబడింది.

విశేషాలు

(1) భారతదేశంలో జరిగిన మొదటి మూడు ప్రపంచ హిందీ మహాసభలను అఖిల భారత హిందీ ప్రాంతం వారందరు రాష్ట్ర భాషా ప్రచార సమితి వార్ధా వారే నిర్వహించారు.

(2) భారత దేశంలో జరిగిన ఈ రెండు మహాసభలలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి పాల్గొన్నారు

(3) ఈ సభా నిమిత్తం 1080 బస్సెట్లు 1080 బస్సులు 1085 కారులు 4000 బళ్ళులు అద్దెకు తెప్పించబడ్డాయి.

(4) మొత్తం ఖర్చు కోటి రూపాయలవుతుందని అందరూ వేయబడింది. కాని సుమారు కోటిన్నరకు పైగా ఖర్చయిందని అధికారికంగా తెలిసింది

(5) మహాసభల సందర్భంగా వెలువరించిన రెండు ప్రత్యేక సంచికల ముద్రణా వ్యయం 14 లక్షల రూపాయలయింది.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందీ అభిమానులను ఒకచోటికి చేర్చి మూడు రోజుపాటు నిర్విరామంగా సద చర్చల సారాంశాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చి వాటి అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయవలసిన బాధ్యత హిందీ అభిమానులందరిపై వున్నది ఆ విధంగా జరగకపోతే కోటిన్నర రూపాయల వ్యయమే కాకుండా వేలాదిమంది ప్రతినిధుల అమూల్యమైన కాలం విద్యుత్తు బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది.

[అయిపోయింది]

డా. యార్లగడ్డలక్ష్మీప్రసాద్



హిందీ మహాసభలలో సన్మానితులైన ఆంధ్రుడు శ్రీ బాసిరెడ్డి శ్రీమతి మహాదేవివర్మలందు బహుమతి అందుకుంటున్నదృశ్యం.

హైదరాబాద్ ఎంటర్‌ప్రైజెస్

విజయవాడ, నవంబరు 14 హైదరాబాద్ ల్యాంప్స్ లిమిటెడ్ సంస్థను శ్రీ టి. సి. వి. నాయుడు గంగప్ప కేబిల్స్ లిమిటెడ్‌కే ఏర్పాటు చేయబడింది. ఈ సంస్థకు జెనరెక్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ (ఏ పి ఐ డి పి) లిమిటెడ్ దీనికి ఎసోసియేట్ ప్రమోటరులు.

ఇది, బ్రిటన్‌లోని జి. ఇ. సి. (ల్యాంప్స్ అండ్ లైటింగ్) లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారంతో, 50 లక్షలప్లోరిసెంట్ ట్యూబ్ లైట్లు ఉత్పత్తి చేసే వ్యవస్థాపిత సామర్థ్యంతో, ఏర్పాటయిన కొత్త ఉత్పత్తి సంస్థ. ఒక్కొక్కటి రు. 10 చొప్పున తమ్మట్టి షేరులు జారీ చేస్తున్న సందర్భంలో నవంబరు 9 న ఈ సంస్థ పెట్టబడిమార్కెటుకు ప్రవేశించింది. వందా (లేక వాటా) పరిమితి దాటి సమకూరినదనీ, అనుకొన్న దానికన్నా ముందుగానే అందే లూ 12 నయా పైసలు (వాటాలు) అంగీకరించడం ఆపివేయబడుతుందనీ, హైదరాబాద్ ల్యాంప్స్ వీ.సీజింగ్ డైరెక్టరు శ్రీ టి. జి. వినాయ్ తెలియ చేశారని ఒక పత్రికా ప్రకటనలో హైదరాబాద్ ఎంటర్ ప్రయిజెస్ (హైదరాబాద్ ల్యాంప్స్), (ఆంధ్రప్రదేశ్‌పెట్టుబడిదార్ల) ప్రతినిధి తెలియజేశారు.

చీరాల రోడ్ల దుస్థితి

చీరాల, నవంబరు 14 : చీరాల పట్టణం వ్యాపారపరంగా ఎంతో ఉన్నతస్థితిలో ఉన్నా రహదార్ల పరిస్థితి అందుకు అత్యంత భిన్నంగా ఉన్నది. దాదాపు ఒక కోటిరూపాయలు వార్షికాదాయం గల చీరాల మునిసిపాలిటీకి ఈ దయనీయ స్థితి దాపరించటం ఎంతో విచారం కలిగిస్తున్నది.

ఈపురుపాలెం నుండి జాంపేట వరకు గల జి. బి. సి. (గుంటూరు — బాపట్ల — చిన్నగంజాం) రహదారి అత్యంత ప్రధాన్యత గలది. ఈ దారి వెంట నిత్యం వేలాది మోటారు వాహనాలు, రిక్షాలు, సైకిళ్లు ప్రయాణిస్తుంటాయి. ప్రస్తుతం వానవాలతో అటువైపు ప్రయాణించటానికి కూడా వెనుకాడుతున్నారు.

ఇటీవల కురిసిన వర్షాలకు పట్టణంలోని పెద్ద పెద్ద గోతులు పడి తారు కొట్టుకొని పోయి, రాళ్లు కొనలు తేలి కుప్పలు పడి ఉండి వాహనాలు పైర్లు, ట్యూబులు దెబ్బ తినడానికి దోహద పడుతున్నాయి. ప్రకాశం — గుంటూరు జిల్లా కేంద్రాలను కలుపుతూ ఉండే ఈ రహదారి ఇంతహీనస్థితిలో ఉన్నా అధికారులు ఇంతవరకు పట్టించుకొనక పోవడం పొరుపాటు అవ్యక్త పరుస్తున్నది. రోడ్లు భవనాలకు సంబంధించిన కార్యాలయాలు చీరాలలో ఉండి కూడా తాత్కాలిక రిపేర్లు తప్ప శాశ్వత ప్రాతిపదికపై పనులు చేపట్టక పోవడం జరుగుతున్నది. ఈ తాత్కాలిక వారమ్మత్తులతో అధికారులు కాంట్రాక్టర్లు బాగుపడటం తప్ప ప్రజలకు ఉపయోగ పడటంలేదని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

మునిసిపాలిటీకి చెందిన రైల్వే ఫీడర్ రోడ్డు వాడా, శిక్షా పోషణాలయం ఎదుట అనేక ప్రజా పనులకు సంబంధించిన కార్యాలయాలున్న దర్బార్ రోడ్డు వానలు కురిసినపుడు మోకాలు లోతు నీటిలో పడవలు ఉపయోగించాల్సిన స్థితిలో ఉన్నా వర్షపు నీటిని తొలగించటానికి శాశ్వత చర్యల విషయం జాప్యం చేస్తూ ఎప్పటి కప్పుడు తాత్కాలిక చర్యలు తీసుకోవడంద్వారా వేలాది రూపాయల ప్రజా ధనం దుర్వినియోగమవుతున్నది.

గత సంవత్సరం గుంటూరు పబ్లిక్ హెల్త్ ఎంజినీరింగ్‌శాఖ వారికి రు 4.72 లక్షలు మంజూరుచేయటం జరిగిన వాటికి సంబంధించిన సిమెంటు గొట్టాలు మాత్రం కుదేసు సమీపాన దర్శన విస్తాయిగాని పనులు మాత్రం సక్రమంగా జరగటం లేదు. లోపం ఎకడుందో అరం కావటం లేదు. ఒక కోటి రూపాయలు పైచిలుకు ఖర్చు పెట్టినా వాలా కాలంగా నిలిచిపోయింది రక్షిత మంచినీటి పథకం.

వాక్తాకదంబం

"ఎప్పుడూ హరిజనులకేనా ఇళ్ల స్థలాలు! మరి బలహీనవర్గాలమాట ఏమిటి?"

మహబూబ్‌నగర్, నవంబరు 14 : మహబూబ్‌నగర్ దక్షిణ దిశలో హనుమాన్ పూరాలో 36 కుటుంబాలు మిశ్రమ జాతుల వారు ఉన్నారు. అందులో రిక్షాలవారు, కూలీవాళ్ళు, దుకాణాల్లో పనిచేసేవారు ఉన్నారు. వారందరు కలిసి ఫిబ్రవరి 1983లో ఇళ్ల స్థలాల కోసం సంబంధితాధికారుల వద్ద ముప్పది ఆరు మంది బడుగు పేద తరపున అబ్దుల్ రహీం ఒక పత్రం జిల్లా కలెక్టరు వారికి సమర్పించారు. అందరి తరపున సరితీసిన జరిగింది. హౌసింగ్ సర్టిఫికెట్స్ ఇవ్వారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లాలధికారులు సెలవిచ్చారు. అవి నీల్దారు కూడా సుముఖత చూపారు. 8 నెలల మంది ఇప్పుడిస్తాము అప్పుడిస్తామని హామీలు తప్ప కార్యరూపంలో స్థలాలు చూపలేదు. ఇంకా ఇందిరానగర్, జీర్ణమర్రి పూలు పెట్టు స్థలాలు ఎన్నో ఉన్నాయి. ప్రతి మాటకు హరిజనులు, హరిజనులు అంటున్నారు. బడుగు వారికి ఇళ్లస్థలాలు ముందు ముందు ఇస్తానని వాగ్దానాలు చేస్తున్నారు. వారికార్యాలయాల చుట్టు ప్రదక్షిణాలు చేస్తున్నాం. జిల్లాలధికారులు మోక్షం ప్రసాదించరా అని పత్రికా విలేఖరికి ఈ సంగతి చెప్పారు.

రాష్ట్రావతరణ దినోత్సవం

రాష్ట్రావతరణ దినోత్సవ సందర్భంగా కలెక్టరుకార్యాలయంలోని తెలుగుతల్లి కాంస్య విగ్రహానికి జిల్లా సాంస్కృతిక మండలి అధ్యక్షులు, కలెక్టరు శ్రీ ఎస్. బట్టాచార్య, జిల్లాపరిషత్తు చైర్మెన్ పూలమాలలు వేశారు.

సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద వివిధ బ్యాంకులవారు విడుదల చేసిన రు. 6 లక్షల విలువైన రుణ పత్రాలను జిల్లా కలెక్టరు 176 మందికి పంచిపెట్టారు.

ఈ సందర్భంలో 82 మంది హరిజన గిరిజన వర్గాల వారికి ఇళ్ల స్థలాల పట్టాలు పంచిపెట్టారు. మరిన్ని 120 మంది దెనుకబడిన తరగతులవారికి ఇళ్ల స్థలాల పట్టాలు పంచిపెట్టడం జరగవలసి ఉంది. సులాకపారి పంచగలమని హామీలిచ్చారు. ఇదేసందర్భంలో మండలి పరిధిలోని అందుమాడి పల్లి శ్రీనివాసనగర్‌లో 51 కుటుంబాల వారికి మధ్యంతరంగా ఆగిపోయిన ఇళ్లకు సెప్టెంబరు నెలలో అదనపు నుణాలను ఇస్తామని ఆర్. డి. వో. చెప్పారు. కాని ఇంటిలో జాప్యం జరుగుతున్నది.

భువన విజయం

జిల్లా సాంస్కృతిక మండలి తరపున పుర భవనంలో భువన విజయ కార్యక్రమం జరిగింది. అధ్యక్షులుగా జాయింట్ కలెక్టరు శ్రీ పర్విన్ పరాస్ హాజరయినారు. ముఖ్య అతిథులుగా జిల్లాపరిషత్తు చైర్మెన్ శ్రీ గోపాల రెడ్డి, పి.వి.టు కలెక్టరు వెంకటరమణ, రాష్ట్ర సమాచారశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ భాస్కరరావు, ప్రొజెక్టు డైరెక్టర్ దయాకరరావు విచ్చేశారు.

పట్టు పరిశ్రమపై ప్రభుత్వం శీతకన్ను

దేవరకొండ, నవంబరు 14: పట్టుపురుగుల పెంపకానికి ప్రభుత్వం తగు ప్రోత్సాహం చూపక పోవటం వలన రైతులు నిరాశచెందుతున్నారు. దేవరకొండ తాలూకాలోనిసన్నకారు రైతులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రెండుసంవత్సరాల క్రిందట పట్టు పురుగుల పెంపకం పథకం రూపొందించింది. సుమారు ఎకరాల విస్తీర్ణంలో మల్బరీ తోటలు పెంచటానికి నిర్ణయించారు. అందులో భాగంగా రైతులకు ఇళ్లనిర్మించడానికి కొందరు నిపుణులను కూడా పంపారు. కాని ఆర్థిక సహాయం అందజేయటంలో జాప్యం జరుగుతున్నందున రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు తోటల పెంపకాలకు, బావులు తవ్వుకోవడానికి పెట్టుబడులు లేక మరో వైపు తయారయిన పట్టు గూళ్లకు దగ్గరలో కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల హైదరాబాద్‌లో అమ్మవలసి వస్తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పట్టు ఉత్పత్తి పరిశ్రమ ప్రారంభంలో అవసరమైన పరికరాలు సమకూర్చుకునేందుకు మూడు వేల అయిదు వందల రూపాయలు వరకు అవసరమవుతుందనిరైతులు తెలిపారు. ఈ పరిశ్రమలోనుల్లగొండ జిల్లాలోని భువనగిరి, రామన్నపేట తాలూకాలకు విస్తరింప జేయాలని ప్రభుత్వం నిర్ణయించినా ఇంతవరకు అమలుకోసం రాలేదు. ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని రైతులకు సహాయం కలిగించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా దేవరకొండలోని రీలింగు పరిశ్రమలో పని చేసే వారికి ఇచ్చే కూలీవారి వేతనం తక్కువ ఉందని, హిందూపూర్, షాద్‌నగర్ రీలింగు కేంద్రాలలో పనిచేసే వారితో సమానంగా వేతనం ఇచ్చేలా తగిన తగ్గాలా సంక్షేమసంఘం అధ్యక్షుడు శ్రీ బి.రాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. (కం)

చేనేత కార్మికులకు కనీసవేతనం రు. 500 ఉండాలని కార్మికుల విజ్ఞప్తి

ఆదోని నవంబరు 14. చేనేత కార్మికులకు కనీస వేతనం రు 500 వుండాలని చేనేత పరిశ్రమ అభివృద్ధికి కనీసం రూ. 1000 కోట్లు 7వ ప్రణాళికలో కేటాయించి కార్మిక శ్రేయస్సుకు పాటుపడాలని ముఖ్య కేంద్రాలలో చెక్స్‌పెక్టరు చెక్నాల సంస్థలు ఏర్పాటు చేయాలని చేనేత కార్మికుల పిల్లలకు జవుళిమిల్లులో ఉద్యోగ అవకాశం కల్పించాలని కార్మికులను దోచుకొంటూన్న నాయకులకు లాభం చెకూరు రిబేటు స్కీము అమలు చేయడం వెంచిది గాంధి రాష్ట్ర చేనేత కార్మిక మహాసభ కార్యదర్శి శ్రీ శ్రీహరి యమ్మిగనూరులో జరిగిన రాష్ట్ర చేనేత కార్మికుల మహాసభయందు ఇటీవల అన్నారు.

ఆంధ్ర రాష్ట్ర చేనేత కార్మికుల మహాసభ తరపున చేనేత కార్మికుల సమావేశం ఇటీవల యమ్మిగనూరులో జరిగింది. నవకు స్వాతంత్ర్య యోధులు యమ్మిగనూరు చేనేత సహకార సంఘం సభ్యుల ఆసాదియోగులు సవరకు 1 నుండి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు. కోర్కెలను సాధించుకొనుటకు యూనియన్ సమ్మె నోటీసుకూడ ఇచ్చింది.

కార్మికులకు కనీసవేతనం

పవర్ కార్యదర్శి శ్రీ మహాదాని శివరావు అధ్యక్షతవహించారు. పట్టణ టి. యం. ఎస్. అధ్యక్షులు శ్రీ జి. శివదాస్ మాట్లాడుతూ కార్మికులు ఒక శక్తిగా రూపొంది తమ హక్కుల కొరకు పాటుపడాలని కోరారు. శ్రీ మహాపట్ర (సహాయ కార్యదర్శి లారీ సర్వీస్ ఎంప్లాయీస్ యూనియన్) మాట్లాడారు.

400 చేనేతకుటుంబాలు, కార్మికుల దుస్థితి లారీసర్వీసులో పనిచేసే1500 కుటుంబాల వుద్యోగ భద్రత గురించి రాష్ట్ర భారతీయ మజదూర్ సభ శ్రద్ధ వహించి వారి భవిష్యత్తు సుఖమయం చేయుటకు సహాయం చేయాలని శ్రీ యం. భీమరావు కోరారు

ప్రధాన కార్యదర్శి శ్రీ యం. రాములు గప్ప వందన సమర్పణ గావించారు

రాయలసీమ మిల్లుకు ఛాంపియన్‌షిప్ షీల్డు

రాష్ట్ర అవతరణ సందర్భంగా అంబర్ ఫ్యాక్టరీ టోర్నమెంటు ఇక్కడ రాయలసీమ మిల్స్ సందడాబరిగాయి. నవకు తాత్కాలిక కార్మిక డిప్యూటీ కమిషనరు (కర్నూలు) శ్రీ అబ్దుల్ సలాం అధ్యక్షత వహించారు. శ్రీ కె. వి. డి. నాథన్ శ్రీ డి. ఆర్. కె. రావు ప్రసంగించారు

ఫ్యాక్టరీ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టరు శ్రీ పి. వి. వెంకటేశ్వరరావు క్రీడలు— ఇతర సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విజేతలు విజేతలకు బహుమతులనుఅందజేశారు

ఎక్కువ ఆటల పోటీలలో గెలుపొందిన ఆదోని రాయలసీమ మిల్సుకు ఛాంపియన్ షిప్పు షీల్డు బహూకరించడం జరిగింది. శ్రీ హెచ్ యండి. గౌస్ ఆఫీసరును ఉత్తమ క్రీడాకారుడుగ ప్రకటించడం జరిగింది

శ్రీ కె. నారాయణ రావు వందన సమర్పణ గావించారు

కొఠారి మిల్లు కార్మికుల నిరాహార దీక్ష

కొఠారి మిల్లు యాజమాన్యంగతంలో తొలగించిన 37 అప్రెంటిస్ కార్మికులను వెంటనే పని లోనికి తీసుకోవాలని యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాన్ని విడనాడాలని అఖిల భారత యువక సమాఖ్య ఆదోని శాఖ అధ్వర్యన కొఠారి మిలు కార్మికులు నవంబరు 1 నుండి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు. కోర్కెలను సాధించుకొనుటకు యూనియన్ సమ్మె నోటీసుకూడ ఇచ్చారు.

కృతజ్ఞతాభివందనం

ప్రకటనదారులకు మంచి అవకాశం

రోజు రోజుకు సాంఘిక వ్యవస్థ, వివాహ తీరుతెన్నులు మారుతున్నవి. మారుతున్న భావములకు అనుగుణంగా వివాహ సంబంధాల గూర్చి తగు సమాచారము సేకరించుటలో క్లిష్టత, త్రిప్పటు, వ్యయం అధికమవుచున్నవి. వధూవరుల సమాచారము పత్రిక ద్వారా అందజేసుకోవడం వల్ల కొంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు. ఈదృష్టితోనే ఆంధ్ర పత్రిక (దిన పత్రిక) లో వధూవరులకు కూర్చిన ఒక ప్రకటనల వేదికను ప్రచురిస్తున్నాము... మామూలూ అయ్యేఖర్చింపై 50% రాయితీతో అంటే మామూలు సంగ్రహ ప్రకటనలకు లైనుకు రు 6/- ఉ ఖర్చుకు బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3-00 వంతున ఖర్చు చూపుతుంది (లైనులోనుమారు 15-16 అక్షరములు ఇమడగలవు)

నాలుగు లైన్లకు తక్కువ లేకుండా ప్రకటన చేయాలి.

మీ ప్రకటన విషయము + చిత్రములను మనీ ఆర్డరు/డ్రాఫ్టు ద్వారా జతపరచి (బాక్స్ నంబరు కోరు వారు అదనంగా రు 5/- ఉ చెల్లించాలి.)

ఆంధ్రపత్రిక
గాంధీనగరం, విజయవాడ-3
లేదా
బషీర్ బాగ్, హైదరాబాద్-29కు
పంపవచ్చును.

గ్రంథసమీక్ష

యువస్వరాలు (కవితా సంకలనం)

(సంపాదకులు: రాదేయసంచాలకులు, లేఖిస్తి ధర రు. 3.00 లు. ప్రతులకు (1) వి. శిరీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి, సాంస్కృతి సమాఖ్య, రాష్ట్ర కమిటీ, మచ్చ, వయా విజయవాడ —521212. (2) లేఖిస్తి ప్రధాన కార్యదర్శి, సంస్కృతి సమాఖ్య జిల్లా కమిటీ, 10 139, జిల్లాంవాండివీధి, కడప—516001. (3) ఎక్సారే పబ్లిషర్స్, కోల్లూరిపేట్, అనంతపురం 533 202)

ఇది యువ కవుల కవితా సంకలనం. సమాజంలోని ప్రతిస్పందనని తొలగించడానికి పనపడుతూ కవిత్వాన్ని సాధనంగా స్వీకరించడం హర్షదాయకమని ఈ స్వరాలకు సాగతం పలికి జీవితాలా సంపాదకులు అంటున్నారు. ఈ సంకలనంలో కవులు, కవయిత్రులూ కూడా ఉన్నారు. ఎర్రసూరా సమాజంలోని అనేక అవలక్షణాలపై విశ్వంతా కవిత్వం రాశారు. ఇట్లాగే కొంత కాలం రాసుకుంటూ పోతే వీళ్ళకి కొత్తా రహస్యం తెలిసే అవకాశం వుంది. కవిత్వం ఎర్రైనా రాయవచ్చని, దానికి విలువు విలువలేమీలేవని, తెలుగుఅక్షరాలు గుడింతాలతో సహ పనే చాలని ఇందులోని కవితలు చాలా బుజువు చేస్తున్నాయి. రాసిన ప్రతిదీ అచ్చువేసి పాఠకుడి ప్రాణాలితియ్యటం ఏమంత పుండిపని కాదు. దేశంమీదకి పుస్తకాన్ని వదిలేస్తున్నాడు సంపాదకులూ, సంచాలకులూ బాగ్రత్త పరిశీలించుపోతే పుస్తకాలు తూనికరాళ్ళు తూకానికి ఉపకరిస్తాయే తప్ప సాహిత్య పురోగతికి దోహదం చెయ్యవు.

బాలల లోకం (పిల్లల గేయ సంపుటి)

(దొవలపూడి రాధాకృష్ణమూర్తి, వెల రు. 3.00లు. ప్రతులకు దొవ్వలపూడి రాధాకృష్ణమూర్తి, పాతపట్నం—522 124. గుంటూరు జిల్లా)

పిల్లలకోసం ఉద్దేశించి పిల్లలు పాడుకొనేలాగ వీలుగా సరళ పద్యపు భాషలో రాసిన గేయాల సంకలనం ఈ గ్రంథం. ఇందులో పిల్లలకు పనికివచ్చే అనేక నీతులు సూక్తులు బోధలూ ఉన్నాయి. జాతీయ భావాన్ని దేశభక్తిని దేశనాయకుల పట్ల గౌరవాన్ని పెంపొందించటానికి పిల్లలకు అర్థమైన పద్ధతిలో ఈ పాటలున్నాయి.

పూర్వ నైషధము, ఇతర కృతులు

(కాశీభొట్ల సత్యనారాయణ. వెలరు.8.00 ప్రతులకు శ్రీమతి కాశీభొట్ల లక్ష్మి, కేరాఫ్ కాశీభొట్ల సత్యనారాయణ, లెక్చరర్ ఆర్యమహిళా కళాశాల. కాకినాడ.)

నలదమయంతుల పూర్వజన్మకు చెందిన ఇతివృత్తంతో పూర్వనైషధం రాయబడింది. అహూకుడు అహూకి అను విప్రుడు దంపతులు భక్తిపరులు కాగా వారి భక్తిని పరీక్ష పెట్టుటకై ఈశ్వరుడాడిన నాటకము ఈ కావ్యము. ఈశ్వరానుగ్రహ ఫలితంగా వాళ్ళిద్దరూ అంతర్జన్మలో నలదమయంతులుగా అవతరిస్తారు. ఇది కథ. ఈ కథను సత్యనారాయణగారు రసవత్తరంగా నడిపారు. వారి పద్య రచనా నిర్మాణ శిల్పం మెచ్చుకోతగింది. పద్యాన్ని కవిత్వంగా పడుగలిగినకవులు చాలా అరుదుగా కనపడుతున్నారు ఈనాడు. ఉద్బోధనం చేయుంచే పద్యం ఆయన రచనా పాటవానికి మచ్చుతునక.

కాదేదో కాంచని పంకజాత వికస
త్కల్లోలవీ పేరయు
క్రాంచ వ్రాయల పూర్ణచంద్రుపగిదిన్
ధాత్రి నిరాయుక్తమవు

తెలుగు అకాడమీవారి ఐదు పుస్తకాలు

(1) ఆంధ్రప్రదేశ్‌యందు మొక్కలు, వెల రు. 3.75 లు.
(2) సముద్ర జంతు జీవనము, వెల రు. 5.75 లు.
(3) కీటకశాస్త్రం, వెల రు. 2.50 లు.
(4) వాట్టసాగు, వెల రు. 3.25 లు.
(5) కార్మికరంగము, వెల రు. 2.25 లు

ప్రతులకు: తెలుగు అకాడమీ, హిమాయత్‌నగర్, హైదరాబాద్.

(1) ఆచార్య రొళ్ళ శేషగిరిరావు, డా. కొప్పుల హేమాద్రి ఈ గ్రంథ రచయితలు. ఏ మొక్క అవసరంగా ఎలా ఉపయోగపడుతుందో దీనిలో వివరించటం జరిగింది. ప్రతి మొక్కకు వడునామం వృక్షశాస్త్ర రీత్యా సాంకేతిక నామం దాని కుటుంబం మొదలైన వివరాలు ఇవ్వటమే కాక దాని టాక్సానమికల్ వివరణ కూడ ఉంది.

(2) ఈ గ్రంథానికి డాక్టర్ పిల్లపోలి ఎంద్రబాబాబ్ రచయిత, డాక్టర్ పి. రాధాకృష్ణ సంపాదకుడు. గ్రంథంలో సముద్రంలో నివసించేజంతువులు, ఉండే వృక్షాలు, పరిసరాల ఉపయోగ రసాయన ధర్మాలు మొదలైన వివరాలు సముద్ర అగాధాలను మండలాలుగా విభాగించటం అక్కడ పరిస్థితులు, ఇసుక తీరంలో ఉండే జీవనము ఇత్యాదులైన అంశాలు ఉన్నాయి.

(3) ఈ గ్రంథ రచయిత శ్రీ వి.లక్ష్మీనారాయణ. ఈ పుస్తకంలో కీటకాల్లోర్గీకరణ, వాటి పర్ణ కలిగే నష్టాలు, వాటినిఅదుపులో పెట్టేమార్గాలు వివరించబడ్డాయి. కీటకము పీడక నాశకము పొడ్డుమీదేమందు ఉపయోగించేరీతి పెట్టింగులుగా ఒక మంచి ఇన్‌ఫర్‌మేషన్‌టేబుల్ ఈ గ్రంథంలో ఉంది

(4) డా. జి. వెంకటేశ్వర్లు ఈ గ్రంథ రచయిత. మెట్టసాగుపై గురించిన పూర్తి వివరణ ప్రాంతములు, అక్కడ ఎండే ఎంటులు, భూసంరక్షణ, మిశ్రమ ఎంటుల పద్ధతి, ఎరువులు ఎట్లా వాడాలి, కలుపులేసే పద్ధతి, మెట్ట సాగులో కొత్త పద్ధతులు, ఇంకా అనేక అంశాల వివరణ ఈ గ్రంథం. ఉపయుక్తమైన పోటోలు కూడా ఈ గ్రంథంలో అచ్చు వేశారు.

(5) కార్మికరంగం గ్రంథానికి శ్రీ మారాజాగోపాల రెడ్డి రచయిత. కార్మికుల మమస్థలు, కార్మికుల యజమానుల మధ్య సంబంధాలు, మనదేశంలో కార్మిక విధానము, పరిపాలన, కార్మికచట్టాలు, కార్మికసంక్షేమము, పారిశ్రామిక సంస్థల నిర్వహణలో కార్మికులు పాల్గొనడం, వేతనాలు ఆదాయాలు ధరలు ప్రకరణాలు గా విభజించి ఈ గ్రంథంరాయబడింది.

ఒ. స.

పెనుకొండ ఎస్. ఎస్. ఎస్. విద్యార్థుల వితరణ

అనంతపురం, నవంబరు 14 అనంతపురం జిల్లా పెనుకొండ ప్రభుత్వ కళాశాల ఎస్. ఎస్. ఎస్. విద్యార్థుల్లో ప్రోగ్రాం అధికారి శ్రీ వి. కుప్పయ్య నాయుడు నేతృత్వములో రు. 6135లు వసూలు చేసి ఆంధ్రప్రదేశ్ వరద బాధిత సహాయ నిధికి అందజేశారు. ఈ మొత్తంకు డ్రాఫ్టును తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్రీ యం. డి. నారాయణ నాయుడుకు అంద జేసినట్టు ప్రిన్సిపాల్ శ్రీపుల్లాజీరావుతెలియజేస్తున్నారు.

జ్యోతిష్య శాస్త్రనేత్ర సలహా సమాధానాలకు ప్రశ్న పంపువారు జతపరచవలసిన కూపన్

కత్తిరించవలెను.

జనన తేది—సమయం
జనన ప్రదేశం
జననకాల

దశా శేషం సం. నె. రో.

రాశి | అంశ

ప్రశ్న :

పేరు :

ఊరు :

తెలుగు తల్లి వెలుగు పందిరి

(సంకలన కర్త కర్నాటి లింగయ్య. వెల రు. 8.00 లు. ప్రతులకు 2—1—532నల్లకుంట, హైదరాబాద్ 25000 4)

సందర్భ ఏమం సాహితి సమితి హైదరాబాదువారు ప్రచురించిన కవితా సంకలనమిది. దీన్లో తెలుగులో అన్ని రంగాల్లోనూ గతకాలంలో సాధించిన ప్రగతికి నీరాజనం కవిత రూపంలో వివిధ కవులు పట్టారు. తెలుగు పదుల్ని, తెలుగుకవుల్ని, తెలుగుభాషని, గిల పద్యమాధతెలుగిరాజుల్ని, తెలుగు వీరుల్ని, తెలుగు లేఖల్ని కీర్తిని పిలిచి ఒక్కచోటికి తెలుగుకు సంబంధించిన సమస్త విషయాలు స్తోత్రింపబడ్డాయి. కవులు భిన్న రాజులుగా వారికి లభించిన చేర వీరికి వ్యక్తిత్వస్పృహ అహంకారము ఖ్యాతిగా వారికి విగిలేది ఎవరి ఇంటివో కాని తెలుగు కాదు. నదులున్నాయి, పంటపొలాలున్నాయి, పంటకాలువలున్నాయి, పరిశ్రమలున్నాయి, సంపద సమృద్ధిగానుంది. అయితే మనిషున్నాడా? ఈ ప్రశ్నకు సరిగ్గాలా సాధారణం కాకుండా సమాధానం ఆలోచిస్తే తెలుగుజాతి స్పష్టమవుతుంది. కృష్ణదేవరాయలు తుంగభద్రజలాలనిచ్చేటానికి, పెద్దన తెలుగు కవి అని చెప్పటానికి, వీరేశలింగం సంఘ సంస్కర్త అని చెప్పటానికి ఇక్కడ వలసినన్ని పద్యాలున్నవని చెప్పటానికి కలాన్ని కాగితాన్ని వృథా చెయ్యటం వ్యర్థం కాదా!

దివ్య సందేశం

(దివ్య సందేశము అను మిధునాపర్వము ముసునూరు సాంబశివరావుమూర్తి, వెల రు. 5—00లు. ప్రతు కు రచయిత, రాయచంద్రపురము, తూర్పు గోదావరి జిల్లా 533255.

ముసునూరు సాంబశివరావుమూర్తి గారు చారిత్రక పరిశోధకులు. వారు అనేక శిలాత్మ శాసనాలను పరిష్కరించారు. స్వేచ్ఛాపరుని భార్య మరణించినపుడు ఆ దుఃఖమును తకదిగా చెసుకని భార్యభర్తల సంబంధాన్ని గూర్చి ఉన్న సౌహార్దాన్నిగూర్చి రాసిన కావ్యం ఇది. ఈ కావ్యం అరు ఖండాలుగా విభజించబడింది. పరిశిష్టంలో ఎరి కొన్ని పద్యాలున్నాయి. ఈ పద్యాలన్ని జీవనివేదనకు సంబంధించినవి. అధ్యాత్మికత దృష్టిలో మిళ్కుటంగా ఉన్నవారికి ఇది ఆనందాన్నిస్తాయి.

పుట్టి పెరిగి చచ్చు భువిలోని జీవులు
సంతతంబు దాని వింత లేదు
అంతు పొందులేని వింతల జిక్కుట
వింత దోచు మీవుల జంతవుట్టు.

ఇది బలుకు మీద కవిగారి అభిప్రాయం. వోప్పుకొనుట వోప్పుకొనకపోటం పాఠకుడి ఇష్టం.

—టి. ఎల్. కాంతారావు.

తెలుగు అకాడమీవార



నేడే అధ్యాపకుల దర్నా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 14:

తమ కోర్కెల సాధనకై వివిధజిల్లాల నుండి వచ్చిన 500 మంది పైచిలుకు అధ్యాపకులు మంగళవారం రాష్ట్ర సచివాలయం వద్ద ధర్నా జరుపుతారు.

అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మంది ఉపాధ్యాయులచే పంతకాలు చేయబడిన 50 కోర్కెలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు సమర్పించవలసినట్లు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య అధ్యక్షుడు కాసనమండలి సభ్యుడు శ్రీ డి. రామిరెడ్డి సోమవారం ఇక్కడి పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియజేశారు.

ఐక ఉపాధ్యాయ సమాఖ్య కార్యవర్గ సమావేశం ఈ రోజు జరుగుతోందనీ, ప్రభుత్వం తమ కోర్కెలను పరిష్కరించకపోతే డిసెంబర్ మొదటివారం నుండి తమ ఆందోళన కార్యక్రమాన్ని ఏవిధంగా ఉధృతం చేయాలనే విషయాలను ఈ సమావేశంలో నిర్ణయించడం జరుగుతుందని శ్రీ రామిరెడ్డి చెప్పారు.

సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి "ఐక ఉపాధ్యాయ" సంపాదకుడు శ్రీ ఎం. వెంకటరత్నం గూడా పత్రికా విలేకర్లతో సమావేశంలో పాల్గొన్నారు.

తెలుగుదేశంపార్టీ అధికారం చేపట్టి పదిమాసాలు దాటినా ఆపార్టీ ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాల మేరకైనా విద్యారంగంలో సంస్కరణలు తీసుకురావడంలో ప్రభుత్వం మెరుగైన విధానం పైందని పైవాయకులు విమర్శించారు.

అంతేగాక జూలై 15వ తేదీన ప్రభుత్వం "ఫా ట్లా"తో కుదుర్చుకొన్న ఒప్పందం మేరకు 10-15 సంవత్సరాల స్కేళ్ళపై జి. ఓ. లు పదిరోజుల్లో జారీ చేస్తామని చెప్పి కేవలం అగ్రిమెంటును జి. ఓ. లుగా ప్రకటించడమే తప్ప వివరణలతో కూడిన ఉత్తర్వులు విడుదల చేయలేదనీ వియమాల సవరణ సాకులో కాలం మధ్య ఎగిరెగిని తరస్సాంధెన్సు చేస్తూ కాలయాపన చేస్తున్నారనీ వారువిమర్శించారు.

1982 జూలై 18 నుండి సమగ్ర విద్యాబిల్లు అమలులోకి వచ్చినా, అనేక అంశాలపై రూల్స్ తయారీలో ప్రభుత్వం నత్తనడక నడుస్తోందనీ ఫలితంగా ప్రైవేటు యాజమాన్యాలు చేసే అక్రమాలను ప్రభుత్వం అదుపు చేయలేకపోతోందనీ వారు తెలిపారు.

పాఠ్యప్రణాళిక, పరీక్ష విధానంలో సంస్కరణలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదనీ నకిలీ ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు బహిరంగంగా మార్కెట్‌లో విక్రయింపబడుతున్నాయనీ ప్రభుత్వం అదుపు చేయడంలేదనీవారుపేర్కొన్నారు.

1982-83 విద్యా సంవత్సరంలో ఎయిడెడ్ ఉపాధ్యాయులకు రెండు నెలల జీతం బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదనీ, హిందీ ప్లాక్ పోస్టులకు 15 నెలల నుండీ, అభ్యుదయ పాఠశాలల్లో అధ్యాపకులకు గత నెల జీతాలు చెల్లించలేదనీ వారు చెప్పారు. ఇటీవల 14,621 ప్రత్యేక టీచర్ల పోస్టులు, 2,107 స్పెషల్ భాషా పండితుల పోస్టులు ఆతి తక్కువ నిర్ణీత వేతనంపై ప్రభుత్వం నియమిస్తామని ప్రకటించడం వల్ల ఎయిడెడ్ యాజమాన్యం కంటె ప్రభుత్వం పెద్ద దోపిడీ సంస్థగా మారిందనీ వారు నిందించారు.

మధ్యాహ్న భోజన పథకం వైఫల్యానికి ప్రభుత్వ విధానాలే కారణమన్నాడు.

చరిత్రకారుడు, ప్రజాస్వామ్యవాది నెహ్రూ

చండీగడ్, నవంబరు 14:

సంకుచిత ప్రాంతీయ దురభిమానం లక్ష్యంగా పెట్టుకుని మత పరమయిన విశ్వాసాలను అందుకోసం వాడుకోవడం తగదని రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ హెచ్చరించారు. ప్రజలు ముఖ్యంగా పంజాబీలు లౌకికవాదం, సోదరభావం సహనం అనే ఉన్నత మయిన సంప్రదాయాలను విలబెట్టుకోవాలని ఈ విషయంలో గొప్ప మత గురువులను ఆదర్శంగా పెట్టుకోవాలని ఉద్బోధించారు.

అంతర్జాతీయ నెహ్రూ కేంద్రానికి శంకుస్థాపన గావిస్తు, శ్రీజైల్‌సింగ్ శ్రీ నెహ్రూ గొప్పచరిత్ర కారుడు, ప్రజాస్వామ్య వాది, సాహితీవేత్త, మేధావి అని వర్ణించారు. పంజాబ్ ప్రజలు ముఖ్యంగా సిక్కులపట్ల ఆయనకు గల ప్రేమాభిమానాలను గుర్తు చేశారు.

"జీవితాలను ఊతకోత కోసి నందుకు విరసన తెలిపిన శ్రీ నెహ్రూ పంజాబ్‌లోని నాథాజైలులో అవస్థలు పడ్డారు. లౌకికవాదం మానవత్వం, సహనం అయన లక్షణాలు, ఇది పంజాబీలకు ఆదర్శం కాకూడదు. సిక్కుగురువులు ఎన్నో త్యాగాలు గావించారు. ఉన్నత సంప్రదాయాల పరిరక్షణకై వారు ఎంతో సేవచేశారు, సిక్కులు పంజాబ్‌లో ఉన్నా మరెక్కడవున్నా ఈ త్యాగాలను వృథా కానివ్వరాదు" అని ఉద్బోధించారు.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భజన్‌లాల్ ప్రసంగిస్తూ మతంపేరుతో ప్రజల మనసును విషపూరితం చేసేవారిని తన్నిపెట్టి వుండాలని కోరారు, అలా చెయ్యగొట్టి వారు మన గొప్ప గురువులకే ద్రోహం చేసినట్లవుతారని అన్నారు.

కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీజగన్నాథ కౌసల్ ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ గొప్ప ప్రజాస్వామ్య నాయకులలో ఒకరిని అయన ప్రబోధించిన విజ్ఞాన నీతి ఈనాడు ఎంతో అవసరమని భారత్ 101 దేశాలకు నాయకత్వం వహిస్తోందని అన్నారు. ఎం. పి, శ్రీ వి. ఎన్. తివారి మాట్లాడుతూ నెహ్రూ ఉత్తమ లక్షణాలయిన మానవత్వం, శాస్త్రీయదృక్పథం సెక్యులరిజం, ప్రజాస్వామ్యం, విజ్ఞానీతి మనం అర్థం చేసుకోవలసిన ముఖ్యమయిన అంశాలని చెప్పారు.

పౌర మండలి రాష్ట్రపతికి శాలువా బహూకరించారు.

టాండన్, అప్పులకు నెహ్రూ పెలోషిప్

న్యూఢిల్లీ నవంబరు 14:

1983 సంవత్సరానికి ప్రముఖ న్యూరో సర్జన్ డా॥ పి.యన్. టాండన్‌కు, పరిపాలన దక్షుడు శ్రీ సి. యన్. అప్పుకు జవహర్‌లాల్ నెహ్రూ ఫెలోషిప్‌లు ఇచ్చినట్లు జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ ఫండ్ ప్రకటించింది.

డా॥ టాండన్ వయసు 55 ఏళ్ళు. అఖిల భారత వైద్యశాస్త్ర సంస్థలోని న్యూరో సర్జరీ విభాగానికి అధిపతి. పద్మశ్రీతో సహా గతంలో అయనకు అనేక గౌరవాలు లభించాయి.

శ్రీ పి. యన్. అప్పు వయసు 56 ఏళ్ళు, దేశంలో భూ సంస్కరణలపై అయిన అధారిటీ అని చెప్పారు. వాటి అమల్లో అయన చురుగ్గా పాల్గొన్నారు,

హిందూమతంలో అంటరానితనం లేదు

సిమెంట్‌నగర్, నవంబరు 14:

హిందూమతం ఎవరినీ అంటరాని వారిగా పరిగణించదని, అనడంచే వారి లోపాన్ని మతంపై రుద్దడం సరికాదని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతి ఇటీవలిక్కడ అన్నారు.

న్యాయమూర్తి శ్రీ చౌదరి ఇటీవల విశాఖపట్నంలో మాట్లాడుతూ ఇతర మతాలన్నీ సోదర భావాన్ని, సమానత్వాన్ని బోధిస్తూ వుండగా హిందూ మతంలో మాత్రం సామరస్యం కనపడదని అన్నట్లుగా వార్త వచ్చింది ఈ వార్తను కంచి పీఠాది దృష్టికి తీసుకురాగా హిందూమతం ఎటువంటి విభేదాలను బోధించలేదని, భేదాలన్నీ వ్యక్తుల మనస్తత్వాన్ని బట్టి వారు సృష్టించుకున్నవేనని స్వామి అన్నారు. ఆర్థికంగా నాలికంగా ఎంతో అభివృద్ధి చెందిన అమెరికాలోను దక్షిణాఫ్రికాలోను నీగ్రో వారినింకా అంటరాని వారిగానే చూస్తున్నారని వారిని శ్వేతజాతీయులు వెలివేస్తున్నారని స్వామి అన్నారు.

ఇజ్రాయల్, అరబ్ దేశాల్లో జరుగుతున్న యుద్ధాలు బాంగ్లాదేశ్‌లో కల్లోలాలు శ్రీలంకలో అల్లర్లు మత సహనాన్ని నూచిస్తున్నాయాలని స్వామి ప్రశ్నించారు. హిందూమతంలో అందరూ సమానమేనని తమ తమ పీఠాలు లేవని అయన స్పష్టం చేశారు.

కర్నూలు-కంచి బస్సు నడపాలి

కర్నూలు, నవంబరు 14:

కర్నూలు-కంచి మధ్య సూపర్‌డీలక్స్ బస్సులేయాలని రైలు-బస్సు ప్రయాణీకుల సంఘం అధ్యక్షులు, కర్నూలు జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి వసుంధరాదేవి ప్రభుత్వాన్ని కోరారు.

స్థానిక బస్సుస్టాండ్‌లో మరుగుదొడ్లు లేవనీ, ఉన్నవాటిని మెరుగు పరచాలనీ, ప్రయాణీకులకు హెచ్చు సౌకర్యాలు కల్పించాలనీ, వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆటోమేటిక్ ఎక్స్‌ఛేంజ్

కర్నూలులో ఆటోమేటిక్ ఎక్స్ఛేంజ్ జూన్ 84 నాటికి పనిచేయగలవని టెలికమూనికేషన్స్ డైరెక్టర్ శ్రీ దశరథ రామయ ఇక్కడ ఆంధ్రపత్రిక విలేకరితో మాట్లాడుతూ అన్నారు.

భవన నిర్మాణం సగం పూర్తయిందని, మిషనరీ రావటమే జరగాలని అయన చెప్పారు. ఇటీవల శ్రీశైలం, మహానంది, నంద్యాల, ఆదోని, కర్నూలు, మంత్రాలయం మున్నగు ప్రదేశాలలో ఎక్స్ఛేంజీలు పని తీరును పర పేక్షించామనీ, అక్కడ పని సంతృప్తి కరంగా జరుగుతోందని, అయన చెప్పారు. తమ శాఖ సిబ్బంది ప్రజలసేవకై ఎంత శ్రమపడి పనిచేస్తున్నప్పటికీ, కొందరికి వారి పనితీరుపై నిర్లక్ష్య వైఖరి ఉండటం విచారకరమని అయన అన్నారు.

కర్నూలు డి. ఇ. టి. శ్రీ డి. ఎస్. మూర్తి, యస్. డి. ఓ. పి. శ్రీనారాయణ మున్నగు అధికార్లతో జిల్లాలలో కొత్తగా స్థాపించబోయేఎక్స్ఛేంజీలగురించిచర్చించామన్నారు.

ప్లాటినం జూబ్లీ భవనం

5లక్షల రూపాయల విలువల ప్లాటినం జూబ్లీ భవనానికి సోమవారం ఇక్కడ ఆంధ్రరాష్ట్రిపుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ టి. వి. వెంకటేశ్ శంకుస్థాపన చేశారు.

కర్నూలు కమిటీ అధ్యక్షులు శ్రీ కె, రామచంద్రారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ భవనసంస్థకు కర్నూలు జిల్లాకలెక్టర్ శ్రీ వి. కె. అగర్వాల్ అధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ చంద్రకాంత్‌షా, రిపూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పాక్టరీస్ శ్రీ వెంకటేశ్వరరావు ఈ సంస్థకు కమిటీ సభ్యులు. శ్రీ డి. అయ పురెడ్డి కార్యదర్శి.

ఈ భవనం ఇండోర్‌గేమ్స్‌కు ఉపయోగిస్తారు, భవననిర్మాణంనకి దాదాపు పూర్తి కాగలదని హామీ ఇచ్చారు.

ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ టి. రవిప్రకాష్, పాల్గొన్నారు.

సహకార వారోత్సవం

కర్నూలులో 30 వ బాంకు సహకార వారోత్సవం సోమవారం జరిగింది. సభకు శ్రీ కాకుగారి రామకృష్ణరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా శ్రీజయసింహ, బాంకు జనరల్ మేనేజర్ శ్రీ సత్యైయ్యనాయుడు, శ్రీ చంద్రభగవాన్, డైరెక్టర్ శ్రీ టి. ఆర్. రెడ్డి సమావేశంలో మాట్లాడారు.

ప్రజలకు బాంకులద్వారా కలిగే సహకారాన్ని పెంపొందింప చేయాలని వారు కోరారు.

తొలుత శ్రీ నరసింహ స్వాగతం పలికారు. శ్రీ సుబ్బయ్య పార్థన చేశారు.

జిల్లాలో 16 మహిళా సహకార సంఘాలున్నాయనీ, అవన్నీసరైన నిధులు లేక మూతపడ్డాయనీ శ్రీ విజయసింహ తెలిపారు.

బాంకు ఉద్యోగులు స్త్రీలతో సహకార సంబంధాలు కలిగి ఉండాలని, బాంకులను ఆర్థికంగా అభివృద్ధి పరచడంలో కృషి చేయాలనీ శ్రీ కాకుగారు రామకృష్ణ కోరారు.

బీడట్, నవంబరు 14:

క్రైస్తవులున్న తూర్పు జీడట్‌పై నేటి తెలంబాడుజాయన వివరీతంగా రాకెట్లు పడ్డాయి. వీటి ప్రేలుళ్ళతో నగరమంతా దద్దరిల్లి పోయింది.

నెహ్రూ జన్మదినోత్సవం

(1 వ పేజీ తరువాయి)

కళాకారులను, బాలలకు సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డులను శ్రీ రాజీవ్‌గాంధీ బహూకరించారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో ప్రముఖ నర్తకి డా॥ వద్యా సుబ్రహ్మణ్యం వున్నారు.

ఇండియా గేట్ వద్ద జరిగిన బాల్ మేలాలో "బాలనెహ్రూ-బాలలు" "మైత్రి-శాంతి" అనే అంశాలపై జరిగిన చిత్రలేఖన పోటీలలో 300 మంది బాలలు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా నెహ్రూ జన్మదినోత్సవం బాలల దినోత్సవంగా పాటింపబడింది.

హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగిన బాలల దినోత్సవంలో 13 పాఠశాలలకు చెందిన వందలాది బాలబాలికలు పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఆనంద గజపతిరాజు క్రిందపేజీలో జరిగిన ఎస్. ఎస్. సి. 7వ తరగతి పరీక్షలలో రాంక్ సంపాదించుకున్న బాలబాలికలకు పతకాలు, మెడిడ్ సర్టిఫికెట్లు బహూకరించారు.

ఏకాత్మతాయజ్ఞంపై ప్రధాని తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 14:

దేశ వ్యాప్తంగా హిందువులలో ఐక్య భావనను పెంపొందించడానికి విశ్వహిందూ పరిషత్ నడుపుతున్న ఏకాత్మతా యజ్ఞాన్ని ప్రధాని శ్రీమతి గాంధీ విమర్శించారు. దేశ సమైక్యత, సంఘీభావానికి ఈ యాత్ర విపత్కరమయినదని అమె అన్నారు.

ఈ యాత్రను పట్టి మతతత్త్వవాదులు నడిపిస్తున్నారని బోట్ క్లబ్ వద్ద జరిగిన సేవాదళ్ కార్యకర్తల అతి పెద్ద ర్యాలీలో ప్రసంగిస్తూ ప్రధాని విమర్శించారు. ఏకాత్మతాయజ్ఞంపై ప్రధాని వ్యాఖ్యానించడం ఇదే ప్రథమం, మతాన్ని రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడమే ఈ యాత్ర ఉద్దేశ్యమని అమె అన్నారు.

పంజాబ్‌లో హింసాకాండ గురించి ప్రస్తావించి, అమాయకులే దీనికి బలవుతున్నారని అమె చెప్పారు. విదేశాలనుంచి మనం ఆర్థిక, రాజకీయ, సైనిక, సాంఘిక ఒత్తిడులు ఎదుర్కొంటున్నామని, భారత దేశం ప్రగతిని, స్వతంత్ర విదానాన్ని సహించలేని విదేశీ శక్తులు అనేకం వున్నాయని ప్రధాని అన్నారు.

ప్రాంతీయ పార్టీల అవిర్భావం దేశ సమైక్యతకు ప్రమాదకరమని శ్రీమతి గాంధి హెచ్చరించారు. ప్రతి రాష్ట్రంలో ఆ రాష్ట్ర భావ, ఆ రాష్ట్ర ప్రయోజనాల పాదనకే పార్టీలు ఏర్పడితే దేశం ఏమయిపోతుందని అమె ప్రశ్నించారు.

ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి, సేవాదళ్, ఇతరపార్టీ అనుబంధ సంస్థల ఇన్‌ఛార్జి గావున్న శ్రీ రాజీవ్‌గాంధి క్లుప్తంగా ప్రసంగిస్తూ, వచ్చేఏడాది ప్రతి గ్రామంలో పది పదిహేనుమంది స్వయం సేవకులు ఏర్పడాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు.

సహకార సిబ్బంది కోర్కెల వారం

నిర్మల్, నవంబరు 14:

ఆంధ్రప్రదేశ్ బాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్‌వారి ఆదేశానుసారము ఆదిలాబాద్ జిల్లాలో అన్ని కోఆపరేటివ్ బాంకు వర్కర్లు తలపెట్టిన కోర్కెల వారము (నవ్మె) విజయ వంతముగా ముగిసిందని జిల్లా ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ కె. గంగారెడ్డి తెల్పారు.

సహకార బాంకులో వ్యవస్థాగత మార్పులు రావాలని మిగిలిపోయిన 401 వ్యవసాయాభివృద్ధి బాంకు ఉద్యోగులను వెంటనే సెంట్రలైజ్ చెయ్యాలని జీత భత్యాలు సర్వీసు నిబంధనలను వెంటనే పరిష్కరించాలని వేతన ఒప్పందములను ప్రొమోషన్‌లు మరియు ఉద్యోగ నియామకాలపై సహకారసంఘము రిజిస్ట్రారు పెట్టిన నిషేధపుత్తర్వులను రద్దు చేయాలని వీటిగురించి ముఖ్యమంత్రి మరియు సహకారశాఖ మాత్యులకు విన్నవములు పంపినా ఇంతవరకు ఎటువంటి సమాధానము రాలేదని నవంబరు 26 వ తారీకున జిల్లా కలెక్టర్‌కు కూడ మహాజరు సమర్పించగలమని ఒకరోజు సమ్మె నిరసన ప్రదర్శనలు జరుపగలమని, శ్రీ గంగారెడ్డి చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే జోక్యం చేసుకొని రాబోవు పరిణామమును అపి తగు పరిష్కారమార్గము చూపించాలని అయన కోరారు. జిల్లాలోని 11 బాంకుల్లోని 120 మంది ఈసమ్మెలో పాల్గొన్నారని అయన తెలియచేశారు.

సఫలు-సమావేశాలు

శ్రీ యాజ్ఞవల్క్య జయంత్యుత్సవాలు సుల్తాన్‌బజార్ నరసింహా మందిరంలో ఉదయం 7 గం. కు యాజ్ఞవల్క్య పూజ, సాయంకాలం 5-30 కు పుష్ప యజ్ఞ వేద పఠనం, సిటీ కాలేజి తెలుగుశాఖ అధ్యక్షులు శ్రీ కె. ఎల్. నరసింహారావు, డాక్టర్ పుల్లెల రామచంద్రుడు, పూర్వోత్తర మీమాంస దాస్కర శ్రీ వీ రేశ్వరశాస్త్రి దోంగ్రే ఉపన్యాసాలు.

* * *

ట్రేడ్‌యూనియన్ ఎడ్యుకేషన్ అనే అంశంపై రైల్వేనిలయం అడిటోరియంలో ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభం. అంతర్జాతీయరవాణా కార్మికుల సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. హోడా ప్రారంభకులు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకులు శ్రీ భార్గవ ప్రసంగిస్తారు.

రాష్ట్రానికి సహాయం అందించడంలో కేంద్రప్రభుత్వ వివక్షత: జనతా విమర్శ

హైదరాబాదు, నవంబర్ 14:

ఆంధ్రప్రదేశ్‌లో వరద బాధితులకు సహాయం అందించడంలో కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపించిందని జనతాపార్టీ రాష్ట్ర సమితి ఆరోపించింది

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇటీవల రాష్ట్రాన్ని సందర్శించిన సమయంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రాన్ని విమర్శిస్తూనే సహాయం కోరుతున్నారని వ్యాఖ్యానించడం వల్ల జనతాపార్టీ రాష్ట్ర సమితి అదివారంనాడు ఒక తీర్మానంలో విరసన వ్యక్తం చేసింది.

కేంద్రంలో ఎవరు అధికారంలో వున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం డిమాండ్ చేసే హక్కు రాష్ట్ర ప్రజలకు వున్నదని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వపు ఆర్థిక, ద్రవ్య విధానాలను విమర్శిస్తూ, బాటిపల్లనే అన్ని విత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని మరొక తీర్మానంలో విమర్శించారు. ఈ పెరుగుదల సమస్యపై ప్రజాభిప్రాయాన్ని సమీకరించి రాష్ట్ర వ్యాప్తంగా అందోళన జరపాలని రాష్ట్ర సమితి పార్టీ విభాగాలను ఆదేశించింది.

రేషను సరుకుల పంపిణీ, వరద బాధితులకు సహాయం పంపిణీ కార్యక్రమం పర్యవేక్షణకు అన్ని స్థాయిలలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సలహా సంఘాలు ఏర్పరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర సమితి కోరింది.

కర్ణాటకలో జనతా ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కాంగ్రెస్ (ఐ) పాల్గొన్న సిగ్గుమాలిన పనులపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఇందువల్ల దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగం కలగడమే గాక, ప్రజలు ఎన్నికల పద్ధతిలోనే విశ్వాసం కోల్పోవచ్చునని రాష్ట్ర సమితి హెచ్చరించింది.

అధ్యక్షునిగా శ్రీ బాబుల్ రెడ్డి

రాష్ట్రశాఖ అధ్యక్షునిగా శ్రీ సి. బాబుల్ రెడ్డి ఎకగ్రీవంగా తిరిగి ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా శ్రీ ఎల్. అహ్మద్ అలిఖాన్ శ్రీ యు. సాంబయ్య ఎన్నికైనారు అసెంబ్లీలో పార్టీ నాయకుడిగా శ్రీ యన్. జైపాల్‌రెడ్డి ఎన్నికైనారు. శ్రీ జి. సి. కొండయ్య కన్వీనర్‌గా ఎన్నికల సంఘం ఏర్పాటైంది.

ఉస్మానియా వైస్ చాన్సలర్‌తో ప్రభుత్వం చర్చ

హైదరాబాదు, నవంబర్ 14:

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విద్యాశాఖ కార్యదర్శి త్వరలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ సయ్యద్ హమీద్ అలీతో చర్చలు జరుపుతారని విద్యా మంత్రి శ్రీ ఆనందగజపతిరాజు చెప్పారు.

సమస్యలు పరిష్కరించాలన్న ఆసక్తితో ప్రభుత్వం వుందని, విశ్వవిద్యాలయంలో సంఘటనలను తాము తెలుసుకుంటూనే వున్నామని మంత్రి చెప్పారు, ఉపకార వేతనాలు ఒకే విధంగా వుండేట్లు చూడాలని ప్రభుత్వము అనుకుంటున్నదని అయితే అందరికీ ఉపకార వేతనాలు ఇవ్వడం ప్రభుత్వానికి సాధ్యపడదని శ్రీ ఆనంద గజపతిరాజు అన్నారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులితోఒక సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలలో మొదటి సంవత్సరం కోర్సులకు విద్యార్థులను చేర్చుకోవడాన్ని ఈఏడాది అరికట్టాలంటే రూ 4 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

పిల్లలనుబావిలోకిత్రోసి తానుకూడా దూకి చనిపోయిన తల్లి

ఆదోని, నవంబరు 14:

సుమారు 25 సం, వయసుగల శకుంతలమ్మ తన విడ్డ వెంకట సరస్వమ్మను రెండేండ్ల కొడుకు విష్ణువర్ధనరెడ్డిని బావిలో పడేసి ఆ పిదపతాను దూకింది. ఈ సంఘటన 12వ తేదీన కొత్తపేట పోలీసు కాణా పరిధిలోని రోడూర్ గ్రామంలో జరిగింది. వారి విషయమై తీసిన పిదప వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. సూరిబాబు వారు చనిపోయినట్లు తెలిపారు.

ఆ గ్రామవాసి రోడూర్ మరెగౌడ్ రెండవభార్య శకుంతలమ్మ అతని మొదటి భార్య చనిపోయింది. అమె శకుంతలమ్మను అప్పుడప్పుడు అవహించేదని దాని వలితమే ఈ దుర్ఘటన అని అనుకుంటున్నట్లు చెప్పారు. [కం]

వెండి, బంగారు ధరలు

హైదరాబాదు, నవంబరు 14:

వెండి అరకిలో ధర	రు.	3525.00
మంగళవు ధర	రు.	3550.00
స్టాండర్డు బంగారం	రు.	1885.00
మంగళవు ధర	రు.	1880.00
22 కారట్ల బంగారం	రు.	1728.00
మంగళవు ధర	రు.	1723.00

బయోగాస్ తయారీకి కొత్త పద్ధతి

న్యూఢిల్లీ, నవంబరు 14:

పశువులకు వృధాగా ప్రవహిస్తున్న డిస్టిలరీ వేస్టులనుంచి బయోగ్యాస్ తయారుచేసే నూతన ప్రక్రియను ఇక్కడి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ. ఐ. టి) శాస్త్రజ్ఞులు రూపొందించారు.

ఈ ఐ. ఐ. టి. లో బి ఐ యో కెమికల్ రీసర్చ్ సెంటర్‌లో వారు ప్రదర్శనాత్మకంగా ఏర్పాటు చేసిన కర్మాగారంలో డిస్టిలరీలు విడుదలచేసే ప్రతిటిటరు వేస్టునుంచి 45 లీటర్ల బయోగ్యాస్ ఇంధనం తయారవుతోంది. గత కొద్దిరోజులుగా ఈ కర్మాగారం ఆగకుండా పనిచేస్తోంది.

దేశంలో 141 డిస్టిలరీలు ఉన్నాయి. అవి ఎటా 6000 మిలియన్‌ల వేస్టు (వ్యర్థపదార్థాలు)ను విడుదల చేస్తూ ఉంటాయి. దీన్నింతా, బయోగ్యాస్ (మిథేన్)గా మారిస్తే, ఆ డిస్టిలరీల కవసరమైన విద్యుత్ పూర్తిగా లభ్యం కావడమేగాక, అదనంగా ఇతరప్రాంతాలకు కూడా బయోగ్యాస్ లభ్యమవుతుందని అరోరా సెంటర్ ప్రధానాధికారి డా. టి. కె. ఘోష్ తెలియచేశారు.

పశువులను నేలను విపరీతంగా కలుషితం చేసే ఈ డిస్టిలరీల వేస్టునుంచి బయోగ్యాస్ తయారు చేసే సాంకేతిక నైపుణ్యాన్ని దేశంలోరూపొందించడం ఇదే ప్రథమం.

ఈ వేస్టును బయోగ్యాస్‌గా మార్చడానికి ప్రత్యేకంగా రూపొందించిన సూక్ష్మజీవులను వాడు ఉపయోగిస్తున్నారు, అవి ఈ వేస్టును తిని మొదట పత్తి ఎనిడ్స్‌గాను, తరువాత మిథేన్‌గాను మారుస్తాయి. ఆ విధంగా అది రెండు దశలలో బయోగ్యాస్‌గా మారుతుంది. ఇందులో ఆ సూక్ష్మజీవుల లోని కొన్ని కణాలను స్తబ్దంచేస్తాయి.

మొదట్లో సమీపంలోగల దవురాలా సుగర్‌వర్క్స్ వద్దగల డిస్టిలరీలో ఒక కర్మాగారాన్ని 18 నెలల్రక్రితంఏర్పాటు చేసి ఈ ప్రక్రియను వాడుకలోకి తెచ్చారు. తరువాత ఇక్కడి ఐ. ఐ. టి. లో దానిని మరింత అభివృద్ధి పరచి నెలకొల్పారు.

ఇలాచేయగా ఆ వేస్టునుంచి 70 శాతం కాలుష్యాలు తొలగిపోతాయి. ఆ మిగతా ద్రవపదార్థాన్ని నదులలోకి విడిచినా, చెరువు పొలాలకు పెట్టినా ఇబ్బంది ఉండదు అని డా॥ ఘోష్ చెప్పారు.

రోజుకు లక్ష లీటర్ల ఆల్కహాల్ తయారుచేసే డిస్టిలరీలో బయోగ్యాస్ రూపంలో 8,60,000 మెగా జూల్స్ (ఎం. జె.)ల ఉష్ణశక్తి తయారవుతుందనీ, అది ఆ డిస్టిలరీకి అవసరమైన ఉష్ణశక్తి కన్నా అధికమని అయన వివరించారు. ఈ ప్రక్రియలో నత్రజని, పొటాషియం ఉప ఉత్పత్తులుగా పొందవచ్చునని, అవి ఎరువులుగా వాడకానికి ఉపయోగిస్తాయని చెప్పారు.

ఏ డిస్టిలరీ కోరినా ఈ ప్రక్రియను అందచేయగలమన్నారు. లక్ష లీటర్ల ఆల్కహాలు తయారు చేసే డిస్టిలరీ ఇలాంటి బయోగ్యాస్ ప్లాంట్ నెలకొల్పాలంటే రూ 19 లక్షలు విడుదల అయిందని, ఒకటి రెండు రోజులలో పని ప్రారంభంకాగలదని చెప్పారు.

ప్రారంభంలో సంగారెడ్డి పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ దుర్గయ్య స్వాగతం పలికారు. కౌన్సిలర్ శ్రీ చంద్రశేఖర్ వందన సమర్పణ చేశారు.

బి. ఇడిల, తెలుగు పండితుల రిక్రూట్‌మెంట్

జిల్లాలో బి. ఇడి. ట్రెయినింగు పొందిన ఉపాధ్యాయుల, తెలుగు పండితుల రిక్రూట్‌మెంట్ బోర్డు ఎత్తున జరుగుతోందని జిల్లా ఉద్యోగ సాధన కేంద్రం అధికారి మహమ్మద్ ఇబ్రహీంఖాన్ తెలియచేశారు.

ఇక్కడపేర్లు నమోదు చేయించుకున్న అందరి పేర్లను జిల్లా విద్యాశాఖాధికారికి పంపామని చెప్పారు. ట్రెయినింగు పొందక పోయిన ఉపాధ్యాయ పదవులు వియామకానికి పరిశీలించమని కోరుతూ కొందరు సీనియర్ పట్టభద్రుల పేర్లు కూడా పంపామన్నారు. ఈ నెల 26న జరిగే పోటీ పరీక్షలకు తమ పేర్ల నమోదు చేయించుకోడానికి వారంలో జిల్లా విద్యాధికారినో, జిల్లా ఉద్యోగసాధక కేంద్రాన్ని కలుసుకోవాలన్నారు.

ఈ టెస్ట్‌ల్లో గెలుపెవరిదో

అహ్మదాబాదు, నవంబర్ 14:

భారత్ వెస్టిండీస్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న 3 వ క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లో సోమవారం నాడు ఆట ముగిసే వేళకు వెస్టిండీస్ జట్టు 2 వ ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి

సమాచార పౌర సంబంధాలశాఖ సిబ్బందికి శిక్షణ తరగతులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 14:

రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ సిబ్బందికి శిక్షణాతరగతులు నిర్వహించనున్నట్లు సమాచార, సాంస్కృతిక వ్యవహారాలశాఖ కమిషనర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ వెల్లడించారు. భవన్స్ రిసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ డివిజన్ ఆధ్వర్యాన "మార్కెటింగ్ నిర్వహణలో కొత్త దృక్పథం" అనే రెండు రోజుల పునశ్చరణ తరగతులకు ఆదివారం ఆయన ఇక్కడి ప్రారంభోత్సవం జరిపారు.

సమాచారశాఖ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించడంలో భారతీయ విద్యాభవన్ సహకరించాలని ఆయన కోరారు. మార్కెటింగ్, ప్రజారాల ప్రాముఖ్యం నానాటా పెరుగుతున్నదని, వీటిపైనే పారిశ్రామిక ఉత్పత్తుల విజయం ఆధారపడి వుందని ఆయన అన్నారు. ఈ కోర్సుకు ప్రభుత్వ, ప్రయివేటురంగాల సంస్థల నుంచి 30 మంది ఎగ్జిక్యూటివ్‌లు హాజరయ్యారు.

భారతీయ విద్యాభవన్ హైదరాబాదు కేంద్రం కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ ఎం. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. భవన్స్ కమ్యూనికేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. హెచ్. దేశాయ్ స్వాగతం చెప్పారు.

ఆమంచెర్ల రామారావు మృతి

నెలూరు, నవంబరు 14:

స్వాతంత్రయోధుడు శ్రీ ఆమంచర్ల రామారావు గత ఆదివారం చనిపోయారు. వీరికి నలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

గోడకూలి నలుగురు విద్యార్థుల మృతి

వరంగల్, నవంబరు 14:

ఇక్కడికి 5 కిలో మీటర్ల దూరంలోని రంగాయపేటలో గల ఒక పాఠశాల సమీపంలో గోడకూలి నలుగురు బాలురు మరణించారు. వీరంతా ఎడెనిమిదేళ్ళ వయసువారు. ఈ ప్రమాదం శుక్రవారం సాయంత్రం సంభవించింది. తీవ్రంగా గాయపడిన రమేష్ అనే మరో అబ్బాయిని వరంగల్ ఎం. జి. ఎం. ఆస్పత్రిలో చేర్చారు.

వీరంతా ఎరాద విద్యానిలయంలో చదువుతున్నారని, పాఠశాలకు వెళుతూ వుండగా కోవలో కొత్తగా కడుతున్న ఒక గోడ కూలిపోయిందని డి. ఎస్. పి. శ్రీ ఈశ్వరరెడ్డి తెలియజేశారు. (వి)

గిరిజన యువకుని ఆత్మహత్య

నిర్మల్, నవంబరు 14:

నిర్మల్ తాలూకాలోని మహాదేవ్ సీతాంగ్ వారి కర్మాగారములో పనిచేస్తున్న మహారాష్ట్ర నివాసి శ్రీ చౌవాన్ మంగు (35) అనే గిరిజన యువకుని శవము కంచరి చెరువులో కనుగొన్నారు. శవము కుళ్ళిపోయినట్లు తెలిసింది. ఇతను గత కొన్నిరోజుల క్రితం ఇంటినుండి వెళ్ళిపోయినట్లు తెలిసింది. ఇతను గత కొన్ని రోజుల క్రితం ఇంటినుండి వెళ్ళిపోయినట్లు ఆతనివెంట ఇంకో వ్యక్తుడు కూడ వున్నాడని ఆతని భార్య తెలియటం లేదని మంగు భార్య తెల్పింది. పోలీసులు శవమును పరీక్షకు పంపి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహబూబ్ నగర్‌లో పేదలకు రుణాలు

మహబూబ్‌నగర్, నవంబరు 14:

మహబూబ్‌నగర్ టౌన్‌హాల్లో ఇటీవల బలహీనవర్గాల సంక్షేమ దినోత్సవం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర సమాచార ప్రసారశాఖ ఉపమంత్రి శ్రీ మల్లికార్జున్ అధ్యక్షత వహించారు. కేంద్ర అర్థికశాఖ ఉపమంత్రి శ్రీ జనార్దన పూజారి కొడంగల్ తాలూకా గ్రామ ప్రాంతాలకు చెందిన 938 మంది బలహీనవర్గాలవారికి సుమారు రూ. 19 లక్షలు ఋణాల మంజూరీ పత్రాలు ఇచ్చారు. మహబూబ్‌నగర్ సమితి ప్రాంతాలకు చెందిన 1200 మందికి రూ. 65 లక్షల మొరకు మంజూరీ పత్రాలు అందజేశారు. రూ. 5 వేలలోపు ఋణాలకు జామీను అవసరంలేదని అలా ఇవ్వని దాంతులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

1983 లో 5 వేల బ్లాకులలోని పేదల అభివృద్ధికై రూ. 250 కోట్లు విడుదల చేయడం జరిగిందని దాంతుల సిబ్బంది సదావగాహనతో సోదరభావంతో పేదల అభ్యున్నతికై పాటుపడాలని కేంద్రమంత్రి కోరారు. (కం)

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అస్సాంలోని పంచరత్నపద్ద బ్రహ్మపుత్రనదిపై మూడవ వంతెనకు ఈ నెల 11 న శంకుస్థాపన చేసినప్పటి ఫొటో.

ఆళ్లగడ్డ తాలూకాలో నిత్యావసర సరుకుల సరఫరా ఏర్పాట్లు

ఆళ్లగడ్డ, నవంబర్ 14:

తాలూకా ఆహార ధాన్యాల సరఫరా సలహా సంఘ సమావేశం సంధ్యాల ఆర్. డి. ఓ, శ్రీ సూర్యప్రసాద్ అధ్యక్షతన జరిగింది. తహశీలుదారు శ్రీ శివప్రసాద్ నిత్యావసర సరుకుల సరఫరా వివరాలు తెలిపారు. పౌరసరఫరాల డిప్యూటీ తహశీలుదారు శ్రీ వీరారెడ్డి అయ్యగ్రామాల అవసరాలు వివరించారు. ప్రతినెల ముందుగానే రెక్కవేసుకుని క్రమ పద్ధతిలో సరఫరా బేయాలని సభ్యులు కోరారు.

పెండ్లి ముందు, తర్వాత



వ్యక్తిగతగుప్తయోగము లకు తాత్కాలికమైన ఆటంకములు జీవితంలో ఆరోగ్యమునకు, యవ్వనమునకు ఉత్తేజము అత్యవసరము.

భారతీయ ప్రఖ్యాతి నిక్కస్పెషలిస్ట్ Dr. RAI (GOVT. RECOGNISED) B.Sc. నెలకు 1 నుండి 5 వరకు ఆదివారం సెలవు లేదు.

రాయ్ మెడికల్ హాల్ ESTD (1950) మనోహర్ టాకీస్ వద్ద సికింద్రాబాద్-3 Ph. 767955

సాహిత్య మాస పత్రిక భారతి త్వరలో దర్శనమిస్తుంది.

మార్కెటింగ్ సంపాలు ఇక నాయకుల చేతులలోనే

నల్గొండ, నవంబరు 14:

నల్గొండ జిల్లాలో గల సహకార మార్కెటింగ్ సొసైటీలలోను, జిల్లాసహకార మార్కెట్, సూపర్‌బజార్‌లలో పని చేస్తున్న సహకారశాఖ ఉద్యోగులను ప్రభుత్వం ఉపసంహరించుకొనుట ద్వారా ఆయా సంఘాల అనధికార చైర్మన్‌లు మొత్తం అర్థికపరమైన బాధ్యతలను నిర్వహించవలసి వుంటుంది.

ప్రభుత్వ ఉద్యోగులుంటేనే సత్తనడతతో పనిచేసే సంఘాలు ఇక నాయకుల చెతుల్లో నడుస్తే "నాటక సంఘాలుగా" మారి నామరూపాలు లేకుండా పోతాయని సహకార సంఘాల సర్వసభ్యులు బాధపోవుచున్నారు. తాము తమ బాటాధనమును చెల్లించమని కోరుతామని వారు చెపుతున్నారు.

కొన్ని లక్షల రూపాయలతో వ్యాపారం చేసే సంస్థలకు విధానాల రూపకల్పన బాధ్యతయే చైర్మన్‌కు వుండాలిగాని, మొత్తం అర్థికపరమైన నిత్య వ్యాపారాలను చైర్మన్‌లను నిర్వహించుట మనేది సంఘాల అసర్థానికి దారితీస్తుందని వారంటున్నారు.

మేనేజరుగా ప్రభుత్వ అధికారివుంటేనే కొంతవరకు మేలుంటుందని వాటాదార్లు భావిస్తున్నారు. వంటాయతీసమితి అధ్యక్షునికి మండలాధికారి ఎంత ముఖ్యమో అలాగే సహకార సంఘాల చైర్మన్‌కు ప్రభుత్వ శాఖల మేనేజర్లు అవసరము చాలా వుంటుంది, అట్టిది ఈ మేనేజర్లను ఉపసంహరించుకొని, చైర్మన్‌కు అర్థికపరమైన బాధ్యత అప్పగించుటకు కేవలం రాజకీయపరమైన ఆలోచనే అని వినియోగదార్లు విమర్శిస్తున్నారు. చైర్మన్ నియమించుకున్న గుమస్తాలు కాని, మేనేజర్లు కాని కేవలం కమిటీకే బాధ్యత వహిస్తారు. కాని ప్రభుత్వపరంగా నియమించిన మేనేజర్లు ఇటు ప్రభుత్వానికి, అటు కమిటీకి బాధ్యత కల్గి వుంటున్నారు కాబట్టి, ప్రభుత్వపరమైన మేనేజర్లను కొనసాగించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు. (వి)

ఏలాంటి యిబ్బందులున్నాయని మంత్రి అడిగి తెలుసుకున్నారు.

ఖాదీ కమీషన్ ఖాదీ బోర్డుకు రు. 4 కోట్లు కేటాయించిందని మంత్రి వెల్లడించారు. (వం)

మంగళగూరులో క్షేత్ర దినోత్సవం

హిందూపురం, నవంబరు 14:

హిందూపురం తాలూకా నులుగూడు గ్రామం కొలాల్లో సిండికేట్ బ్యాంక్ (హిందూపురం) అధ్వర్యాన 20 సూత్రాలు పథకం క్రింద పెట్ట పాగు కార్యక్రమంలో కె. ఎల్. 24 పేరుతెనగ క్షేత్ర దినోత్సవం జరిగింది. కార్యక్రమానికి హిందూపురం సమితి ప్రెసిడెంట్ శ్రీ జూదిలి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ రెడ్డప్పరెడ్డి, అనంతపురం అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ శ్రీ యం. శంకరయ్య, అనంతపురం జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ సిండికేట్ బాంక్ అధికారి శ్రీ వి. రామారావు, వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ బాసుదేవరెడ్డి ప్రధాన అతిథులుగా విచ్చేశారు. అహ్వానితులందరికి సిండికేట్ బాంక్ మేనేజర్ శ్రీ అమృతరెడ్డి స్వాగతం తెలిపారు. వంటపొలాల్లో ఇలా పథకం ఏర్పాటుచేయడం తొలిసారిగా ప్రారంభించడం చాలా బాగుందని శ్రీ రెడ్డప్పరెడ్డి చెప్పారు. సిండికేట్ బాంక్ వారు 1964 సంవత్సరంలోనే తొలిసారిగా వ్యవసాయ పరిశోధనలకు, వ్యవసాయాభివృద్ధికి డబ్బు అప్పుయివ్వడం ప్రారంభించిందని, తర్వాత బ్యాంకు జాతీయం చేయబడిందని. కొన్ని బాంకులు పెద్ద పెద్ద పరిశ్రమలకు మాత్రమే అప్పులిస్తున్నవని, కానీ సిండికేట్ బాంకు వ్యవసాయాభివృద్ధికి తప్పక సాయం చేస్తుందని. శ్రీ వి. రామారావు తెలియజేశారు జాయింట్ డైరెక్టర్ శ్రీ శంకరరావు ప్రసంగించారు. వర్షాలు లేనందున యీ ప్రాంతంలో పెట్టపంటను గూర్చి రైతులు ధైర్యం చేయలేక పోతున్న సందర్భంలో ఐదెకరాల పొలంవున్న హరిజన రైతు శ్రీ సుంకన్నకు సిండికేట్ బాంక్ వారు ఒక ఎకరానికి వేరుశెనగ కాయితానికి అర్థిక సహాయంచేయడం, అతని కృషి పలించి చక్కనిపంట రావడం గురించి పలువురు తమహర్షం వెలిబుచ్చారు. పలుగూడు పౌరం క్లినిక్ అసిస్టెంట్ శ్రీ రామకృష్ణారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

లెప్రోస్కోపిక్ శిబిరం

పలమనేరు, నవంబర్ 14:

చిత్తూరుజిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అబ్దుల్‌సలామే అధ్యక్షతలో స్థానిక రోటరీ క్లబ్బువారి సహకారంతో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల శ్రీలంక లెప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సా శిబిరం నిర్వహించారు.

సర్జన్ డాక్టర్ కె. రవీంద్రనాయక్ వైద్యబృందము 81 మందికి శస్త్ర చికిత్సలు చేశారు.

చికిత్స పొందినవారికి, వారితోపాటు వచ్చినవారికి పలమనేరు రోటరీ క్లబ్బు వారు ఉచిత భోజన, వసతి సౌకర్యము కలుగజేశారు. కేసు 1 కి రూ. 145 లు ప్రభుత్వ పారితోషికము లభించింది.

డాక్టర్ హరనాథగుప్త, సుబ్బారాయుడు రోటరీ అధ్యక్షులు శ్రీ కుమారస్వామి కార్యదర్శి శ్రీ జయరామెట్టి ప్రభృతులు శిబిర నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.

భార్యపై ఏసిడ్ పోసినందుకు 7 ఏళ్ళ శిక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 14:

భార్యపై ఏసిడ్‌పర్లిసందువ అమె నెని, కన్ను పోగొట్టి కొని అంధవికారంగా తయారయిందుకు కారకులైన దుగ్గిరాలకు చెందిన 23 సంవత్సరాల యువకునికి 7 సంవత్సరాల శిక్ష విధించారు. మొదటి అదనపు సెషన్స్‌జడ్జి శ్రీ వై. వెంకటాచలం తీర్పు ఖర్చు నిమిత్తానికి చేయు రూపాయల జరిమానా కూడా చేసి, ఆ మొత్తాన్ని భార్యకు ఇవ్వ వలిసినదిగా చెల్లించమని ఆదేశించారు.

నిందితుడు రావూరి శ్రీనివాస రావు విజయను 10 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. అమె ప్రతిష్ఠత్వంపై అనుమానం కల్గి వేధించడం ప్రారంభించాడు. అతని వేధింపులకు విసుగు చెంది తెనాలిసమీపంలోని శనమని గ్రామంలో తల్లితో కలసి విజయ నివసిస్తున్నది. నిందితుడు శనమని కూడా వెళ్లి అమెను బాధిస్తుండేవాడు.

మార్చి 26, 1981 వ తేదీన అమె ఆ రాత్రియట నిద్రపోతూండగా నిందితుడు వచ్చి అమె ముఖంపై ఏసిడ్‌చల్లాడు. ఆ దుశ్చర్య ఫలితంగా అమె ఎడమప్రక్క నెని, కన్నులను తొలగింపబడి వచ్చింది. అమె అంధవికారంగా తయారయి, కొంతకాలం మాటను కూడా కోల్పోవలసి వచ్చింది. ఇతరుల సహాయం లేకుండా నడవటం, తినడం గూడా చేయలేక పోతున్నది.

అటువంటి గాయాలతో బ్రతకడం కన్నా మరణం మేలని, అట్టి దుశ్చర్యను బహిర్గతమయిన నిందితుడు ఎట్టి జాలికిగూడా అర్హుడు కాదని తీర్పు చెప్పుతూ న్యాయమూర్తి పేర్కొన్నారు.

ముగ్గురు డాక్టర్లతో సహా 10 మంది సాక్ష్యాలను ప్రాసిక్యూటర్ పరిశీలించారు. ప్రభుత్వం తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ టి. రాజారావు వాదించారు.

పోరాటాలు ఆపాలి: లెబనాన్‌లో అన్ని పక్షాలకు భద్రతామండలి విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 14:

సంఘర్షణలు చెలరేగే విధివిధానాలు శాంతియుతంగా విభేదాలను పరిష్కారం చేసుకోవలసిందిగా ఉత్తర లెబనాన్‌లో అందరికీ భద్రతా మండలి విజ్ఞప్తి చేసింది. మండలి అధ్యక్షులు శ్రీ విక్టర్ జె. గాస్ ఒక సమావేశంలో ఈ అధ్యర్థన చేశారు. లెబనాన్‌లో సమితి శాంతి దళం ఉనికి పొడిగిస్తూ మండలి ఆదేశించిన సందర్భంగా ఈ సమావేశం జరిగింది.

లెబనాన్‌లో ఇటీవలి పరిణామాల పట్ల మండలి ఆందోళన వ్యక్తపరచింది. అపార ప్రాణనష్టం సంభవించడం పట్ల విచారం వెలిబుచ్చింది.

రష్యా, సిరియాలు ఒకవైపు, అమెరికా ఇజ్రాయిల్‌లు మరోవైపు వుండి పరస్పరం ఈ సమావేశంలో తీవ్రంగా వాదించుకున్నాయి.

లెబనీస్ రాజకీయ సంఘం లెబనాన్‌లో సంస్కరణలపై వత్రాన్ని రూపొందించేందుకు పన్నాహాలుగావిస్తున్నది. జాతీయ సామరస్య సమావేశానికి చర్చనీయాంశాలను ఈ సంఘం ఖరారు చేయవలసి వున్నది. ఈ పత్రం 10 వ తేదీన ఖరారయింది. వివిధ పార్టీల నాయకులకు దీనిని వివేదిస్తారు. సామరస్య చర్యలకు తదుపరి తేదీ ఇంకా నిర్ణయించలేదు.

డిసెంబర్ 5 న తదుపరి సమావేశం జరగాలని రాజకీయ సంఘం వర్గాల వారు సూచిస్తున్నారు, అప్పటికి లెబనాన్ అధ్యక్షులు శ్రీ గెమయెల్ అమెరికా అధ్యక్షునితో సంప్రతింపులు జరపడం పూర్తవుతుంది.

బైరవానితిప్ప ప్రాజెక్టు ఆయకట్టు పైర్లకు నీటి సప్లయ్‌కై విజ్ఞప్తి

రాయదుర్గం, నవంబరు 14:

భైరవనితిప్ప ప్రాజెక్టు క్రింద రాయదుర్గం తాలూకాలోని ఆయకట్టులో వున్న పైర్లు నీరు లేక ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని, కనుక ప్రభుత్వమే రిజర్వాయర్‌లో మిగిలివున్న నీటిని మెయిన్ కెనాల్‌లోకి పంపు చేసి పైర్లను రక్షించాలని రాయదుర్గ్ సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. రామప్ప, కలుగోడు వంచాయతీ సర్పంచ్ శ్రీ నన్నప్ప ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

వారు జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో యిలా తెలిపారు. "భైరవానితిప్ప ప్రాజెక్టు రిజర్వాయర్ క్రింద రాయదుర్గం తాలూకాలో 800 ఎకరాలు, కళ్యాణదుర్గం తాలూకాలో 4 వేల ఎకరాలు ఆయకట్టు వుంది.

"రిజర్వాయర్‌లో జులైలో 42 అడుగుల లోతు నీళ్ళు వున్నప్పుడు రాయదుర్గం తాలూకాలోని 8000 ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నీరు వదిలారు. దీనం బడ 15 వరకు మాత్రమే నీటి సరఫరా వుంటుందని అప్పుడు ప్రకటించారు. ఇప్పుడు రిజర్వాయర్‌లోని నీరు అయకట్టులోని పరిపైర్లకు వారం లేదా 15రోజులకు సరిపోతుంది. అయితే వరి పైర్లకు దీనంబడు 15 నుండి 31వ తేదీ వరకు నీరు అవసరము.

"ఇప్పుడు ఆరున్నర వేల ఎకరాలలో పరిపైరు వుంది. ఈ ప్రాంతము కరువు ప్రాంతము కూడా. కనుక ప్రభుత్వమే బడ్జు భరించి రిజర్వాయర్‌లోని నీటిని పంపు చేయించి రైతులను ఆదుకోవాలి."

మనకు తెలిసింది అతి స్వల్పమని, ఈ వారి చికిత్స కూడా దీర్ఘకాలం పడుతుందని అయన అన్నారు. ఈ వ్యాధి గురించి మరింతగా తెలుసుకునేందుకు ఒక అరుదైన అంతువును దక్షిణ అమెరికా నుండి తెప్పిస్తున్నట్టు ఆయన తెలిపారు.

కుష్టు రోగుల్లో 25 శాతం భారతీయులే

హైదరాబాదు, నవంబర్ 14:

ప్రపంచ వ్యాప్తంగా దాదాపు కోటి 30 లక్షలు మంది కుష్టు వ్యాధిగ్రస్తులుంటే, అందులో 25 శాతం మంది మనదేశంలోనే వున్నారని "అసోసియేషన్ ఆఫ్ మైక్రోబయాలజిస్ట్స్ ఆఫ్ ఇండియా" కార్యదర్శి డా. పి. ఆర్. మహాదేవన్ ఆదివారం నాడుఇక్కడవిలేబడులకుచెపారు.

ప్రముఖుల సూచనల మేరకు కుష్టు నివారణ చట్టాన్ని సవరిస్తే దేశంలోని 40 లక్షల మంది కుష్టు రోగుల జీవన పరిస్థితి ఎంతో మెరుగుపడుతుందని ఆయన అన్నారు.

కుష్టుకు కారణమైన సూక్ష్మజీవి గురించి ఇంకా సరిగా తెలియనట్టు ఆయన తెలిపారు.

గోరెగనూరులో బలహీన వర్గాల ఇళ్ళ కాలనీ

జమ్మలమడుగు, నవంబరు 14:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. దానం కడపజిల్లా జమ్మలమడుగు మండలంలో నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాల సందర్భంగా గోరెగనూరు గ్రామ బలహీనవర్గాల ఇళ్ళ కాలనీకి ప్రారంభోత్సవం చేస్తూ, దేశంలో బలహీనవర్గాలకు ఇళ్ళు నిర్మించడంలో మన రాష్ట్రం ప్రథమ స్థానం వహిస్తుందని అన్నారు.

రెండవదశలో ఒక్కొక్కటి రూ. 6,000 ఖర్చుతో 92 ఇళ్ళ వెనుక బడిన తరగతుల కాలనీ నిర్మిస్తారని మేనేజింగ్ డైరెక్టర్ హామీ ఇచ్చారు.

ఈ కాలనీలో ఒక రిజర్వాయర్‌ను కూడా సమకూర్చారు. కాలనీ నివాసులకు అదనపు ఆదాయ వనరులు కల్పించడానికి ఆర్థిక తోడ్పాటు పథకాలను కూడా ప్రారంభిస్తారు. అటవీశాఖవారు 285 యూకలిప్టస్ మొక్కలు, 104 సంకర జాతి కొబ్బరిమొక్కలను కాలనీవాసులకు వరపరా చేశారు.

నల్గొండ జిల్లాకు రు. 38 లక్షలు కేటాయింపు

అతివృష్టివలన నష్టపోయిన ప్రజలకు ప్రస్తుత సహాయక చర్యలకుగాను నల్గొండ జిల్లాకు రు. 38, 34, 500 కేటాయించినట్లు రాష్ట్ర సమాచారశాఖ మంత్రి శ్రీ సి. హెచ్. హరిరామ జోగయ్య యిటీవల నాగార్జునసాగర్‌లో విలేకరులకు చెప్పారు.

మంత్రి జిల్లాలో భారీ వర్షాలవల్ల నష్టపోయిన విషయాల గూర్చి, జిల్లాలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను గురించి జిల్లా కలెక్టరుతోను, ఇతర అధికారులతోను చర్చించారు.

జిల్లాలో రు. 3.7 కోట్లు అస్తినష్టం జరిగింది. జిల్లాలో 172 బ్లోరిన్ బాధిత గ్రామాలున్నాయని, ఆ గ్రామాలకు మంచి నీటి సౌకర్యం కోసం రు. 11.5 కోట్లతో నెదర్లాండ్ పథకాలు చేపట్టామని, నల్గొండ పట్టణానికి త్రాగు నీటి కోసం రు. 3 కోట్ల పథకం, రు 2 లక్ష కిలో నీయ్యం పథకం అమలులో వున్నాయని కలెక్టరు శ్రీ ప్రదీప్ కుమార్ నాయుడు మంత్రికి వివరించారు.

మధ్యాహ్నభోజన పథకం అమలులో

భార్యపై ఏసిడ్ పోసినందుకు 7 ఏళ్ళ శిక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 14

భార్యపై ఏసిడ్‌పర్లిసందువ అమె నెని, కన్ను పోగొట్టి కొని అంధవికారంగా తయారయిందుకు కారకులైన దుగ్గిరాలకు చెందిన 23 సంవత్సరాల యువకునికి 7 సంవత్సరాల శిక్ష విధించారు. మొదటి అదనపు సెషన్స్‌జడ్జి శ్రీ వై. వెంకటాచలం తీర్పు ఖర్చు నిమిత్తానికి చేయు రూపాయల జరిమానా కూడా చేసి, ఆ మొత్తాన్ని భార్యకు ఇవ్వ వలిసినదిగా చెల్లించమని ఆదేశించారు.

నిందితుడు రావూరి శ్రీనివాస రావు విజయను 10 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. అమె ప్రతిష్ఠత్వంపై అనుమానం కల్గి వేధించడం ప్రారంభించాడు. అతని వేధింపులకు విసుగు చెంది తెనాలిసమీపంలోని శనమని గ్రామంలో తల్లితో కలసి విజయ నివసిస్తున్నది. నిందితుడు శనమని కూడా వెళ్లి అమెను బాధిస్తుండేవాడు.

మార్చి 26, 1981 వ తేదీన అమె ఆ రాత్రియట నిద్రపోతూండగా నిందితుడు వచ్చి అమె ముఖంపై ఏసిడ్‌చల్లాడు. ఆ దుశ్చర్య ఫలితంగా అమె ఎడమప్రక్క నెని, కన్నులను తొలగింపబడి వచ్చింది. అమె అంధవికారంగా తయారయి, కొంతకాలం మాటను కూడా కోల్పోవలసి వచ్చింది. ఇతరుల సహాయం లేకుండా నడవటం, తినడం గూడా చేయలేక పోతున్నది.

అటువంటి గాయాలతో బ్రతకడం కన్నా మరణం మేలని, అట్టి దుశ్చర్యను బహిర్గతమయిన నిందితుడు ఎట్టి జాలికిగూడా అర్హుడు కాదని తీర్పు చెప్పుతూ న్యాయమూర్తి పేర్కొన్నారు.

ముగ్గురు డాక్టర్లతో సహా 10 మంది సాక్ష్యాలను ప్రాసిక్యూటర్ పరిశీలించారు. ప్రభుత్వం తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ టి. రాజారావు వాదించారు.

చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు

శ్రీకాళహస్తి, నవంబరు 14: చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులుగా శ్రీ పి. హెచ్. శేషారెడ్డి ఇంచార్జి ఏకగ్రీవంగా ఎన్నికయినారు. చిత్తూరు డి.డి.ఓ ఎన్నిక నిర్వహించారు. మొత్తం ఉన్న 27 మంది సభ్యులలో 15 మంది హాజరయినారు. తమను ఎన్నుకున్నందుకు శ్రీ శేషారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. (క).

వరదబాధితులకు సహాయం

విజయవాడ, నవంబరు 14:

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సబ్సిడీ నేటు సంఘం విజయవాడ జిల్లాశాఖ తమ సంఘం సభ్యులందరూ ఒకరోజు మూల వేతనం ఆంధ్రప్రదేశ్ వరద బాధితుల సహాయార్థం విరాళంగా ఇవ్వాలని ఆదేశించింది.

విద్యాశాఖామంత్రి శ్రీ పి. ఆనంద గజపతిరాజు విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా అధికారుల సంఘం సమావేశంలో ప్రసంగించినప్పటి ఫొటో. జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. వి. ప్రసాదును కూడా చిత్రంలో చూడవచ్చు.

ఎగ్జిబిషన్

కర్ణాటక హస్త కళల ప్రదర్శన మరియు అమ్మకం

లేపాక్షి హేండీక్రాఫ్ట్స్ ఎంపోరియం. గన్‌పౌండ్రి, హైదరాబాద్ వద్ద

1983 నవంబరు 16-21

ప్రతి రోజు ఉ. 10 గం. నుండి మ. 1 గం. మరియు మ. 3 గం. నుండి రాత్రి 8 గం.లకు

ప్రదర్శించబడు వస్తువులు: గంధపు కర్రలో చేసినవి, కసూతి ఎంబ్రాయిడరీ మరియు నవల్‌గుండి కార్పెట్లు, వస్త్రపు బొమ్మలు, లక్క బొమ్మలు, రాతి చెక్కడాలు, కర్ర చెక్కడాలు, మరియు లోహపు సామగ్రి.

అంతే కాకుండా అన్ని రకాల పనులలో తయారుచేయు విధానం ప్రదర్శన ప్రతి రోజు సా. 4 మరియు రాత్రి 8 గం.ల మధ్య ఎగ్జిబిషన్ ఆవరణలో ఏర్పాటు చేయబడింది.

మీ కందరికి హార్దిక స్వాగతం

ఆంధ్రప్రదేశ్ హేండీక్రాఫ్ట్స్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి సహకారంతో

ది డెవలెప్మెంట్ కమీషనర్ (హేండీ క్రాఫ్ట్స్) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ వారిచే నిర్వహింపబడుచున్నది.

dravp 563(252)/83

దక్షిణ మధ్య రైల్వే

నోటీసు నెం. 8/1983-84

(1) అన్ కనెక్టెడ్ గూడ్స్ & పార్సిల్ ఆఫీసు, సికింద్రాబాదు నందు వస్తు క్లెయిం చేయని, ఎవరికీ చెందనివి మరియు పోయిన అన్నుల సామగ్రి భారత రాష్ట్రపతి తరపున 25-11-1983 మరియు 26-11-1983 తేదీలలో ఉ. 10-30 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును. ఆసమయమైన పక్షంలో ఈ వేలం మధ్యలో లేదా పొడిగింపబడును. ఈ వస్తువుల యొక్క జాబితా అన్ కనెక్టెడ్ గూడ్స్ & పార్సిల్ ఆఫీసు, సికింద్రాబాదు వద్ద నోటీసు బోర్డునందు ప్రదర్శింపబడినది. వివరాలను కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ / లగేజి వో / సికింద్రాబాదునందు పొందవచ్చును.

(2) వాలిడ్ మరి[illegible] పరిశ్రమికి మరి[illegible] చెందిన ఈ క్రింది అయిదు[illegible] ఎలెక్ట్రికల్ సామగ్రి, ఇనుప సామగ్రి, విరుపులు (రైల్వే సిబ్బందులకు మాత్రం) వస్త్రాలు మరియు యితర జనరల్ మరియు ప్రజలకు అవసరాలు ఫ్యాన్సీ వస్తువులు మరియు పోయిన వస్తువులు వున్నవి.

(3) భారీ పరిమాణంలో గల సామగ్రి విషయంలో వేలం పాటలో నీటు చేసిన కవరులో (పోజరులో లేనవుడు) కూడా అంగీకరించబడును.

(4) వేలం పాటలు (Auction Bids) గల కవర్లు చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాదు - 500371 వారి చిరునామా వ్రాసి, తేది 23-11-1983 నాడు మ. 12 గంటలకు చేరునట్లు పంపవలెను. కవరుపైన "Auction Bids" అని స్పష్టంగా వ్రాయవలెను.

(5) ఈ వేలం లాటు వారీగా "ఉన్నది వున్నట్లు ఉన్న గోడౌన్" అను పద్ధతిలోనూ నిర్వహించబడును. సైజు, వ్యాప్తి, బరువు, విషయ మరియు ఆ విధమైన నటువంటి విషయాలపై గ్యారంటీ యివ్వబడదు.

(6) అమ్మకం సామగ్రి మీద తెలిసిన అన్ని వివరాలను అనగా నష్టమునూ, కొలతలనూ, లేదా సంఖ్య లెక్కనూ సుమారుగా మాత్రమే [illegible] ఉంది. అయితే ఒక లాటు క్రింద చిత్రించి మొత్తం పరిమాణమును పాటు మొత్తం చెల్లించి తీసుకొని పోవలెను.

(7) వేలమునకు ఉద్దేశించిన వస్తువుల సరియైన వివరణను, వాస్తవతకు, లేదా పరిమాణమునకు ఈనష్టం ఏటువంటి బాధ్యత వహించదు. మరియు ఏ కారణము చూపకనే వేలమునుండి ఏదైనా సామగ్రిని ఉపసంహరించుటకు మరియు వేలము వేసిన అయిటమును తీసికొనిపోకుండా అవుటకు అధికారం రిజర్వు చేసికొనివున్నది. ఏ కారణము తెలియజేయకనే ఏదైనా లేదా అన్ని లాటులను అమ్మకం నుండి ఉపసంహరించుటకు రైల్వే అధికారము రిజర్వు చేసికొనియున్నది.

(8) పాటను అంగీకరించు అధికారం వేలం నిర్వహించు ఆఫీసర్ ఇన్‌చార్జికి వుంది. వీరి నిర్ణయం అంతిమమైనది. దీనికి పాటదారులు చట్టబద్ధంగా కట్టబడి వుండవలెను.

(9) ఆఫరు అంగీ



విజయవంతమయిన 15 వ సంయుక్త వారం!

రోజూ 3 ఆటలు 2—30 6—15 9—15

గమనిక:— "చిత్రాణి" థియేటర్ పూర్తిగా బాగుచేయబడినది. క్రొత్త కుర్చీలు అమర్చబడినవి.

'A'

వెంకటేశ 70mm ఎ/సి హైదరాబాదు — చిత్రాణి నిం(దాబాదు

అమరావతి 70mm ఎ/సి లకిడికాపూల్ — కాకతీయ 35mm ఎ/సి వరంగల్

రోజూ ఉ. 1—30 గం.లకు

రాఘవమహాల్ ఖమ్మం — శకుంతల మిర్యాలగూడ — నటరాజ్ కరీంనగర్

అడ్వాన్సు బుకింగ్:— రోజూ ఉ. 11 గం. నుండి సా. 4 వరకు టి. 4 గంటల నుండి రాత్రి 9 గం. వరకు కలదు.

7వ తరగతి కామన్ పరీక్షల తేదీలు

హైదరాబాద్, నవంబర్ 14:

7వ తరగతి కామన్ పరీక్షలు 1984 ఏప్రిల్ 3 నుండి 10వ తేదీవరకు జరుగుతాయి. పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రయివేటుగా పరీక్షకెళ్ళే వారు పరీక్ష ఫీజు కట్టే గడువు డిశంబరు 9. ఆపరాధ సుంకం రూ 2తో కట్టే గడువు డిశంబరు 17.

నేడు 55వ రోజు

రోజూ 3 ఆటలు

2—30 6—00 9—00

సుదర్శన్ 70 ఎంఎం

ఎ/సి—హైదరాబాద్

కిన్నెరసాని

ఎ/సి—ఖమ్మం

విజయభాస్కర్

భద్రాచలం

లలిత మహల్

ఎ/సి—నిజామాబాదు

బాలకృష్ణ ఎ/సి-కరీంనగర్

పూర్తిగా పునః నిర్మించబడినది

దేశ పరిస్థితులకు తగిన విద్యా వ్యవస్థను రూపొందించుకోవాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 14:

దేశంలో పరిస్థితులకు తగినట్టి, అర్థవంతమైనట్టి విద్యా వ్యవస్థను రూపొందించడానికి కృషి జరగాలని "విద్యలో భారతీయత్వం" అనే అంశంపై శనివారం ఇక్కడ జరిగిన జాతీయస్థాయి సదస్సు ప్రారంభోత్సవంలో వక్తలు అభిప్రాయపడ్డారు.

"భారతీయ శిక్షణ మండలి" నిర్వహించిన ఈ సదస్సులో ఏడు రాష్ట్రాలకు చెందిన 125మంది విద్యావేత్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉత్తరాది రాష్ట్రాలకోసం మొదటి సదస్సును గ్వాలియర్‌లో గత నెల 24, 25లలో నిర్వహించారు. దక్షిణరాష్ట్రాలకోసం ప్రస్తుత సదస్సు నిర్వహించారు.

విద్యార్థులలో నైతిక విలువలు పెంచడానికి ప్రస్తుత విద్యా వ్యవస్థలో ప్రాముఖ్యము లేదని, ఆ లోపాన్ని తొలగిస్తూ విద్యార్థులలో సచ్ఛీలాన్ని పెంచడానికి భారతీయ శిక్షణమండలి కృషి చేస్తున్నదని సదస్సు నిర్వాహకులలో ఒకరు చెప్పారు. ఈ మండలి ప్రధాన కార్యాలయం నాగపూర్‌లో ఉంది.

ప్రస్తుత విద్యా వ్యవస్థను సరిదిద్దకపోతే వచ్చే తరం వారిపై అనేక దుష్ప్రభావాలు పడతాయని సదస్సు ప్రారంభోత్సవంలో వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థ పట్ల నిర్లక్ష్యమే ప్రస్తుత యువతరం అనేక ఇబ్బందులకు గురి కావడానికి కారణమయిందని వారు అన్నారు. కేంద్ర విద్యాశాఖ అడిషనల్ సెక్రటరీ ప్రొఫెసర్ ఆర్. పి. సింగ్ సదస్సును ప్రారంభించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం అధిపతి శ్రీ చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి సభకు అధ్యక్షత వహించారు. ఆదే యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ శ్రీ డి. విశ్వేశ్వరం స్వాగతము పలికారు. ఈ సభకు ప్రధాన అతిథిగా రావలసిన రాష్ట్ర గవర్నర్, అధ్యక్షత వహించవలసిన రాష్ట్ర విద్యామంత్రి అనివార్య కారణాల వల్ల రాలేకపోతున్నట్లు తెలిపారని సదస్సు నిర్వాహకులు చెప్పారు.

3 భాషలలో అంబేదర్ మాసపత్రిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 14:

దళితవర్గాల తరపున కృషి చేయడానికి "అంబేద్కర్ క్రానికల్" అనే మాస పత్రికను మూడు భాషల్లో ప్రచురించడానికి తలపెట్టినట్లు అఖిల భారత అంబేద్కరైట్ల కాన్ఫరెన్స్ అధ్యక్షుడు శ్రీ వి. పరమేశ్వరరావు చెప్పారు.

జాతీయ స్థాయిలో హిందీలో ఈ పత్రికను గత నెల 17న ప్రారంభించామని, తెలుగు, ఇంగ్లీషులలో త్వరలో ప్రచురణ ప్రారంభిస్తామని ఆయన శనివారం ఇక్కడ విలేకరులకు చెప్పారు.

"అంబేద్కర్ క్రానికల్" కార్యాలయానికి ఇక్కడ మోజంజాహీ మార్కెట్ ప్రాంతంలోని ప్రేమ్‌భవన్‌లో రేపు అదివారం మాజీ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రారంభోత్సవం చేస్తారని ఆయన చెప్పారు.

భారత రాజ్యాంగంలోని పొందుపరిచిన రిజర్వేషన్లు సక్రమంగా అమలు గాక పోవడంవల్ల దేశంలో కోట్లాది మంది దళితవర్గాలవారు అట్టడుగునే మ్రగ్గిపోతున్నారని, వారి సమస్యలను తమ పత్రికలో ప్రచురిస్తామని ఆయన అన్నారు.

నిరుద్యోగులను మోసగిస్తున్న సర్వీసు కమీషన్

కడిరి, నవంబరు 14:

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గతనెలలో విలేజ్ డెవలప్ మెంటు ఉద్యోగాలకు ప్రకటన ఇచ్చారు. ఒక్కొక్క అప్లికేషన్‌ఫారం కొరకు ఐదురూపాయలు డి. డి. తీసి కార్యాలయమునకు పంపి అప్లికేషన్లు తీసుకొనాలనిని పూర్తిచేసి నవంబర్ 4 వ తేదీన పంపాలని ప్రకటించారు.

నిరుద్యోగులు "అన్న" పరిపాలనలో సిఫార్సు లేకనే ఉద్యోగాలు వస్తాయన్న భ్రమతో అప్లికేషన్ ఫారమునకు ఐదు రూపాయలు పంపి, సొంత విడునామా కవరుకు 2-50 పై. స్టాంపులు అతికించి పంపిన ఇంతవరకు అప్లికేషన్ ఫారములు అందలేదని కడిరి బాలూకా నిరుద్యోగులు తెలియచేశారు. గడువు తేదీ కూడ ముగిసి పోయినది. అయినా ఫారాలు అందలేదు. నిరుద్యోగులతో చెలగాటము ఆడుతున్న ఉద్యోగులు ప్రభుత్వ సంస్థల పైభరిని నిరుద్యోగులు నిరసిస్తున్నారు.

గడువు తేదీని పొడిగించి, అప్లికేషన్ ఫారములు త్వరగా పంపాలని ఈ నిరుద్యోగులు తెలిపారు. (కం)

ఏకాత్మతా యజ్ఞం కంచి పీఠాధిపతుల ఆశీస్సులు

కర్నూలు, నవంబర్ 14:

విశ్వ హిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ హరమోహన్‌లాల్ కంచి కామకోటి పీఠాధిపతులను ముగ్గురను కర్నూలుకు దగ్గరలోగల పాణ్యం సిమెంట్ నగర్‌లో కలిసి విశ్వ హిందూ పరిషత్ చేపట్టిన పవిత్ర, ఏకాత్మతా, యజ్ఞ కార్యక్రమాన్ని వివరించారు. స్వాములవారందరు ఈ ఏకాత్మతా యజ్ఞ కార్యక్రమానికి తమ హృదయ పూర్వక ఆశీస్సుల నందించారు.

ఈ ఏకాత్మతాయజ్ఞం విజయవంతం కావాలని ఈ కార్యక్రమ కారణంగా ప్రపంచంలోని యావత్ హిందూ సమాజం ఏకం కావాలని వారు ఆశీర్వదించారు.

ఈ సందర్భంలో శ్రీ హరమోహన్‌లాల్ కర్నూలు జిల్లా కేంద్ర కార్యకర్తలను ఉద్దేశించి ఉద్బోధిస్తూ ప్రసంగించారు. పసుపుల గ్రామంలో పరిషత్ నిర్వహించే అరక్షిత శిశుమందిరం సందర్శించి అచ్చట శిక్షణ పొందుతున్న చిరంజీవులను ఆశీర్వదించారు. ఆంధ్రప్రదేశ్ విశ్వ హిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ భోగేశ్వర సోమయాజులు కూడ వారివెంట ఉన్నారు.

తప్పక చూడండి! తప్పక చూడండి!

రోజూ 3 ఆటలు

సంధ్య 35 ఎంఎం ఎ/సి హైదరాబాద్ 2.15 6.00 9.00

మీరా డీలక్స్ ఎ/సి ఖమ్మం 2.00 6.00 8.45

ప్యారడైజ్ సికిందరాబాద్ 3.00 6.45 9.30

శ్రీదేవి ఎ/సి చిలకలగూడ 3.00 6.45 9.30

రాధిక కాప్రా 2.15 6.00 9.00

శోభన బాలానగర్ 3.00 6.45 9.30

సప్న 35 ఎం.ఎం. ఎ/సి రోజూ ఉదయం 10.45 గంటలకు

కాకతీయ పిక్చర్ ప్యాలస్ ఎ/సి వరంగల్ — అశోక్ హన్మకొండ — అశోక్ విశాఖపట్నం

-ప్రతాప్ ఏరియస్

అంధ్రప్రదేశీలో అతితక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధిని సాధించి, హోల్‌సేల్ వ్యాపారములో లీడింగు ఏజంటు అయిన

శ్రీ కుందా సత్యనారాయణ గారి

మార్గదర్శకత్వములో ఈనాడే మేము డీలక్స్ లాటరీ షోరూంను ప్రారంభిస్తున్నాము.

పి. సోమయ్య, కె. ప్రతాప్

పార్టనర్సు

శుభాకాంక్షలతో :

మె॥ అశోక్ లాటరీ ఎజన్సీస్

225, ట్రిప్లికేన్ హై రోడ్డు

మద్రాస్-600005

మావద్ద అన్ని రాష్ట్ర లాటరీలు ఏజన్సీలో, కటింగులో లభించును).

ప్రారంభ సమయంలో మా హార్దికాభినందనలు :

ఫోను ; 51696

మె॥ బాలాజీ పోలిథిన్ యిండస్ట్రీస్

PP. పోలిథీన్ బ్యాగుల తయారి దారులు

బేగంబజార్, హైద్రాబాద్-12



శ్రీ ఎల్. మాలకొండయ్య గారు ఐ.ఎ.ఎస్.

కమీషనర్ ఫర్ స్టేట్ లాటరీస్ & స్మాల్ సేవింగ్స్, హైదరాబాద్-29

[ప్రారంభకులు]

గొప్ప ప్రారంభోత్సవము

భాగ్యలక్ష్మి ఏజెన్సీస్ వారి

భాగ్యనిధి ఏజన్సీస్

(ఆంధ్రప్రదేశ్ లో ఏకైక డీలక్సు షో రూమ్)

R. T. C. 'X' రోడ్, హైదరాబాద్ వద్ద

తేది 15-11-1983 మంగళవారము సాయంత్రము 5 గంటలకు

శ్రీ ఎల్. మాలకొండయ్య I.A.S. గారిచే ప్రారంభించబడును.

ఈ ఉత్సవానికి అందరూ ఆహ్వానితులే!

మీ ఆశీర్వాదమే మాకు కొండంత బలము!!

-: ముఖ్య అతిథి :-

శ్రీ సి. వెంకటేశ్వర రావు IAS

మేనేజింగు డైరెక్టరు, ఏ. పి. ఎస్. టి. సి. లిమి., హైదరాబాద్-4

భాగ్యనిధికి రండి! భాగ్యవంతులు కండి!!

లాటరీ వ్యాపారమే జీవనాధారముగా గల వికలాంగులకు నన్మానము.

మొదటి టిక్కెట్టు అమ్మకం; శ్రీ బి. రామస్వామి [నంగం థియేటరు యజమానులు]



శ్రీ కుందా సత్యనారాయణ గారు

(మా మార్గదర్శకులు)

ఈనాడు భారతదేశంలో లాటరీలు అతి పెద్ద వ్యాపారాలలో ఒకటై యున్నది. దీని ద్వారా ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు పొందుచున్నారు. కేవలం ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే దాదాపు 40వేలమందిజీవనోపాధిపొందుచున్నారు. వికలాంగులు, నిరక్షరాస్యులు కూడా దీని ద్వారా జీవనం సాగిస్తున్నారు. అట్టి ఈ వ్యాపారాన్ని మీకు అందుబాటులో వుండటానికిభాగ్యనగరానికి నడిబొడ్డయిన చార్మినార్ చౌరస్తాలో ఈనాడే ప్రారంభిస్తున్నామని సంతోషముగా ప్రకటిస్తున్నాము.

హార్దికాభినందనలతో ; ఫోను: 845281

మె॥ మరుధర్ లాటరీ ఏజన్సీ

200 'సి' టి. హెచ్. రోడ్డు, మద్రాసు-500005

మావద్ద అన్ని రాష్ట్రలాటరీలు కటింగులో, ఏజన్సీలోలభించును.

శుభాకాంక్షలతో ;

M/s. రఘునారాయణ & బ్రదర్స్

స్టాకిస్టు : టూటూఆయిల్ మిల్స్ కం.లి; ఖమ్మం (ఎ.పి.)

ఫోనులు: 8801, 8901

M/s. రఘు బుక్ సెంటర్

బుక్ సెల్లర్సు & స్టేషనర్సు

గాంధీ చౌక్

ఖమ్మం

ఈ శుభ సందర్భముగా మీ అభివృద్ధిని కోరుతూ

మె॥ ధర్మా లాటరీ ఏజన్సీ

H.O 209 ట్రిప్లికేన్ హైరోడ్, మద్రాస్-600005, B.O. 211, ట్రిప్లికేన్ హైరోడ్, మద్రాస్-600005

స్టాకిస్టులు, విజయలక్ష్మి బంపరు, సిక్కిం, మణిపూర్, కాంచనజుంగా, మెఘాలయా, మెఘధన. ప్రతి సిరీస్‌లో 20 టిక్కెట్లు కొన్న వారికి ఫుల్ బోనసు యివ్వబడును.

శుభాకాంక్షలతో : ఫోను. 262096 పి.ప.

మె॥ తిరుమల రిఫ్రాక్టరీ వర్క్సు

స్పెషలిస్టులు: రిఫ్రాక్టరీ లైనింగ్, బాయిలరు లైనింగ్, అన్నిరకముల ఫర్నేస్ లైనింగ్‌లు, వైట్‌ప్లాంటు మొదలగునవి

2.43, పైప్‌లైన్ రోడ్డు, ఫతేనగర్, హైదరాబాద్-18

భాగ్యనిధి ఏజన్సీస్ ప్రారంభ సమయములో మా శుభాకాంక్షలు

ఫోను : 74766

మె॥ ప్యారడైజ్ లాటరీ సెంటర్

124, పార్కులేన్ రోడ్డు

సికిందరాబాద్-3

(అన్ని రాష్ట్ర లాటరీల స్టాకిస్టులు)

శుభాకాంక్షలతో ;

గ్రామ్స్ : "సప్తస్వి" ఫోన్సు : 65198, 65962

స్వాత ఆలమ్సు

3-6-685, యస్.టి. నెం. 10

హిమాయత్‌నగర్, హైదరాబాద్-29

పటిక (నాన్ ఫెర్రికి మరియు ఫెర్రికి) ఉత్పత్తిదారులు

శుభాకాంక్షలతో :

ఫోను : 42753

మె॥ రేణుకా డైయిరీ పార్లర్

4-2-399. సుల్తాన్‌బజార్

హైదరాబాద్-500001

స్టాకిస్టులు : అన్ని రకముల విజయా డైరి పార్లర్ వారి ఉత్పత్తులు ఎ పి డి. డి. సి. ఎఫ్. లి.

శుభాకాంక్షలతో :-

ఫోను : 43155

మె॥ జియా అండ్ కం.,

[డి. జె. మణి]

చిక్కి, మైసూరి పాకుల తయారిదారులు

జగత్ టాకీసు ఎదుట : సైదాబాద్

హైదరాబాద్

అభినందనలతో ;

మె॥ శ్రీ గోపాలకృష్ణ టింబర్ డిపో

నగరం పాలెం

గుంటూరు

శుభాకాంక్షలతో ;

యస్. వి. గుప్తా

గుప్తా ప్లాస్టిక్ యిండస్ట్రీస్

బేగం బజార్, హైదరాబాద్-12

అన్ని రకముల పోలిథిన్ బ్యాగుల అమ్మకందారులు

హార్దికాభినందనలతో :-

మె॥ సవేరా ఎంటర్‌ప్రైజెస్

పరిటాన్ టేపు రికార్డర్లు, టు యిన్ వన్‌లు, ఎల్క్ట్రానిక్ గోడ గడియారాలు, వంపిజీదారులు, కెల్ట్రాన్ రేడియో, టేపురికార్డర్లు, టి. వి.ల డీలర్లు.

హరిదాస్ మార్కెట్టు, కోఠి, హైదరాబాద్-1

ఇదే మా భాగ్యలక్ష్మి పిలుపు!

మీ జీవితానికి గొప్ప మలుపు!!

భాగ్యలక్ష్మి ఏజన్సీస్

H. O. రాయల్ టాకీసు ఎదుట : సుల్తాన్ బజార్, హైదరాబాద్-1

B. O. బస్ డిపో ఎదుట : ఏలూరు రోడ్డు, విజయవాడ-2

ఇంకా మీ సేవలో మా బ్రాంచీలు :-

1. కోఠి గవర్నమెంట్ హాస్పటల్ వద్ద
2. R. T. C. 'X' రోడ్డు, సంధ్యా టాకీసు వద్ద
3. తిలక్ ఓటర్ స్టోర్సు వద్ద, నాంపల్లి